సూర్య 18వ వసంతంలోకి...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం | 18 జూలై 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 267
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ పక్షం అష్టమి ప.3.56 వరకు, అశ్వని రా.1.56 వరకు వర్జ్యం రా. 10.11 నుంచి 11.41
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.09 నుంచి 9.01 వరకు తిరిగి మ.12.30 నుంచి 1.22 వరకు

## ఏడాదిలోనే ఎంతో చేశాం


2లో

చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పేరూరు, రాజోలు మరియు పి.గన్నవరం నియోజకవర్గం మెండెపులంకలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు.

## క్లీన్ సిటీగా ఇండోర్



- వరుసగా ఎనిమిదోసారి ప్రథమ స్థానం
- టాప్ 4 స్థానం అందుకున్న విజయవాడ
- వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో 7వ స్థానంలో హైదరాబాద్

### నేడు బీహార్ - పశ్చిమ బెంగాల్‌ల్లో
# ప్రధాని పర్యటన

- బీహార్‌లోని మోతిహరిలో రూ.7,200 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం
- పాట్నాలో ఎస్‌టిపిఐ అత్యాధునిక ఇంక్యుబేషన్ ఫెసిలిటీని ప్రారంభించనున్న ప్రధానమంత్రి
- నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను ప్రధానమంత్రి జెండా ఊపి జాతికి అంకితం
- పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో రూ.5000 కోట్లకుపైగా విలువైన ప్రాజెక్టుల ఆరంభం
- వీటిలో చమురు మరియు గ్యాస్, విద్యుత్, రోడ్డు మరియు రైలు ప్రాజెక్టులు ఉన్నాయి

వివరాలు-6లో



*ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 18న బీహార్ మరియు పశ్చిమ బెంగాల్‌ను సందర్శిస్తారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బీహార్‌లోని మోతిహరిలో రూ.7,200 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు జాతికి అంకితం చేస్తారు. ఆయన ఒక ప్రజా కార్యక్రమంలో కూడా ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఆయన పశ్చిమ బెంగాల్‌ను సందర్శించి, మధ్యాహ్నం 3 గంటలకు దుర్గాపూర్‌లో రూ. 5000 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు జాతికి అంకితం చేస్తారు.*

### సీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి
# మరువలేనిది

- సీమ కరవు, రైతుల కష్టాలు తెలిసిన వాణ్ని...నీళ్లతోనే బతుకులు మారతాయని నమ్మిన వ్యక్తిని
- సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్...ఆచరణ నాది
- గత ప్రభుత్వం హంద్రీనీవాకు రూపాయైనా ఖర్చు పెట్టిందా.?
- సాగునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు


2లో

రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తిని జీవితంలో ఎప్పటికీ మరవలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినం అని తెలిపారు. హంద్రీనీవా పేజ్-1లో భాగంగా పూర్తన కాల్వలకు నంద్యాల జిల్లా, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. సీమలో జన వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి అన్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా
## అత్యాధునిక మౌలిక వసతుల కల్పన
3లో

- కర్రగ్రహారంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన హోమ్‌మంత్రి అనిత

## మహిళలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త

మహిళలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయడం, ప్రభుత్వం నుంచే డబ్బులు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసే అవకాశం లేకుండా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.


2లో

### ఆహార పదార్థాల నాణ్యతపై
## నిఘా పెంచాలి

- ఈ రెండు విభాగాలకు రెగ్యులర్ హెచ్‌ఓడీలను నియమించాలి
- తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్


7లో


2లో

### ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన
## బోయ నరసింహులు

- ప్రత్యర్థుల చేతుల్లో బోయ నరసింహులు సహా ముగ్గురి కిరాతక హత్య
- కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మాట్లాడిన మంత్రి నారా లోకేష్
- కుటుంబానికి అండగా ఉంటానని హామీ

### రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు
# ప్లాస్టిక్ రహితం

- తొలుత 17 కార్పొరేషన్లలో అక్టోబరు నాటికి అమలుకు కార్యాచరణ
- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి
- ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తతకు చర్యలు
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహిత కార్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు.



సూర్య వెబ్‌సైట్
సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




అక్కడి పోలీసులకు చేతి నిండా పని కల్పిస్తున్నారు సార్

### బీజేపీ ఎలక్షన్ చోర్
## బ్రాంచ్‌గా ఈసీ



- ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ఓటర్ జాబితాతో ఓట్ల దొంగతనం
- విపక్షాలకు చెందిన ఓట్లు తొలగింపుకు బరితెగింపు
- విరుచుకు పడ్డ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

వివరాలు-6లో

### నా మొదటి సంతకం వ్యవసాయ విద్యుత్
# కనెక్షన్ల మీదే

- రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం
- ఆధునిక పద్ధతులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలి
- వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయరంగం నిర్వీర్యం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



7లో

### టాప్ 4 క్లీన్ సిటీగా
# విజయవాడ
### 7వ స్థానంలో హైదరాబాద్


3లో

- స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీలో 5 నగరాలకు అవార్డులు
- వరుసగా ఎనిమిదోసారి ప్రథమ స్థానం అందుకున్న ఇండోర్
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులందుకున్న మంత్రులు, కార్పొరేషన్ల కమిషనర్లు

### ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై చార్జిషీట్


6లో

### సెప్టెంబర్‌లో పాక్‌కు ట్రంప్


6లో

పాకిస్థాన్‌తో అమెరికా సంబంధాలు బలపడుతున్నట్లుగా కనిపిస్తోంది. ఇటీవల పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికాలో పర్యటించాడు. వైట్‌హౌస్‌లో అసిమ్ మునీర్‌కు ట్రంప్ ప్రత్యేక విందు కూడా ఏర్పాటు చేశారు.



# ఏడాదిలోనే ఎంతో చేశాం, చేసిన అభివృద్ధిని కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

కోనసీమ జిల్లా / రాజోలు, పి.గన్నవరం,జూలై 17 : ఏడాదిలోనే ఎంతో చేశాం, చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, రాజోలు మరియు పి.గన్నవరం నియోజకవర్గం మండపేటలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, టీడీపీ నేత నామన రాంబాబు, కూటమి నేతలతో కలిసి మంత్రి స్వామి ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి పాలన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....ఏడాది పాలనలోనే రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం. కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని కూటమి కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 2014 -19 లో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకనే 2019 ఎన్నికల్లో ఓడిపోయాం. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నాం. ఈ నెలలో అన్నదాత సుఖీభవ ఇస్తాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. జగన్ చేసిన అప్పులు తీరుస్తూ అభివృద్ధి చేస్తున్నాం. అమరావతి, పోలవరం పూర్తికి సీఎంచంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. పి4 తో పేదరికం లేని సమాజమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే ప్రభుత్వం సుస్థిర కాలం అధికారంలో ఉండాలి. పరామర్శల పేరుతో జగన్ రెడ్డి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు. ఎక్కడ శవం దొరికితే అక్కడ రాబందులా వాలి శవ రాజకీయాలు చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలతో వైసిపి నేతలు మాట్లాడుతున్నారు. ఆడబిడ్డలను అవమానపరిచిన వారిని జగన్ రెడ్డి దండించకుండా వారిని వెనకేసుకొని రావడంలోనే అర్థమవుతుంది.

# సీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తి ఎన్నటికీ మరువలేనిది

**● సీమ కరవు, రైతుల కష్టాలు తెలిసిన వాణ్ని...నీళ్లతోనే బతుకులు మారతాయని నమ్మిన వ్యక్తిని ● సీమలో నీటి ప్రాజెక్టులకు ఆద్యుడు ఎన్టీఆర్...ఆచరణ నాది ● గత ప్రభుత్వం హంద్రీనీవాకు రూపాయైనా ఖర్చు పెట్టిందా.? ● సంక్షేమం ఇవ్వడం గొప్పగా భావించడం లేదు..బాధ్యతగా స్వీకరిస్తున్నాం ● రాయలసీమంటే వాళ్లది ఓట్ల రాజకీయం..నాది అభివృద్ధి సంకల్పం ● నీటికోసం తెలుగు రాష్ట్రాల మధ్య ఘర్షణ వద్దు...ఇచ్చిపుచ్చుకుందాం ● సాగునీటి వినియోగదారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి 3 పంపుల ద్వారా హంద్రీనీవాకు నీటిని విడుదల చేసిన సీఎం ● జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి ● రికార్డు సమయంలో ప్రాజెక్టు పనుల పూర్తిలో భాగస్వామ్యమైన మంత్రులు, అధికారులకు అభినందన**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాయలసీమకు నీళ్లిచ్చానన్న సంతృప్తిని జీవితంలో ఎప్పటికీ మరవలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. చరిత్రలోనే ఇదొక శుభదినం అని తెలిపారు. హంద్రీనీవా ఫేజ్-1లో భాగంగా పూర్తన కాల్వలకు నంద్యాల జిల్లా, మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి గురువారం నీటిని విడుదల చేశారు. అనంతరం జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి వినియోగదారులతో సమావేశమైన ముఖ్యమంత్రి వారిని ఉద్దేశించి ప్రసంగించారు. సీమలో జల వనరులు పొంగేలా మనం చేస్తున్న గొప్ప ప్రయత్నంలో మరో అడుగు ముందుకేశామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ దశను మార్చేది నీళ్లేనని స్పష్టం చేశారు. నాలుగు సార్లు సీఎంగా నేను ఎన్నో కార్యక్రమాలు చేశాను. నేను ఈ ప్రాంతంలోనే పుట్టి , పెరిగాను. సీమ కరువు, కష్టాలు తెలిసిన వాణ్ని. ఆనాడు అనంతపురం జిల్లాలో వేరుశెనగ పంట ఎండిపోతే రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇచ్చాను. సీమలో కరువు వల్ల పశువులకు గడ్డి కూడా వేసుకోలేని పరిస్థితి నెలకొంటే వేరే ప్రాంతాల నుంచి గడ్డి తెచ్చి ఆ పశువులను కాపాడాం. ఒకప్పుడు రాయలసీమ రాళ్లసీమగా, ఎడారిగా మారిపోతుందని..ఎవరూ కాపాడలేరని బాధపడే పరిస్థితి ఉంది. రాయదుర్గం ఎడారిగా మారుతుంటే వందల కోట్ల ఖర్చుతో అనేక కార్యక్రమాలు చేశాం అని సీఎం అన్నారు.

**సీమ చరిత్రను తిరగరాసిన వ్యక్తి ఎన్టీఆర్**

ఎన్టీఆర్ కరువు సీమ చరిత్రను తిరగరాశారని సీఎం అన్నారు. అప్పట్లో కొందరు సీమకు నీరు రావన్నారని మరికొందరు రాజకీయాలు చేశారని మండిపడ్డారు. ఆనాడు హంద్రీనీవా, గాలేరి నగరి, తెలుగుగంగ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ . ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ సమక్షంలో జరిగిన చర్చలో నా సీమకు నీరిచ్చాకే చెన్నైకి నీరు ఇస్తానని తేల్చి చెప్పారు. 1995లో నేను ఉరవకొండలో హంద్రీనీవాకు శ్రీకారం చుట్టాను. అందరూ అసాధ్యం అనుకున్నారు. కాల్వలు వెడల్పు చేయకపోతే చివరి భూములకు నీరు అందదనే ఉద్దేశంతో 2024లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే రూ.3,890 కోట్లు విడుదల చేశాను. 100 రోజుల్లో పనులు పూర్తి చేసి పంప్ లు ఆన్ చేశాం. మరో 15 రోజుల్లో చివరి వరకూ నీళ్లిచ్చి అన్ని చెరువులు నింపే బాధ్యత నేను తీసుకుంటా అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**ఇదీ ...సీమపై మా కమిట్ మెంట్**

హంద్రీనీవా ఫేజ్-2 కూడా పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందని ముఖ్యమంత్రి వివరించారు. దీన్ని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, ఇది రాయలసీమపై టీడీపీకి ఉన్న కమిట్ మెంట్ అని అన్నారు. 3,850 క్యూసెక్కుల నీరు అంటే దాదావుగా 4 టీఎంసీల నీరు ఈ కాల్వ ద్వారా తీసుకెళ్లవచ్చు. 40 టీఎంసీల నీరు తీసుకెళ్లేందుకు అవకాశం వచ్చింది. ఈ శుభ సందర్భంలో రైతన్నలకు శుభాకాంక్షలు తెలువుతున్నాను. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు, నిర్మాణ సంస్థలకు అభినందనలు. గ్రా చెబుతున్నాను. ఎవరైనా ఒక మంచి పని చేస్తే దాన్ని మనం గుర్తించాలి. మీ అందరి పట్టుదల, కృషి, చిత్తశుద్ధి వల్లే ఇది సాధ్యమైంది. సీమ చరిత్రలో 6 లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని ధైర్యంగా చెబుతున్నాం. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురంలో జీడిపల్లి రిజర్వాయర్ నింపుతాం అని వివరించారు.

**త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పూర్తి చేస్తాం**

త్వరలో హంద్రీనీవా ఫేజ్ 2 పనుల పూర్తి చేసి సత్యసాయి జిల్లాలో ఉన్న మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి రిజర్వాయర్లు, అన్నమయ్య జిల్లాలో ఉన్న శ్రీనివాసాపురం, అడివిపల్లి రిజర్వాయర్లను నింపుతామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. నాకు సవాళ్లు కొత్త కాదు. ఒక పని మొదలెడితే అది అయ్యేదాకా నిద్రపోను. అది నా లక్షణం. బెంగుళూరు నుంచి అనంతపురానికి కియాను రమ్మంటే నీరు లేకుండా ఎలా పరిశ్రమ పెట్టాలన్నారు. 8 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్ , కాల్వలు పూర్తి చేసి కియా మోటార్ పరిగెత్తించాను అని ముఖ్యమంత్రి తెలిపారు.

**6 లక్షల ఎకరాలకు సాగు...33 లక్షల మందికి తాగునీరు**

హంద్రీనీవా కాల్వల విస్తరణతో నెలకు 4.27 టీఎంసీల చొప్పున 4 నెలల కాలంలో అదనంగా 17 టీఎంసీల నీటిని తరలిస్తామని సీఎం స్పష్టం చేశారు. దీంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఫేజ్ 1 ద్వారా కర్నూలు జిల్లాలో 77,094 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 2,906 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలకు మొత్తంగా 1,98,000 ఎకరాలకు నీరు అందుతుంది. ఫేజ్ 2తో అనంతపురం జిల్లాలో మరో 33,617 ఎకరాలు, సత్యసాయి జిల్లాలో 1,93,383 ఎకరాలు, కడప జిల్లాలో 37,500 ఎకరాలు, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు... మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. రెండు దశలు పూర్తి చేసి...ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 6 లక్షల ఎకరాలకు నీరు అందిస్తాం. 33 లక్షల మందికి తాగునీటి సరఫరాకు అవకాశం కల్పించామంటే ఇది నా జీవితంలో మర్చిపోలేను. నందికొట్కూరులో నుంచి హంద్రీనీవా నీటిని చిత్తూరుకు తీసుకెళ్తానంటే కొందరు ఎగతాళి చేశారు. ఎన్టీఆర్ కలను తెలుగుదేశం పార్టీ నెరవేర్చింది అని సీఎం చెప్పారు.

**ఒక్క ఛాన్స్ ఇస్తే బాదుడు, నరుకుడే**

ఒక నేత ఒక్క ఛాన్స్ అన్నందుకు ప్రజలు అందరూ ఏమారారని, ఒక్కఛాన్స్ ఇస్తే బాదుడే బాదుడు, నరుకుడే నరుకుడు అన్నాడని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో కొన్ని విలువలు ఉంటాయి. నేను 45 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారు. నేను ఎప్పుడు ముఖ్యమంత్రి అయినా ఒక ప్రాజెక్టు కట్టాలి, ఇండస్ట్రీ తేవాలి. రోడ్డు వేయాలి , యువతకు ఉద్యోగాలు కల్పించాలి, జీవన ప్రమాణాలు పెంచాలని ఆలోచించాను. 2014- 19 మధ్య సీమ ప్రాజెక్టులకు రూ.12,500 కోట్లు ఖర్చు పెట్టాం. కొందరు సీమ గురించి మాట్లాడతారు. కుల, మతాలను రెచ్చగొడతారు. గత ఐదేళ్లలో కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఎవరు సీమకు మంచి చేశారో ప్రజలు అర్థం చేసుకోవాలి అని సీఎం సూచించారు.

**ప్రాజెక్టులు నింపడమంటే సినిమా సెట్టింగ్ కాదు**

2018లో హంద్రీనీవా కాల్వ వెడల్పు చేసి 3,850 క్యూసెక్కుల నీరు వెళ్లేందుకు టెండర్లు పిలిచానని, ఇంతలో ప్రభుత్వం మారి టెండర్లు క్యాన్సిల్ రద్దు చేసింది సీఎం గుర్తు చేశారు. 3,800 క్యూసెక్కులు కాదు ఏకంగా 10 వేల క్యూసెక్కులు నీరు తీసుకెళ్తామని గొప్పలు చెప్పారు. చివరకు రూ.10 పైసలు కూడా ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయలేదు. కుప్పంలో పెద్ద డ్రామా చేశారు. కాల్వల్లో చుక్క నీరు లేదు. సినిమా సెట్టింగ్ వేశారు. షూటింగ్ మొదలెట్టారు. నీరు వచ్చినట్టు ట్రాక్టర్లు తెచ్చారు. వాళ్లు వెళ్లిపోగానే నీరు ఆగిపోయింది. ఈ డ్రామాలు మనకు అవసరం లేదు అని సీఎం అన్నారు.

**ఈ ఏడాది కుప్పానికి - వచ్చే ఏడాది తిరుపతికి నీరు**

రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసిన ఘనత తెలుగుదేశంపార్టీది అయితే...వాటిని చెడగొట్టిన పాపం వైసీపీదేనని సీఎం విమర్శించారు. హంద్రీనీవా,పోతిరెడ్డి పాడు, ముచ్చుమర్రి, గండికోట సహా అన్ని ప్రాజెక్టులను మనమే ముందుకు తీసుకెళ్తాం. నదుల అనుసంధానం నా జీవిత ఆశయం. ఈ ఏడాది మనకు సకాలంలో వానలు పడలేదు. దీనివల్ల ఇబ్బందులు వచ్చాయి. కర్ణాటక, మహారాష్ట్రలో పడిన వానలతో జూలైలోనే శ్రీశైలానికి నీరు వచ్చింది. కాల్వలకు నీరు వదిలాం. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేసుకోగలిగితే రాష్ట్రానికి కరువు రాదు. పట్టిసీమతో సాగర్ నుంచి వచ్చే నీటిని శ్రీశైలంలో పొదుపు చేసి కృష్ణాడెల్టాకు నీరిచ్చాం. 120 టీఎంసీల నీరు సీమకు వదిలాం. సీమలో ఉండే అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. ఈ సారి వర్షాకాలం కంటే ముందే జలాశయాల్లో నీరు ఉంది. రాబోయే రోజుల్లో సీమను రతనాల సీమగా మారుస్తామనే ధైర్యమొచ్చింది. శ్రీశైలం నుంచి ఒక కాల్వ ఎస్ ఆర్ బీసీ, ఇంకో కాల్వ ముచ్చు మర్రి , మరో కాల్వ మల్యాల హంద్రీనీవా వస్తుంది. ఎస్ఆర్ బీసీ నుంచి వచ్చేది నేరుగా బనకచర్ల వెళ్లి అక్కడి నుంచి తెలుగుగంగ ద్వారా సోమశిల , కందలేరుకు వెళ్తుంది. హంద్రీనీవా ఇక్కడి నుంచి అనంతవరం కలువుతూ కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆలూరు కి నీరిచ్చి నేరుగా చిత్తూరు గొల్లపల్లి, శ్రీనివాస పురం వరకు వెళుతుంది. పెన్నా నదిపై పీఏబీఆర్, మిడ్ పెన్నార్, చాగల్లు బ్యారేజ్ కానీ, ఆ కింద పైడిపాలెం, సీబీఆర్, సర్వారాయ్ సాగర్ వస్తాయి. ఇంకోవైపు నేరుగా నగరి, గాలేరుపైన గండికోట, అవుకు దానిపై మైలవరం వంటి ప్రాజెక్టులు వస్తాయి. భవిష్యత్ లో ఇక్కడి నీరు 600 కిలోమీటర్లలు ప్రయాణించి తిరుపతి వెళతాయి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**దేవుళ్లనూ అనుసంధానం..జలహారతి**

శ్రీశైలం మల్లన్న దగ్గర నుంచి ప్రారంభమైన కృష్ణా జలాలు సాక్షాత్తు ఏడుకొండలవారి పాదాల చెంతకు వెళ్తాయని ముఖ్యమంత్రి అన్నారు. రైతుల కష్టాలు తీర్చడమే కాదు.... ఇద్దరు దేవుళ్లను కూడా అనుసంధానం చేసి జలహారతి ఇస్తున్నామని తెలిపారు. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీమకు నీరు ఇస్తానంటే ...ఆనాడు నాయకులు కృష్ణాకు నీరు నిలిపేసి మాకిమ్మన్నారు. బచావత్ అవార్డు ప్రకారం సీమకు నీరిచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్. ఆ తర్వాత నన్నూ ఇబ్బందులు పెట్టారు. నాది మంచి సంకల్పం. ప్రజలకు గురించే ఆలోచిస్తాను. ఎవరెన్ని ఇబ్బందులు కలిగించినా , శాపాలు పెట్టినా, తిట్లు, బూతులు తిట్టినా మనసుకు చేరవు. క్లైమోర్ మైన్సే ఏమీ చేయలేకపోయాయని, అంతిమంగా ప్రజలు బాగుండాలని సీఎం ఆకాంక్షించారు.

**రాష్ట్రానికే మణిహారంగా రాయలసీమ**

రాయలసీమ రతనాల సీమగా చేసే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని, రాష్ట్రానికే మణిహారంగా సీమను తయారుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక పార్టీకి సీమ అంటే రాజకీయం , రక్తం. నాకు సీమ అంటే నీళ్లు, ప్రజల భవిష్యత్తు. పాదయాత్రలో రాయలసీమ డిక్లరేషన్ పై లోకేష్ చేసిన ప్రకటనను అమలు చేస్తాం. హార్టీకల్చర్‌కు సాగుతో తలసరి ఆదాయంలో కోనసీమను దాటేలా రాయలసీమ మార్చుతాం. సాగుకు ప్రాధాన్యం ఇస్తూనే పరిశ్రమల రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. ఆటోమొబైల్, స్పేస్, డిఫెన్స్, ఏరోస్పేస్, డ్రోన్ సిటీ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ఈ ప్రాంతంలో నెలకొల్పేలా అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. డిల్లీ పర్యటనలో కూడా ఇవే అంశాలు చర్చించాము. ఓర్వకల్లు-లేపాక్షి మధ్య ఎలక్ట్రానిక్, డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలను తెస్తాం. కొప్పర్తి, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్‌ల కోసం రూ.5,000 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కర్నూలు, ఓర్వకల్లు లో డ్రోన్ సిటీ వస్తే దేశానికి కావాల్సిన డ్రోన్స్ అన్నీ ఇక్కడే తయారవుతాయి. కర్నూలులో హైకోర్టు బెంచ్ తెస్తాం. కడపలో స్టీల్ ప్లాంట్ త్వరలో మొదలు పెడతాం అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**తెలంగాణతో జగడం అవసరం లేదు**

నదీ జలాల విషయంలో ఢిల్లీలో జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నీటి వివాదాలపై చర్చలు జరిగాయని, ఈ సందర్భంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. తెలంగాణతో గొడవలు పడాల్సిన అవసరం లేదు.





# ఫ్యాక్షన్ బారినపడి సర్వం కోల్పోయిన బోయ నరసింహులు కుటుంబం



ఉండవల్లిః రాయలసీమలో ఫ్యాక్షన్ బారినపడి నష్టపోయిన కుటుంబాలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని మాట్లాడారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గం కామిరెడ్డిపల్లికి చెందిన దాసరి నరసింహులు టీడీపీలో మొదటి నుంచి క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. దీంతో ప్రత్యర్థులు దారికాచి 2011లో ద్విచక్రవాహనంపై వెళ్తున్న బోయ నరసింహులు సహా అతని కుమారుడు, కుమార్తెను దారుణంగా హత్య చేయడం సంచలనం సృష్టించింది. ఫ్యాక్షన్ బారిన పడి బోయ నరసింహులు కుటుంబం ఎంతో నష్టపోయింది. అప్పట్లో పార్టీ అధినేత చంద్రబాబు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఇప్పుడు మృతుడి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి ఆహ్వానించిన మంత్రి నారా లోకేష్.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

**మృత్యుంజయ చిన్నారిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్**

ఆనాటి ఫ్యాక్షన్ హత్యా ఘటనలో రెండు నిలల చిన్నారి మృత్యుంజయుడిగా బయటపడ్డాడు. సదరు బాలుడిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నతస్థాయికి వెళ్లాలని, తాను కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసానికి పిలుపించుకుని తమ యోగక్షేమాలు వాకబు చేయడం పట్ల బోయ నరసింహులు కుటుంబసభ్యులు మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మిథున్ రెడ్డికి ఎదురు దెబ్బ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లిక్కర్ స్కామ్ కేసులో.. వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ని హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో మిథున్ రెడ్డి ఏ 4 నిందితుడిగా ఉన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు. వచ్చే వారం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆయన పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చినప్పుడు.. అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఏపీలో మద్యం ఆర్డర్లు, సప్లై చైన్‌లో.. ఆన్‌లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని.. వైసీపీ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో.. ఎంపీ మిథున్ రెడ్డి కీలక పాత్ర పోషించారని.. సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపించారు. దాంతో.. లావాదేవీలను తన నియంత్రణలోకి తీసుకున్నారన్నారు. మడువులు అందిన కంపెనీలకే.. మద్యం సప్లై చేసేందుకు అనుమతులు ఇచ్చారని తెలిపారు. మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించాలని. లిక్కర్ స్కామ్ లో ఏపీ ప్రభుత్వ ఖజానాకు రూ. 3500 కోట్ల నష్టం జరిగినట్లు చెబుతున్నారు. ఆ సొమ్మును మళ్లించడంలో మిథున్ రెడ్డి పాత్రే కీలకమనే ఆరోపణలున్నాయి. ఈ కుంభకోణానికి వ్యూహరచన, అమలులో.. మిథున్ రెడ్డే మాస్టర్ మైండ్ అంటూ.. సాక్షులు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనికి పక్కా ఆధారాలు కూడా దొరికినట్లు సమాచారం. ఎంపీ పదవిని దుర్వినియోగం చేయడమే కాదు.. లిక్కర్ స్కామ్‌లో విచారణకు కూడా మిథున్ రెడ్డి సహకరించడం లేదని హైకోర్టులో వాదించారు. లాయర్. మిథున్ రెడ్డికి నేర చరిత్ర ఉందని, ఆయనపై 8 కేసులు నమోదయ్యాయని.. అందువల్ల ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేయాలని కోరారు.

# మహిళలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త





సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయడం, ప్రభుత్వం నుంచే డబ్బులు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసే అవకాశం లేకుండా ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం దీపం మరింత సులభ తరంగా అమలు చేసేందుకు సిద్ధమైంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా దీపం స్కీం ఇప్పటికే అమలు చేస్తున్నారు. కాగా, ఈ పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ కు సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేకుండా కొత్త విధానం పైన కసరత్తు చేస్తున్నారు. దీని పైన పైలెట్ ప్రాజెక్టు కింద పరిశీలన చేస్తోంది. విజయవంతం అయితే ఈ విధానం అమల్లోకి రానుంది. ఏపీ ప్రభుత్వం దీపం పథకం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను అందిస్తున్నారు. గత ఏడాది అక్టోబర్ 31న ప్రారంభించిన ఈ పథకం కింద తొలి విడతలో రూ.846 కోట్లు ఖర్చుతో 97 లక్షల మందికి, రెండో విడతలో రూ.712 కోట్లతో 91.10 లక్షల మందికి ఉచిత గ్యాస్ అందించారు. అర్హులైన అందరికీ ఈ పథకం అమలు చేస్తా మని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, ఇప్పుడు ఈ పథకం అమల్లో భాగంగా కొత్త విధానం ప్రవేశ పెట్టేందుకు కసరత్తు మొదలైంది. అందులో భాగంగా ఇప్పటి నుంచి లబ్ధిదారులు ముందే సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేకుండా కొత్త విధానం అమల్లోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం ఈ తాజా ఆలోచన అమలు దిశగా పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించింది. సిలిండర్ బుక్ చేసిన వెంటనే రాయితీని బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లోని ఆరు గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఇక్కడ ఈ విధానం విజయవంతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటి వరకు అర్హత కలిగిన రేషన్ కార్డు దారులు గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకొని మొత్తం సొమ్ము చెల్లిస్తే.. తర్వాత కొన్ని రోజులకు ఆ మొత్తం వారి ఖాతాల్లో జమ అయ్యేది.

# మోసంకు మారుపేరు చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మోసం, వంచనకు మారుపేరు చంద్రబాబునాయుడు అని వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వివరించాల్సిన బాధ్యత వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. బాబు ష్యూరిటీమోసం గ్యారెంటీ, రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రి విడదల రజిని నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ముందుగా వేదికపై ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకుడు పూనూరు గౌతంరెడ్డి, పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన వైఎస్ జగన్ మోహన్రెడ్డి పాలనను, నేటి చంద్రబాబు పాలనను బేరీజు వేసి చూసుకొనేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట,నాదెండ్ల, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు దేవినేని శంకరరావు, మంగు ఏడుకొండలు, వడ్డేపల్లి నరసింహారావు, జిల్లా నాయకులు కంజుల వీరారెడ్డి, వలేటి వెంకటేశ్వరరావు, కందుల శ్రీకాంత్, సింగారెడ్డి కోటిరెడ్డి, మద్దూరి భాస్కరరెడ్డి, గుత్తా యాములయ్య, తాళ్ల అంజిరెడ్డి, కొప్పురావూరి పటేల్, మద్దూరి కోటిరెడ్డి, ఉడుతా వెంకటేశ్వరరావు, కొచ్చెర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటు పరిశీలకుడు పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలు అడగని హామీలను అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ రహితంగా ప్రభుత్వ కార్యాలయాలు

**● తొలుత 17 కార్పొరేషన్లలో అక్టోబరు నాటికి అమలుకు కార్యాచరణ ● సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి ● ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాల దత్తతకు చర్యలు ● పియం ఆదర్శ గ్రామ యోజన కింద 1027 గ్రామాలు ఎంపిక ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహిత కార్యాలయాలుగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ వెల్లడించారు.స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్,స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర, ఎంఎస్ఎంఇ పార్కులు మరియు ర్యాంపు,ప్రధానమంత్ర ఆదర్శ గ్రామ యోజన తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో ఆయన వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఒకసారి వినియోగించి పడవేసే ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణకు దశల వారీగా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.వచ్చే అక్టోబరు నాటికి 17 మున్సిపల్ కార్పొరేషన్లను ప్లాస్టిక్ రహిత కార్పొరేషన్లుగా ప్రకటించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.తదుపరి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల నిషేధానికి చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు.ప్లాస్టిక్ వల్ల ముఖ్యంగా ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల జల,వాయు కాలుష్యంతో పర్యావరణానికి కలుగుతున్నహానిని గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్లు,ఇతర అధికారులకు సిఎస్ స్పష్టం చేశారు.ప్లాస్టిక్ వస్తువులు తయారు చేసే వివిధ తయారీదారులకు కూడా దీనిపై పూర్తిగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని దీనిపై జిల్లా కలక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిఎస్ విజయానంద్ చెప్పారు. సమాజంలోని పేదరిక నిర్మూలనకు,ఆర్థిక అసమానతలను తొలగించాలనే ఒక పవిత్ర లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు.స్వర్ణాంధ్ర పి-4 ఫౌండేషన్ కింద రాష్ట్రంలో ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని అన్నారు.ఇందుకు సంబంధించి ఇప్పటికే 19లక్షల 17వేల బంగారు కుటుంబాలను గుర్తించగా 5లక్షల 20వేల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు. బంగారు కుటుంబాల గుర్తింపు,మార్గదర్శులు వారిని దత్తత తీసుకోవడంలో క్వాలిటీ విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని కలక్టర్లకు స్పష్టం చేశారు.మార్గదర్శులు వారి ఆర్థిక స్థోమతను బట్టి బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని చెప్పారు.ఈ స్వర్ణాంధ్ర పి-4 కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు కలక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదేవిధంగా జనాభానే ఆస్తిగా భావించి జనాభా నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు.జనాభా నిర్వహణకు సంబంధించి ఇటీవల ముసాయిదా జనాభా పాలసీని తీసుకురావడం జరిగిందని ఆపాలసీని పరిశీలించి ఆప్రకారం జనాభా నిర్వహణకు సంబంధించి కేలండర్ ఆఫ్ ఈవెంట్స్ ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన కింద 1027 గ్రామాలు ఎంపిక చేయగా ఇప్పటికే 765 గ్రామాలను గ్రామ అభివృద్ధి ప్రణాళిక(విడిపి) ఆదర్శ గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని మిగతా 262 గ్రామాలను కూడా త్వరితగతిన ప్రకటించేందుకు కృషి చేయాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లను ఆదేశించారు.ఆదర్శ గ్రామాలుగా ఎంపికైన గ్రామాల్లో వివిధ మౌలిక సదుపాయాల కల్పనకు గ్యాప్ ఫిల్లింగ్ గ్రాంటుగా కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి 20 లక్షల రూ.లను ఇవ్వనుండగా మరో మూడు నాలుగు రెట్లు నిధులను కన్వర్జెన్సు కింద నిధులు సమకూర్చుకుని 80 లక్షల రూ.ల వరకూ ఖర్చు చేసి ఆదర్శ గ్రామాల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాలను మెరుగుపర్చుకునేందుకు అవకాశం ఉంటుందని కావున ఈ విషయంలో జిల్లా కలక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఇ పార్కులు,ర్యాంపు(రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఇ ఫెర్ఫార్మెన్స్)ప్రోగ్రామ్ గురించి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో అమలు చేసే కేంద్ర ప్రాయోజిత పథకమని దీని అమలులో కలక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.



# రాష్ట్రంలో వ్యవసారంగానికి అధిక ప్రాధాన్యం



దాచేపల్లి, మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం నడికుడి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి,పల్నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్,కలెక్టర్ అరుణ్ బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు,టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు ముందుగా కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన ప్రతి ఒక్క స్టాల్ ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి గురజాల నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి లో ఏ విధంగా అయితే కార్యక్రమం నిర్వహిస్తారో అదే స్థాయిలో మన గురజాల నియోజకవర్గంలో ఈ కిసాన్ మేళా ఏర్పాటు చేసాం అని అన్నారు.2019 నుండి 24 మధ్యకాలంలో వైసిపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని,మరల మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేస్తుందని యరపతినేని తెలిపారు. ఇలాంటి కిసాన్ మేళా కార్యక్రమాలు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో చేసే విధంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కృషి చేయాలని యరపతినేని కోరారు . మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం చేసుకునే రైతులకి పగటిపూట తొమ్మిది గంటలు నిరంతరాయంగా ఉచిత విద్యుత్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా 65 వేల మంది వ్యవసాయదారులకి ఇప్పటికే విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామని తెలిపారు.పొగాకు రైతుల కష్టాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా పొగాకు కేంద్రాలను పెట్టామని చివరి ఆకు వరకు పొగాకును కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి రవి కుమార్ తెలిపారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో రైతులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నా రని వాతావరణ పరిస్థితులు అనుకూలించక, పంటలకు నీరు సరిగా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని,ఇక్కడ ప్రధానంగా ఉత్పత్తి పెంచడం, పెట్టుబడి తగ్గించడం రైతులు తెలుసుకోవాలని చేయడమే కిసాన్ మేళ యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు.



## ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం నగదు చెల్లించాల్సిన అవసరం లేదు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : దీపం-2' లబ్ధిదారులకు ఏపీ ప్రభుత్వం గురువారం తీపి కబురు చెప్పింది. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం నగదు చెల్లించవలసిన అవసరం లేదని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం ప్రకటించారు.ఇకపై డిజిటల్ వాలెట్ చెల్లింపులు ఉంటాయన్నారు. పౌర సరఫరాల శాఖ పరిధిలో గ్యాస్ ఏజెన్సీల సహకారంతో దీపం-2 పథకం కింద డిజిటల్ వాలెట్ ద్వారా నగదు చెల్లింపును పైలట్ ప్రాజెక్టుగా చేపట్టినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఈ వినూత్న కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా మరియు గుంటూరు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టులో ఎన్టీఆర్ జిల్లా విద్యాధరపురం పరిధిలో1119 మంది లబ్ధిదారులు , బీపీసీఎల్ పరిధిలో 806 మంది లబ్ధిదారులు, ఐఓసీఎల్ పటమట పరిధిలో236 మంది లబ్ధిదారులు, ఐఓసీఎల్ కృష్ణలంక పరిధిలో428 మంది లబ్ధిదారులు , గుంటూరు జిల్లా హెచ్ పీసీఎల్ మంగళగిరి పరిధిలో 1032 మంది లబ్ధిదారులు, బీపీసీఎల్ మంగళగిరి పరిధిలో 660 మంది లబ్ధిదారులు కలిపి మొత్తం ఆరు గ్యాస్ ఏజెన్సీ ల పరిధిలో 4282 మంది లబ్ధిదారులు భాగస్వాములవుతున్నాని మంత్రి తెలిపారు.దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ఇకపై లబ్ధిదారులు ముందుగా సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. సిలిండర్ బుకింగ్ చేసిన వెంటనే రాయితీ డబ్బును లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. లబ్ధిదారులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని, తన డిజిటల్ వాలెట్ను యాక్టివేట్ చేసుకోవాలని, సిలిండర్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్ వద్దనున్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడంతో డిజిటల్ వాలెట్ ద్వారా ఏజెన్సీకి నగదు చెల్లింపు జరుగుతుందన్నారు. దీంతో లబ్ధిదారుడు పూర్తిగా నగదు చెల్లించకుండా, ఉచితంగా సిలిండర్ పొందగలుగుతారన్నారు.ఈ విధానంతో లబ్ధిదారులు డిజిటల్ వాలెట్ ద్వారా పూర్తిగా ఉచితంగా గ్యాస్ సిలిండర్ పొందగలుగుతారని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించే దిశగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించనుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# టాప్ 4 క్లీన్ సిటీ విజయవాడ

- స్వచ్ఛ సర్వేక్షణ్లో ఏపిలో 5 నగరాలకు అవార్డులు
- వరుసగా ఎనిమిదోసారి ప్రథమ స్థానం అందుకున్న ఇండోర్
- వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో 7వ స్థానంలో హైదరాబాద్
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులందుకున్న మంత్రులు, కార్పొరేషన్ల కమిషనర్లు



న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్లోని ఇండోర్ నగరం పరిశుభ్రతలో మరోసారి సత్తా చాటింది. దేశంలోనే అత్యంత పరిశుభ్ర నగరాల జాబితాలో తొలిస్థానం దక్కించుకొంది. 2024-25 సంవత్సరానికి గానూ ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు ల్లో వరుసగా ఎనిమిదోసారి కైవసం చేసుకుంది. గుజరాత్లోని సూరత్ రెండో స్థానాన్ని దక్కించుకుంది. గత ఏడాది ఇండౌర్తో పాటు సూరత్ కూడా సంయుక్తంగా తొలి ర్యాంక్లో నిలిచిన సంగతి తెలిసిందే. మూడో స్థానంలో నవీ ముంబయి నిలిచింది. ఇక, ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి విజయవాడ సత్తా చాటింది. ఈ జాబితాలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది.

3-10 లక్షల జనాభా జాబితాలో నోయిడా నగరం తొలి స్థానంలో ఉంది. చండీగఢ్, మైసూర్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. దిల్లీలోని విజ్ఞాన్భవన్లో గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ మిషన్ కింద 4,500 నగరాలను పరిశీలిస్తారు. పారిశుద్ధ్యం, చెత్త నిర్వహణ, సేవల అందుబాటు వంటి పలు కొలమానాలను పరిగణనలోకి తీసుకుంటారు.

**ఏపీకి 5 అవార్డులు..**

స్వచ్ఛ సర్వేక్షణ్లో ఐదు అవార్డులకు ఆంధ్రప్రదేశ్లోని 5 నగరాలు ఎంపికయ్యాయి. గ్రేటర్ వైజాగ్ మున్సిపల్ కార్పొరేషన్, విజయవాడ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్లకు అవార్డులు దక్కాయి. ఆంధ్రప్రదేశ్కు సంబంధించి సూపర్ స్వచ్ఛ లీగ్ అవార్డుల్లో 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కేటగిరీలో విజయవాడ, 3-10 లక్షల్లోపు కేటగిరీలో గుంటూరు, 50వేల నుంచి లక్ష లోపు జనాభా కేటగిరీలో తిరుపతి నగరపాలక సంస్థలు అవార్డులకు ఎంపికయ్యాయి. కార్పొరేషన్ల కమిషనర్లతో కలిసి మంత్రి నారాయణ.. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కేంద్రమంత్రి మనోహర్లాల్, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభితో పాటు ఆయా కార్పొరేషన్ల అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**సికింద్రాబాద్ కంటోన్మెంట్ నంబర్ వన్..**

క్లీనెస్ట్ కంటోన్మెంట్ బోర్డ్ కింద ఇచ్చిన అవార్డుల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ తొలిస్థానాన్ని సొంతం చేసుకుంది. వ్యర్థాల రహిత నగరం కేటగిరీలో తెలంగాణ రాజధాని హైదరాబాద్ 7 స్టార్ రేటింగ్ సాధించింది.

గతంలో 5 స్టార్ రేటింగ్ ఉండేది. ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్ నగరాల జాబితాలో తెలంగాణ నుంచి హైదరాబాద్ చోటు దక్కించుకుంది. ఆంధ్రప్రదేశ్లో ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్గా రాజమండ్ర నిలిచింది.

## విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి

- మంత్రి లోకేష్ చేతిలో విద్యార్థుల భవిష్యత్తు సురక్షితంగా ఉంది
- కిచెన్, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు పరిశీలన
- విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు తెలుసుకున్న మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి



డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ / రాజోలు,పి. గన్నవరం జూలై 17 : గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం,విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మంత్రి స్వామి పర్యటించారు. రాజోలు నియోజకవర్గం శివకోడూరు, పి. గన్నవరం నియోజకవర్గం నరేంద్రపురం బాలికలు, బాలురు గురుకులాల్లో మంత్రి డా. స్వామి ఎంపీ గంటి హరీష్ మాధుర్, టీడీపీ నేత నామన రాంబాబు తో కలసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కిచెన్, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పాఠశాలలో అందుకున్న సౌకర్యాలు,సమస్యలు, టీచర్ల బోధనా తీరు విద్యార్థులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ....గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం,విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి.విద్యార్థుల పట్ల మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. గురుకులాలు ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 10కి పెంచాం, ఐఐటీ నీట్ లో త్రుటిలో అర్హత కోల్పోయిన విద్యార్థులకు ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. గురుకులాలు, వసతి గృహాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్ అందజేస్తాం. ఏదైనా అనారోగ్యంతో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉండేందుకు సాంత్వన పథకం ద్వారా రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నాం. విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. లోకేశ్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిషత్తు సురక్షితంగా ఉందని మంత్రి స్వామి అన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా అత్యాధునిక మౌలిక వసతుల కల్పన

**కర్రగహారంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన హోంమంత్రి వంగలపూడి అనిత**






ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో అత్యాధునిక మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.గురువారం మధ్యాహ్నం రాష్ట్ర హోం మంత్రి, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ, పామర్రు నియోజకవర్గాల శాసనసభ్యులు వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, ముడా ఛైర్మన్ మట్టా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు ఇతర ప్రజా ప్రతినిధులు, ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తదితరులతో కలిసి మచిలీపట్నం మండలం, కర్రగహారం గ్రామంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు పుట్టినిల్లు, కళా సంస్కృతులకు నిలయమైన కృష్ణా జిల్లాలో పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటులో భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో మచిలీపట్నం పోర్టు నిర్మాణ ప్రాంతంలో ఉన్న పూర్వ శిక్షణ కేంద్రం స్థలాన్ని మారిటైం బోర్డు తీసుకోవడం, దానికి ప్రతిఫలంగా వారు కర్రగహారంలో కేటాయించిన 30 ఎకరాలకు ప్రభుత్వ సహకారంతో మిగిలిన భూమిని సేకరించి దాదాపు 46 ఎకరాలలో ఏర్పాటవుతున్న ఈ విధమైన పోలీస్ శిక్షణా కేంద్రం రాష్ట్రంలో ఎక్కడా లేదని పేర్కొంటూ ఈ కేంద్రాన్ని అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దుతామన్నారు. రాష్ట్ర పునర్విభజన అనంతరం ఇప్పటివరకు రాష్ట్రంలో సరియైన పోలీసు శిక్షణ కేంద్రాలు లేవని, అందుకు 201419 టిడిపి ప్రభుత్వ హాయంలో శిక్షణ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అయితే తర్వాతి ప్రభుత్వ నిర్లక్ష్యంతో అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టిందన్నారు. పోలీసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటు, నేరాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టేందుకు డ్రోన్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి చర్యలతో నేరాలు ఘోరాలు జరగకుండా నిరంతర చర్యలు చేపడుతున్నామని, అందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకారం అందించాలని కోరారు. ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు అధికమైపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు ఈ కేంద్రంలో శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, అదేవిధంగా మంత్రి కొల్లు రవీంద్ర అభ్యర్థన మేరకు ఈ ప్రాంతంలోని మెరైన్ పోలీసు స్టేషన్ను పునరుద్ధరిస్తామని మంత్రి తెలిపారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రూ.32 కోట్ల వ్యయంతో 46 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం మచిలీపట్నం నగరానికి మణిహారమని పేర్కొన్నారు. శిక్షణ పొందేందుకు పురుషులు, మహిళలకు వేరువేరుగా ప్రత్యేక వసతులతో ఈ కేంద్రం రూపుదిద్దుకుంటుందన్నారు. అదేవిధంగా ఇదే ప్రాంతంలో ఎక్సైజ్ శాఖకు కూడా శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో పోర్టు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, ఈ నేపథ్యంలో తీర ప్రాంతంలో రవాణా సౌకర్యాలు ఉపయోగించుకుని గంజాయి, ఇతర మత్తు పదార్థాలు వంటివి రవాణా జరపకుండా నిఘా ఉంచేందుకు మెరైన్ పోలీస్ వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా హోం మంత్రిని కోరారు. భావితరాలకు జిల్లా చరిత్ర తెలిపే విధంగా జిల్లా వాసులు స్వాతంత్ర్య సమరయోధులు జెండా రూపకర్త పింగళి వెంకయ్య, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు భోగరాజు పట్టాభి సీతారామయ్య, కృష్ణ పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరి కృష్ణారావు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వంటి ప్రముఖుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మచిలీపట్నం నగరానికి చేరువలో నిర్మిస్తున్న పోలీసు శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకున్నందుకు మంత్రి కొల్లు రవీంద్రను ఆయన అభినందిస్తూ రాష్ట్రంలో అత్యున్నత శిక్షణ కేంద్రంగా వెలుగొందాలని ఆకాంక్షించారు.ముడా ఛైర్మన్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం దేశంలోనే గొప్ప పోలీసు శిక్షణ కేంద్రంగా వెలుగొందాలని, జిల్లాకు ఖ్యాతిని తెచ్చేలా ఈ శిక్షణ కేంద్రంలో నిర్మించబోయే భవనాలకు స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి జిల్లాకు చెందిన ప్రముఖుల పేర్లను పెట్టాలని కోరారు.ఏలూరు రేంజ్ ఐజీ మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ శాఖకు సరైన శిక్షణ కేంద్రాలు లేవని, ప్రస్తుతం పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ప్రాంతంలో పోలీసు శిక్షణా కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ కేంద్రాన్ని అత్యాధునిక వసతులతో ఆదర్శ శిక్షణ కేంద్రంగా నిర్మిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ, పిల్లలు, మహిళల రక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని, గత సంవత్సరంలో ఏలూరు రేంజ్ ఆరు జిల్లాల్లో 23 వేలు, కృష్ణాజిల్లాలో 4 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఈ సాంకేతిక పరిజ్ఞానంతో ఎన్నో క్లిష్టతర కేసులను చేదిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సత్యనారాయణ, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ సీఈ వేణుగోపాల రాజు, ఎస్ఈ బి సంజయ్ సునీల్ కుమార్, ఈఈ జి శ్రీనివాసరావు, డీఈఈ వి వెంకటరెడ్డి, ఏఈఈ వై గోపికృష్ణ, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుంచె నాని, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గోవు సత్యనారాయణ, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ డిఎస్పీలు చప్పిడి రాజా, ధీరజ్ వినీల్, టి విద్యశ్రీ, బందరు ఆర్డిఓ కే స్వాతి, కూటమి నాయకులు, పోలీసు అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### రెచ్చగొట్టే వ్యాఖ్యలు.. పేర్ని నానికి హైకోర్టులో ఎదురుదెబ్బ



అమరావతి: వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ కృష్ణా జిల్లా పామర్రు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో తొందరపాటు చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని హైకోర్టును ఆయన అభ్యర్థించగా.. ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. పిటిషన్‌పై తదుపరి విచారణను జులై 22కి వాయిదా వేసింది. ఈ నెల 8న పామర్రులోని ఆరేపల్లి కల్యాణ మండపంలో వైకాపా విస్తృతస్థాయి సమావేశంలో నాని మాట్లాడుతూ వైకాపా శ్రేణులను 'రప్పా.. రప్పా' అంటూ రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారు. ఇవి తెదేపా, వైకాపా వర్గాల మధ్య ఘర్షణలను పెంచేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని తెదేపా సీనియర్ నాయకుడు చాట్ల రమేష్, ఇతర నేతలు పామర్రు సీఐ సుభాకర్‌కు ఫిర్యాదు చేశారు. కార్యకర్తలను ఆ విధంగా ప్రేరేపించిన పేర్ని నాని, అనిల్‌కుమార్, వైకాపా నాయకులు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, పెయ్యల రాజు, బాలవెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్లు, కల్యాణ మండప నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో పేర్ని నాని హైకోర్టును ఆశ్రయించగా.. అతడి అభ్యర్థనను న్యాయస్థానం తోసి పుచ్చింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు శివయ్య తీర్థ ప్రసాదాలు

**- బిజెపి నేత కోల ఆనంద్**




శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన పి వి న్ మాధవ్ కి విజయవాడ పార్టీ కార్యాలయం నందు శ్రీకాళహస్తి జ్ఞాన ప్రసూనాంబ దేవి సమేత వాయు లింగేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాధవ్ ఎన్ డి ఏ కూటమితో కలిసి పార్టీని రాష్ట్ర అభివృద్ధిలో అదేవిదంగా పార్టీని, కార్యకర్తలను బూత్ స్థాయిలో పటిష్టం చేసి పార్టీని బలోపేతం చేసి కూటమిలో కార్యకర్తలకు న్యాయం చేసి వాళ్ల అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. ఫోటో బిజెపి రాష్ట్ర అధ్యక్షులతో శ్రీకాళహస్తి కోలా ఆనంద్.

### నాడు విదేశాలకు మనీ లాండరింగ్...

## నేడు విదేశాల నుంచి క్వాంటం కంపెనీలు

- మారనున్న ఏపీ ముఖచిత్రం
- ఏపీ బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాడు విదేశాలకు మనీ లాండరింగ్.. నేడు విదేశాల నుంచి క్వాంటం కంపెనీలు క్యూ కడుతున్నాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొఖచిత్రం మారబోతుందని ఏపీ బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాలెం విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీలు అమరావతి క్వాంటం వ్యాలీకి క్యూ కడుతున్నాయి. అమరావతి క్వాంటం వ్యాలీ చరిత్ర సృష్టించడం ప్రారంభించింది. ఐబీఎం, టీసీఎస్ ల భాగస్వామ్యంతో ప్రారంభమైన అమరావతి క్వాంటం వ్యాలీ ప్రస్థానం మైక్రో సాఫ్ట్ రావడంతో 100 రెట్లు పెరిగింది. ఏపీకి రాజధాని అనేది లేకుండా చేసిన జగన్ రెడ్డి.. అ తరువాతి ఏడాదిలోనే అమరావతి రాజధాని పనులు జరుగుతున్న నేపథ్యంలో మైక్రో సాఫ్ట్ లాంటి కంపెనీ పెట్టుబడి పెడతామని చెప్పడం హర్షణీయం. మైక్రో సాఫ్ట్ లాంటి కంపెనీలు అమరావతికి వస్తున్నాయంటే మిగతా కంపెనీలు క్యూ కడతాయి. 2024 జనవరిలో కేంద్ర ప్రభుత్వం క్వాంటం కంప్యూటింగ్ మిషన్ అనేది ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని.. దానికి రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించింది. ఇలాంటి సమయంలో ఆంధ్రప్రదేశ్ అనే పేరు ఎక్కడ వినిపించలేదు.. అలాంటి ఆంధ్రప్రదేశ్ ఈ రోజు దేశంలోని పలు నగరాలు పోటీగా కాకుండా వాటిని భయపెట్టే స్థితిలో ముందుకు సాగుతుంది. గత ప్రభుత్వం అసలు క్వాంటం వ్యాలీని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయండి అని కేంద్ర ప్రభుత్వానికి అసలు అడిగిన పాపాన కూడా పోలేదు. ఎన్నికలు అయిన తరువాత 4 టెక్నాలజీ హబ్ లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీని కోసం ఒక్క 17 సంస్థలను, 17 ప్రతిపాదనలను ఎంపిక చేశారు. 4 టెక్నాలజీ హబ్ లో కానీ, 387 దరఖాస్తు చేసుకున్న కంపెనీల్లో కానీ, 17 ప్రతిపాదనల్లో కానీ ఎక్కడ కూడా ఆంధ్రప్రదేశ్ పేరు లేదు. దేశవ్యాప్తంగా 43 సంస్థలు, 152 మంది పరిశోధకులతో నాలుగు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ టెక్నాలజీ హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తే అందులో ఆంధ్రప్రదేశ్ లేదు.. 2024 సెప్టెంబర్ 30లో కనీసం పరిగణలో కూడా లేని ఆంధ్రప్రదేశ్.. నేడు దేశంలోనే నెంబర్ 1 క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ గా ఎదిగి.. విదేశాలకు చెందిన పెద్దపెద్ద కంపెనీలు... ఇక్కడికి వచ్చి పెట్టుబడులు పెట్టేందుకు ప్రాతిపదనలు వస్తున్నాయి. తెలంగాణ కూడా విదేశీ కంపెనీతో కలిసి భాగస్వామ్యం ఏర్పాచుకుంది. ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాతే క్వాంటం కంప్యూటింగ్ లోకి ఆంధ్ర ప్రదేశ్ వచ్చింది. అంతకుముందు ఆంధ్రలో ఎవరు పట్టించుకోలేదు.. కనీసం దాని గురించి ఎవరు మాట్లాడింది లేదు.. కేంద్ర ప్రభుత్వం కూడా మొదట రిసెర్చ్ చేయాలని భావించింది. 2019 2024 మధ్య 100 మెట్లు వెనుక ఉంది.. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 10 మెట్లు ముందే ఉంది.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం రిసెర్చ్ మీరు చేస్తున్నారు కదా.. అ క్వాంటం కంప్యూటింగ్ ఏదో ఇక్కడికే తెచ్చి పెడితే సరిపోతుంది కదా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఐబీఎం, టీసీఎస్ లను ఒప్పించి మేము మీకు అండగా ఉంటాం.. మీకు ఏమి కావాలన్న ఇస్తాం.. ల్యాండ్, బిల్డింగ్ ఏర్పాటు చేస్తాం.. అమరావతిలో పెట్టండి అంటే మన విజన్ వాళ్లకు నచ్చి మొదటి క్యాంటం వ్యాలీ.. అమరావతి క్వాంటం వ్యాలీలో పెట్టించాం. ఏదో నాలుగు మాటల్లో చెప్పేస్తున్న కానీ, వారిని ఒప్పించి అమరావతిలో క్వాంటం వ్యాలీని పెట్టించడం అనేది అంతా సులువు అయిన పని కాదు. మొదటి నుంచి చంద్రబాబు గారు క్వాంటం వ్యాలీని కమర్షియల్ గా మార్చి దాని ఉపయోగాన్ని మన రాష్ట్రానికి అనువాయించుకోవాలి.. అ రంగానికి చెందిన కంపెనీలను రాష్ట్రంలోకి ఎలా తీసుకోవాలి.. వాటి ద్వారా వ్యాపార అవకాశాలు.. ఉద్యోగ అవకాశాలు ఎలా సృష్టించాలి ఈ విజన్ తో చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారు. ఐబీఎం, టీసీఎస్ లు అయితే ముందుకు వచ్చాయి.

## బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లు, రోస్టర్ అమలుపై దృష్టి పెట్టాలి

- కేంద్ర పథకాలు సక్రమంగా అమలు చేయలి
- బ్యాంకు రుణాల మంజూరు, స్వయం ఉపాధి కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టి నిలపాలి
- జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో వెనుకబడిన తరగతుల అభ్యున్నతి లక్ష్యంగా పనిచేయాల్సి అవసరం ఉందని జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా గురువారం స్టేట్ గెస్ట్ హౌస్, వివంతా హోటల్ లో వివిధ ప్రభుత్వ సంస్థ ల్లో ఓబీసీ రిజర్వేషన్లు, రోస్టర్ అమలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీపై జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్ సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సీపెట్ (సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ టెక్నాలజీ) సంస్థపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేసారు, ఆ సంస్థ కార్యకలాపాలపై వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆ సంస్థ ప్లాస్టిక్ కోర్సుల్లో ఇస్తున్న శిక్షణ, అనంతరం శిక్షణ పొందిన వారికి వస్తున్న ఉద్యోగ అవకాశాలను (ప్లేస్ మెంట్స్) ను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా శిక్షణ పొందిన వారు అందుకునే సర్టిఫికెట్స్ వారికి ఉపయోగపడే విధానాన్ని సీపెట్ డైరెక్టర్ డాక్టర్. సీహెచ్. శేఖర్ గౌరవ ఛైర్మన్ కు వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ కు స్వాగతం తెలియజేస్తూ రాష్ట్రంలో ఓబీసీ రిజర్వేషన్స్ ఏ విధంగా అమలు అవుతున్నాయో గౌరవ ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఖాళీల భర్తీ ముఖ్యంగా పర్మినెంట్, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పోస్టుల్లో అమలు చేస్తున్న రిజర్వేషన్స్, రోస్టర్ విధానాలు కేంద్ర, రాష్ట్ర విధానాలకు అనుగుణంగా పాటిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీ అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బీసీ రిజర్వేన్స్ అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీల అభివృద్ధికి 56 బీసీ కార్పొరేషన్స్ కు ఛైర్మన్లను నియమించారన్నారు. ఆయా కార్పొరేషన్ల ద్వారా బీసీ లకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. యూనియన్ బ్యాంకులో అమలౌతున్న ఓబీసీ రిజర్వేషన్లు, బ్యాక్ లాగ్ పోస్టుల అమలు తదితర విషయాలను గౌరవ ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా రోస్టర్ అమలు వంటి విషయాలు బ్యాంకుల్లో ఏవిధంగా అమలు చేస్తున్నారో ఆ సంస్థ జోనల్ హెడ్ సీవీఎన్ భాస్కర్ రావు, రీజనల్ బ్యాంకు మేనేజర్ ఎంవీ తిలక్, లీడ్ బ్యాంకు మేనేజర్ కే. ప్రియాంక లను అడిగి తెలుసుకున్నారు. ఓబీసీ యూనియన్ నాయకులను కూడా ఓబీసీ రిజర్వేషన్లు బ్యాంకులు ఏ విధంగా అమలు చేస్తున్నాయో, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మూడు జోన్లలో ఉన్న సిబ్బంది వివరాలను అధికారులు వివరించారు. బ్యాంకుల ద్వారా బీసీ లు పొందుతున్న లోన్ల వివరాలతో పాటు ఇప్పటి వరకు అందించిన లోన్ల వివరాలు గౌరవ ఛైర్మన్ కు అందించారు. మంగళగిరి ఎయిమ్స్ (ఆల్ ఇండియా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) అందిస్తున్న సేవలు, పోస్టుల వివరాలు, అమలౌతున్న రోస్టర్ పై అధికారులు గౌరవ ఛైర్మన్ కు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు సీఈవో డాక్టర్. ఏ. శాంతా సింగ్ వివరించారు. సంస్థలో ఓబీసీ ఉద్యోగాల్లో అమలు చేస్తున్న నిబంధనలు ఎలా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివంతా హోటల్ లో సాయంత్రం వైద్య ఆరోగ్య శాఖ పై నిర్వహించిన సమీక్షలో ఆ శాఖ ప్రదాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు గౌరవ ఛైర్మన్ కు వివరిస్తూ రాష్ట్రంలో మొత్తం 18 వైద్య కళాశాలలు ఉన్నాయన్నారు. అందులో ఉన్న వైద్య సీట్ల సంఖ్య, అమలౌతున్న ఓబీసీ రిజర్వేషన్ల వివరాలను వివరించారు. రోస్టర్ విధానాలు అమలు చేస్తున్న తీరును గౌరవ ఛైర్మన్ కు వివరించారు. ఎంబీబీఎస్ సీట్ల భర్తీ, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ లో అమలు చేస్తున్న వివరాలను సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఏడుకొండలరావు, ఎన్టీఆర్ వైద్య విజ్ఞాన సంస్థ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి లు వివరించారు. ఎంబీబీఎస్ సీట్ల భర్తీ లో యూనివర్శిటీ తీసుకుంటున్న చర్యలను అధికారులు ఛైర్మన్ కు వివరించారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పై నిర్వహించిన సమీక్షలో ఆ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున్ లు గౌరవ ఛైర్మన్ కు వివరించారు. బీసీ సంక్షేమ శాఖలో అమలు చేస్తున్న రిజర్వేషన్స్, రోస్టర్ విధానాలు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ విషయాలను కూలంకుషంగా అడిగి తెలుసుకున్నారు. భారత ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను ఏ విధంగా అమలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బీసీ యువతకు అందుతున్న ఉద్యోగాలు, విద్యా అవకాశాలపై అధికారులు ఛైర్మన్ కు వివరించారు. సమీక్షా సమావేశంలో బీసీ కమిషన్ ఛైర్మన్ రిటైర్డు జడ్జి ఏ. శంకరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యులు పాక వెంకట సత్యనారాయణ మర్యాదపూర్వకంగా ఛైర్మన్ ను సత్కరించారు.




# మరో ట్రంప్ లా మారిన మార్క్ రుట్టే!

ప్రపంచ రాజకీయ రంగం వేగంగా మారుతోంది. పాశ్చాత్య దేశాలు తమ ప్రాధాన్యతను నిలబెట్టుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో, అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఆర్థిక ఒత్తిడులను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటి సమయంలో నాటో (ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ) కొత్త ప్రధాన కార్యదర్శిగా నియమితుడైన మార్క్ రుట్టే చేసిన వ్యాఖ్యలు, ప్రపంచవ్యాప్తంగా సంచలనంగా మారాయి. ఇటీవల నాటో నుంచి వచ్చిన ప్రకటనల ప్రకారం, భారత్ సహా బ్రెజిల్, చైనా వంటి దేశాలు రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే "100 శాతం టారిఫ్‌లు" విధించేందుకు అమెరికా, పాశ్చాత్య దేశాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు వాణిజ్య స్వేచ్ఛను గౌరవించని ధోరణిగా మాత్రమే కాక, అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఆధిపత్య ధోరణిని బయటపెడుతున్నాయి.

ఈ వ్యాఖ్యలు పరిశీలిస్తే, మార్క్ రుట్టే ప్రవర్తన ట్రంప్ తరహా అమెరికా జాతీయతావాదాన్ని పోలి ఉందనిపించక మానదు. గతంలో ట్రంప్ తన అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు మితిమీరిన టారిఫ్‌లు, ద్వైపాక్షిక ఒప్పందాలను రద్దు చేయడం, ఇతర దేశాలను బలవంతంగా తన నిర్ణయాలను అనుసరించేలా చేయడం వంటి చర్యలు తీసుకున్న విషయం మనకు తెలిసిందే. ఇప్పుడు అదే వాణిజ్య బెదిరింపులను మార్క్ రుట్టే నాటో వేదికగా వ్యక్తపరచడాన్ని ప్రపంచం మరో "ట్రంప్ శైలి"గా భావిస్తోంది. కానీ ఈసారి విషయం భారత్‌కు సంబంధించినది. భారత్ వంటి అగ్రగామి దేశాన్ని ఈ తరహా బెదిరింపులతో బంధించదలచుకోవడం నాటోకు, అంతర్జాతీయ సముదాయానికి సముచితంగా ఉండదు.

భారత్ ఈ విషయాన్ని చాలా స్పష్టంగా అర్థం చేసుకుంది. నాటో హెచ్చరికలు భారత్‌ను భయపెట్టలేవు. దేశ స్వాతంత్ర్యం, ఆర్థిక విధానాలపై పూర్తి నియంత్రణను భారత ప్రభుత్వం కలిగి ఉంది. దేశ ప్రాధాన్యతలు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎవరినీ నమ్మకుండా స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకునే ధైర్యం భారత్ వద్ద ఉంది. ఎలాంటి ఒత్తిడులకైనా తలవంచని భారత్ స్థానం, నేటి ప్రపంచంలో ఎంతో ముఖ్యమైనదిగా మారుతోంది. ఇది నాటో సైతం గుర్తించాల్సిన విషయం.

మార్క్ రుట్టే ఇప్పుడు నాటో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజుల్లోనే ప్రపంచానికి శక్తివంతమైన, కానీ దూకుడు గల నాయకుడిగా కనిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన నెదర్లాండ్స్ ప్రధాని గా పదిహేనేళ్ళకు పైగా పనిచేసిన అనుభవంతో చురుగ్గా వ్యవహరిస్తున్నా, ఆయన వ్యాఖ్యలు మాత్రం ప్రపంచ వ్యాపార నైతికతకు విరుద్ధంగా ఉన్నాయన్న విమర్శలు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలను టారిఫ్ బెదిరింపులతో కట్టడి చేయాలన్న ప్రయత్నం, సార్వభౌమాధికార భావనకు పూర్తి విరుద్ధం. రష్యాతో వ్యాపారం కొనసాగిస్తున్న భారత్‌పై ఈ హెచ్చరికలు చేయడం అనేది, ఒక ప్రగతిశీల దేశానికి యుద్ధ సమయంలో నైతికంగా ఒత్తిడి తెచ్చే పనిగా మారింది.

ఈ వ్యాఖ్యల వెనక ఉన్న ఉద్దేశ్యం స్పష్టమే, రష్యాను ప్రపంచ వాణిజ్య వ్యవస్థ నుంచి పూర్తిగా వెలివేయాలన్న నాటో మిషన్. కానీ అది సాధించాలంటే, భారత్ వంటి దేశాల సహకారం లేకుండా సాధ్యం కాదు. ఎందుకంటే భారత్ రష్యా నుంచి చౌకగా ముడి చమురు కొనుగోలు చేయడం ద్వారా తన ఆర్థిక అవసరాలను సమర్థవంతంగా నిర్వహించుకుంటోంది. అంతేకాదు, ఈ విక్రయాలు భారత్‌కు చమురు ధరల పెరుగుదల సమయంలో ఉపశమనం కలిగించాయి. అమెరికా, నాటో దేశాలు ముడి చమురు ధరలను నియంత్రించలేకపోతే, భారత్ వంటి దేశాల నిర్ణయాలను సమర్థించాల్సిన అవసరం వుంది. కానీ బదులుగా, బెదిరింపులకు దిగడమే అత్యుత్సాహంగా అభివృద్ధి చెందిన దేశాల అలవాటుగా మారిపోతోంది.

మార్క్ రుట్టే మాటల తీరును పరిశీలిస్తే, ఇది ఒక విధంగా ట్రంప్ శైలిని హేయంగా అనుసరించడమే అని స్పష్టంగా తెలుస్తోంది. ట్రంప్ అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు చైనా, యూరప్, మెక్సికో వంటి దేశాలపై పెద్దఎత్తున టారిఫ్‌లు విధించి, ఒత్తిడి ద్వారా తమ ఆర్థిక ప్రయోజనాలను రక్షించుకునే మార్గాన్ని ఎంచుకున్నాడు. ఇప్పుడు రుట్టే కూడా అదే పంథాలో నడుస్తూ, భారత్ వంటి దేశాలకు "వార్నింగ్"లు ఇస్తుండడం సరిగ్గా ఆ ముద్రను గుర్తు చేస్తోంది. ఇది సరైన అంతర్జాతీయ అనుసంధానానికి విఘాతం కలిగించేది తప్ప, ప్రపంచ సమస్యల పరిష్కారానికి తోడ్పడేది కాదు.

భారత్ దీనిపై తన వైఖరిని చాలా స్పష్టంగా ప్రకటించింది. టారిఫ్ బెదిరింపులకు తలవంచే ప్రసక్తే లేదని, రష్యా నుంచి ఇంధనం కొనుగోలు చేయడంలో వెనక్కి తగ్గేది లేదని ప్రకటించింది. ఇది దేశ ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం. అంతేకాదు, భారత్ తన చమురు కొనుగోళ్లలో డాలర్‌కు బదులుగా రూపాయిని లేదా రూబల్‌ను వినియోగించడం ద్వారా తమ విదేశీ మారక నిల్వలను కూడా సమర్థంగా వినియోగిస్తోంది. ఈ చర్యలు పాశ్చాత్య దేశాలకు అసహ్యంగా కనిపించినప్పటికీ, అభివృద్ధి చెందుతున్న దేశాల దృక్కోణంలో చూస్తే ఇవి ఆర్థిక స్థిరత్వానికి ఆవశ్యకమైన మార్గాలు.

భారత్-రష్యా సంబంధాలు చరిత్రపరంగా బలంగా ఉన్నాయి. శీతలయుద్ధ కాలం నుంచే సోవియెట్ యూనియన్ (ప్రస్తుతం రష్యా) భారత్‌కు వ్యూహాత్మక మిత్రుడిగా నిలిచింది. ప్రపంచంలో అత్యధికంగా రష్యా నుంచి ఆయుధాలు కొనుగోలు చేసే దేశంగా భారత్‌ను గుర్తిస్తే ఆశ్చర్యం లేదు. అంతేకాదు, ఎనర్జీ రంగంలోనూ భారత్ రష్యాపై చాలా భాగంగా ఆధారపడుతోంది. 2022-23 ఉక్రెయిన్ యుద్ధం తర్వాత పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించినా, భారత్ మాత్రం వ్యాపార సంబంధాలను కొనసాగిస్తూ ముడి చమురును భారీగా దిగుమతి చేసుకుంది. ఇది భారత ప్రభుత్వానికి తన ప్రజలకు చౌక ధరలకు ఇంధనం అందించాలన్న ప్రయత్నంలో భాగం. అంతేకాదు, భారత్ ఈ చమురును శుద్ధి చేసి మళ్లీ పాశ్చాత్య దేశాలకు ఎగుమతి చేస్తూ "రెఫైనింగ్ హబ్"గా మారుతోంది.

అంతర్జాతీయంగా కూడా నాటో వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇది వాణిజ్య యుద్ధానికి తెరతీసే ప్రమాదాన్ని పెంచుతుందని, జి 20 వంటి వేదికలపై వాణిజ్య సమ్మేళనాలు విఫలమయ్యే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇక ప్రపంచంలోని ఇతర దేశాల స్పందనలను గమనిస్తే, ట్రేడింగ్‌లో స్వేచ్ఛ, దేశీయ నిర్ణయాల్లో స్వాతంత్ర్యం అనే విషయాల్లో నాటో వ్యాఖ్యలను సరైన దిశగా చూసేందుకు చాలా దేశాలు సిద్ధంగా లేవు. బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. "ప్రతి దేశం తన ప్రజలకు ఏం అవసరమో దాని ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలి. దాన్ని విదేశీ శక్తులు నియంత్రించకూడదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇది కేవలం అభిప్రాయం మాత్రమే కాదు ం అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య చైతన్యాన్ని బలపరచే ప్రకటన. అదే తరహాలో చైనా కూడా నాటో వ్యాఖ్యలను విమర్శిస్తూ, "ఆర్థిక బెదిరింపులు ప్రపంచాన్ని భద్రంగా ఉండేలా చేయవు, అస్థిరతను మాత్రమే తెస్తాయి" అన్నది.

మార్క్ రుట్టే అతి త్వరగా శక్తివంతమైన నాయకుడిగా ముద్ర వేసుకోవాలని ఈ వ్యాఖ్యల ద్వారా ప్రయత్నిస్తున్నా, దీని ప్రతికూల ప్రభావాలు ప్రపంచ స్థాయిలో తలెత్తే అవకాశమున్నాయి. ప్రత్యేకంగా భారత్ వంటి శక్తివంతమైన దేశాన్ని అవమానపరిచే ప్రయత్నం, తగిన ప్రతిస్పందనకు దారితీయడం ఖాయం. ఇది వరకూ నాటో వేదికగా భారత్‌ను తీవ్ర స్థాయిలో టార్గెట్ చేసిన ఘటనలు చాలా అరుదు. కానీ ఇప్పుడు మార్క్ రుట్టే వచ్చిన తర్వాత మాటల యుద్ధం తారాస్థాయికి చేరడం, తద్వారా భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక విదేశీ చట్టాన్ని అమలు చేసే ఉద్దేశంతో సాగుతున్నట్లుగా కనిపిస్తోంది. ఇదే సమయంలో అమెరికా తిరిగి ట్రంప్ భావజాలం వైపు అడుగులు వేస్తున్న నేపథ్యంలో, నాటో కూడా అదే శైలిని అనుసరించడమో లేక ట్రంప్ అజెండాకు ముందే పునాది వేయడమో అన్న అనుమానాలు కలుగుతున్నాయి. పాశ్చాత్య దేశాలు ఇతర దేశాలపై ఆధిపత్యాన్ని చాపడం ద్వారా ప్రపంచాన్ని నడిపించాలనే ప్రయత్నాలు ఎప్పటినుండో చేస్తూనే చేశాయి. కానీ నేడు ప్రపంచం మారిపోయింది. అనేక దేశాలు, ముఖ్యంగా భారత్, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా, రాజకీయంగా ఎదిగిపోతున్నాయి. ఈ దేశాలపై ఇప్పుడు పాత శైలిలో ఒత్తిడి తేవాలన్న ప్రయత్నాలు చేజారిపోతున్నాయి. మార్క్ రుట్టే వ్యాఖ్యలు ట్రంప్ తరహా మాటలే అయినా, భారత్ మాత్రం ట్రంప్,రుట్టే లాంటి వారి బెదిరింపులకు తలవంచే దేశం కాదు. తాను తన ప్రయోజనాల కోసం, తన ప్రజల శ్రేయస్సు కోసం తీసుకునే నిర్ణయాల్లో ఎటువంటి భయపడే మనస్తత్వం లేకుండా నిలబడుతోంది,ఎదుగుతోంది. ఇదే నిజమైన స్వాతంత్ర్యం. ఇదే భవిష్యత్తుకు దారి చూపే శక్తి.

# ప్రపంచ పటంపై రియల్ హీరోలు!

తేజస్వి
హైదరాబాద్

- ప్రపంచాన్ని మలుస్తున్న ఐటి శక్తులు!
- ఎన్వీడియా: గేమింగ్ నుంచి గ్లోబల్ డామినెన్స్ వరకు!
- మైక్రోసాఫ్ట్ మాయాజాలం!
- యాపిల్: డిజైన్, ఇన్నోవేషన్‌కు దర్పణం!
- మేటా, ఆల్ఫాబెట్: భవిష్యత్తు కోసం సంస్కరణలు!

| సంస్థ పేరు | స్థాపించిన సంవత్సరం | వ్యవస్థాపకులు | మార్కెట్ క్యాప్ |
|---|---|---|---|
| ఎన్‌వీడియా | 1993 | స్టీవ్ జోన్స్, జెన్ హుస్సన్, క్రిస్ మలాచోవ్ | ₹358.834 ట్రిలియన్ |
| మైక్రోసాఫ్ట్ | 1975 | బిల్ గేట్స్, పాల్ అలెన్ | ₹322.665 ట్రిలియన్ |
| యాపిల్ | 1976 | స్టీవ్ జాబ్స్, స్టీవ్ వోజ్నియాక్, రోనాల్డ్ వేన్ | ₹269.506 ట్రిలియన్ |
| అమెజాన్ | 1994 | జెఫ్ బెజోస్ | ₹203.443 ట్రిలియన్ |
| అల్ఫాబెట్ | - | లారీ పేజ్, సర్గె బ్రిన్ | ₹191.009 ట్రిలియన్ |
| మెటా | - | మార్క్ జూకర్ బర్గ్ | ₹151.744 ట్రిలియన్ |

ప్రపంచం ఒక్కసారిగా డిజిటల్ యుగంలోకి అడుగుపెట్టిన ఈ రోజుల్లో, టెక్నాలజీ సంస్థలు మన జీవన శైలిని, ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చేశాయి. ప్రతి ఒక్కరికీ వినూత్న సాంకేతికతలు అందించి, అనేక అవకాశాలు, సౌకర్యాలు ఇచ్చే ఈ సంస్థలు మాత్రమే కాదు, ఇవి ప్రపంచానికి దిశానిర్దేశం చేసే శక్తిగా కూడా నిలిచాయి. 2025 సంవత్సరం సాక్ష్యంగా, టెక్నాలజీ రంగంలో నూతన శిఖరాలను దాటిన ఐదు అగ్రగామి సంస్థలు విశేష స్థానాన్ని పొందాయి. ఈ ఐదు సంస్థలు, ఎన్‌వీడియా, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మరియు ఆల్ఫాబెట్, వారి మార్కెట్ విలువల పరంగా ప్రపంచంలోనే అత్యంత బలమైన, ప్రభావవంతమైన టెక్నాలజీ దిగ్గజాలు. వీరి విజయానికి వెనుక ఉన్న ఆధునిక ఆవిష్కరణలు, వినూత్న వ్యాపార మోడళ్లు, మరియు దృఢమైన నాయకత్వం ప్రపంచ టెక్నాలజీ చరిత్రలో కొత్త అధ్యాయాలను రాశాయి.

ఎన్‌వీడియా, గేమింగ్ రంగంలో ప్రారంభమైన ప్రయాణాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతిక విప్లవాల్లోకి విస్తరించుకొని ప్రపంచ మార్కెట్ కేపిటలైజేషన్‌లో 4.16 ట్రిలియన్ డాలర్లతో అగ్రస్థానం పొందింది. మైక్రోసాఫ్ట్, తన క్లౌడ్ సర్వీసులు, కృత్రిమ మేధ సామర్థ్యాలతో 3.76 ట్రిలియన్ మార్కెట్ విలువ సాధించి, సాంకేతిక రంగంలో తనకు ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. యాపిల్, వినియోగదారులకు అత్యున్నతమైన సాంకేతిక ఉత్పత్తులు అందిస్తూ, ప్రపంచంలోనే అత్యధిక మార్కెట్ విలువ కలిగిన సంస్థలలో ఒకటిగా నిలిచింది. అమెజాన్, ఈ-కామర్స్ విప్లవానికి ముందువైపు నిలిచి, ఏ డబ్ల్యు ఎస్ సేవల ద్వారా గ్లోబల్ క్లౌడ్ మార్కెట్‌లో ముఖ్యపాత్ర పోషిస్తోంది. ఆల్ఫాబెట్, గూగుల్ మూలంగా, ఇంటర్నెట్ సేవలలో ప్రభావవంతమైన మార్పులను తెచ్చింది.



**ఎన్‌వీడియా:**

ఎన్‌వీడియా సంస్థ 1993లో స్టీవ్ జోన్స్, జెన్ హుస్సన్, క్రిస్ మలాచోవ్ అనే ముగ్గురు యువకులు కలిసి స్థాపించారు. ప్రారంభంలో వీరి లక్ష్యం కంప్యూటర్ గేమింగ్ ప్రపంచానికి అత్యుత్తమ గ్రాఫిక్స్ చిప్స్ తయారు చేయడం. ఆ రోజుల్లో కంప్యూటర్ స్క్రీన్‌లో కనపడే చిత్రాలు తక్కువ నాణ్యత గలవే కావడంతో, గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్ అనే కొత్త సాంకేతికత అవసరం ఏర్పడింది. ఎన్వీడియా సంస్థ ఈ దిశగా మరీ వేగంగా అభివృద్ధి సాధిస్తూ, జిపియు రంగంలో ప్రపంచ అగ్రగామిగా మారింది.

ఈ సంస్థ విజయానికి ప్రధాన కారణం వారి జిపియులను కేవలం గేమింగ్ మాత్రమే కాకుండా, డీప్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సూపర్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో వినియోగించడం. 2010 తర్వాత ఈ రంగాల్లో సుదీర్ఘ పరిశోధనలు చేసి, ఆధునిక కృత్రిమ మేధ మోడళ్ళు, డేటా సెంటర్ల కొరకు జిపియులను రూపొందించడం ద్వారా ఎన్‌వీడియా ఒక విప్లవాత్మక సంస్థగా మారింది.

ఎన్‌వీడియా సీఇఓగా జెన్ సన్ హుయాంగ్ 2003 నుండి పనిచేస్తున్నాడు. ఆయన కృషి వలన సంస్థ మార్కెట్ విలువ పదుపురెండు రెట్లు పెరిగి, ప్రపంచం అంతటా అత్యంత ప్రాముఖ్యమైన టెక్ కంపెనీలలో ఒకటిగా నిలిచింది. 2024 నాటికి సంస్థ వార్షిక ఆదాయం సుమారు 30000 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఉద్యోగుల సంఖ్య 20000 మందికి పైగా ఉంది.

జిపియు లు గేమింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమోటివ్ రంగాల్లో విస్తృతంగా ఉపయోగపడుతున్నాయి. ఎన్‌వీడియా అనేది ఇప్పుడు ఒక డేటా సైన్స్, కృత్రిమ మేధ ఆధారిత సాంకేతికతల కేంద్రంగా పరిణమించింది. ఇలాంటి అభివృద్ధులతో ఎన్‌వీడియా టెక్నాలజీ రంగంలో ఒక అగ్రశక్తిగా నిలబడింది.



**మైక్రోసాఫ్ట్ :**

మైక్రోసాఫ్ట్ సంస్థను 1975లో బిల్ గేట్స్ మరియు పాల్ అలెన్ అనే ఇద్దరు యువకులు స్థాపించారు. వారి లక్ష్యం ప్రతి ఇంటిలో కంప్యూటర్ చేరేలా చేయడం. మొదటగా ఎం ఎస్ దాస్ అనే ఆపరేటింగ్ సిస్టమ్‌ను తయారు చేసి ఐబిఎం కంప్యూటర్లకు అందించారు. ఆ తరువాత విండోస్ అనే ఆపరేటింగ్ సిస్టమ్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించడంతో మైక్రోసాఫ్ట్ సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది.

విండోస్ 95 విడుదల తర్వాత మైక్రోసాఫ్ట్ ప్రపంచంలోని ఎక్కువ కంప్యూటర్లలో ఉపయోగించే ఆపరేటింగ్ సిస్టమ్‌గా నిలిచింది. మైక్రోసాఫ్ట్ ఆఫీస్, ఇంటర్నెట్ ఎక్స్‌ప్లోరర్, ఎక్స్‌బాక్స్ గేమింగ్, ఆజూర్ క్లౌడ్ సేవల ద్వారా విస్తృత వ్యాపారాన్ని సాధించింది.

2014లో సత్య నాదెళ్ల అనే తెలుగువారు సీఈఓగా నియమితులయ్యారు. ఆయన నాయకత్వంలో క్లౌడ్ సేవలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో మైక్రోసాఫ్ట్ దూకుడు చూపింది.

ప్రస్తుతం మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ మూడు ట్రిలియన్ల డాలర్లకు పైగా ఉంది. వార్షిక ఆదాయం రెండు లక్షల కోట్లు డాలర్లకు చేరుకుంది. సుమారు 2,20,000 మందికి పైగా ఉద్యోగులు ఈ సంస్థలో పని చేస్తున్నారు.



**యాపిల్:**

యాపిల్ సంస్థ 1976లో అమెరికాలోని కాలిఫోర్నియాలోని కూపర్టినో అనే చిన్న పట్టణంలో స్థాపించబడింది. స్టీవ్ జాబ్స్, స్టీవ్ వోజ్నియాక్, రోనాల్డ్ వేన్ అనే ముగ్గురు యువకులు కలిసి ఈ సంస్థను ప్రారంభించారు. మొదటగా యాపిల్ ఐ అనే కంప్యూటర్‌ను తయారుచేశారు. ఆ కంప్యూటర్ మార్కెట్లో మంచి ఆదరణ పొందింది. తరువాత యాపిల్ ఐఐ, మాకింటోష్ లాంటి పర్సనల్ కంప్యూటర్లతో వారు మార్కెట్‌లో తమ స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు.

స్టీవ్ జాబ్స్ వారి వినియోగదారుల ఆవశ్యకతలను పూరించడానికి, వినూత్న ఆవిష్కరణలపై దృష్టిపెట్టారు. 2007లో, స్టీవ్ జాబ్స్ ఐఫోన్ అనే మొబైల్ ఫోనును ప్రపంచానికి పరిచయం చేశారు. టచ్ స్క్రీన్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫోన్ టెక్నాలజీ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చింది. ఐఫోన్ తరువాత యాపిల్ సంస్థ ఐపాడ్, ఐప్యాడ్, ఆపిల్ వాచ్ వంటి స్మార్ట్ పరికరాలతో ముందడుగు వేసింది. యాపిల్ ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక మార్కెట్ విలువ కలిగిన సంస్థగా నిలుస్తోంది. వార్షిక ఆదాయం నాలుగు లక్షల కోట్ల డాలర్లకుపైగా ఉంది. 165,000 మందికి పైగా ఉద్యోగులు ఈ సంస్థలో పని చేస్తున్నారు. ప్రస్తుతం టిమ్ కుక్ యాపిల్ సంస్థను విజయవంతంగా నడుపుతున్నారు. టిమ్ కుక్ కంపెనీ నిర్వహణలో, వినియోగదారులకు మెరుగైన సేవలందించడంలో ప్రతిష్టాత్మక పాత్ర పోషిస్తున్నారు.



**అమెజాన్:**

అమెజాన్ సంస్థ స్థాపకుడు జెఫ్ బెజోస్. 1994లో అమెజాన్ ప్రారంభమైనప్పటి నుంచి ఈ సంస్థ ఒక చిన్న ఆన్‌లైన్ బుక్ స్టోర్ నుంచి ప్రపంచంలోనే అతిపెద్ద ఈ-కామర్స్ సంస్థగా ఎదిగింది. ప్రారంభ దశలో అమెజాన్ ప్రధానంగా పుస్తకాలను విక్రయించడం మొదలెట్టింది. కానీ, జెఫ్ బెజోస్ వారి విజన్ ప్రకారం అమెజాన్ అన్ని రకాల ఉత్పత్తులను కస్టమర్ల దరఖాస్తులకు అందించే దిశగా అభివృద్ధి చెందింది.

అమెజాన్ ద్వారా వినియోగదారులు ఇంటి వతక్ లేకుండా అవసరమైన వస్తువులు, ఇలాటి సాధారణ వస్తువుల నుండి ఎక్కువ విలువైన పరికరాలు, గృహోపకరణాలు, టెక్నాలజీ పరికరాలు, పోషకాహారం, దుస్తులు వంటి అన్ని వస్తువులను కొనుగోలు చేయవచ్చు. ఇది ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది వినియోగదారులను కలిగి ఉంది.

అమెజాన్ విజయానికి మరో ముఖ్యమైన కారణం వారి క్లౌడ్ కంప్యూటింగ్ సేవలు ం అమెజాన్ వెబ్ సర్వీసెస్ . ఏ డబ్ల్యు ఎస్ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద క్లౌడ్ సేవల సంస్థగా నిలిచింది. డేటా స్టోరేజ్, కంప్యూటింగ్ పవర్, డేటా ప్రాసెసింగ్ వంటి అనేక సేవలను ఏ డబ్ల్యు ఎస్ ద్వారా అమెజాన్ అందిస్తోంది. ఈ విభాగం సంస్థకు పెద్ద లాభాలు తెచ్చిపెట్టింది.

అమెజాన్ సంస్థ తన వినియోగదారులకు వేగవంతమైన డెలివరీ, మంచి సేవలు అందిస్తూ, విప్లవాత్మక టెక్నాలజీలను ఉపయోగించి ఈ-కామర్స్ రంగాన్ని పరిపూర్ణంగా మార్చింది. ఈ సంస్థ సాంకేతికత ద్వారా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

**ఆల్ఫాబెట్ :**

ఆల్ఫాబెట్ సంస్థ అనేది గూగుల్ సంస్థను మాతృసంస్థగా కలిగి ఉన్న హోల్డింగ్ కంపెనీ. 2015లో గూగుల్ మూలస్థాపకులు లారీ పేజ్, సర్జై బ్రిన్ ఈ కొత్త సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత గూగుల్ తన పేరును మార్చుకుని ఆల్ఫాబెట్ యొక్క ఓ భాగంగా మారింది. ఆల్ఫాబెట్ కంపెనీ విభిన్న రంగాల్లో టెక్నాలజీ, ఆవిష్కరణలు జరగడానికి వేదికగా నిలవాలని లక్ష్యంగా పెట్టుకుంది.



గూగుల్ సెర్చ్ ఇంజిన్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఉపయోగించే వెబ్ సెర్చ్ సర్వీసు. దీని ద్వారా వెబ్ సమాచారాన్ని సులభంగా కనుగొనగలుగుతాం. ఇది మాత్రమే కాదు, గూగుల్ యూట్యూబ్, ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్, గూగుల్ మ్యాప్స్, గూగుల్ డ్రైవ్, జిమెయిల్ వంటి అనేక ప్రముఖ సాంకేతిక సేవలు కూడా ఆల్ఫాబెట్ సంస్థ పరిధిలో ఉన్నాయి.

అల్ఫాబెట్ సంస్థ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ కంప్యూటింగ్, ఆటోమోటివ్ సాంకేతికత, హెల్త్‌కేర్ టెక్నాలజీలు వంటి విభిన్న రంగాలలో పరిశోధనలు చేస్తూ, భవిష్యత్తు సాంకేతికతల అభివృద్ధికి ముడి తుడుచుతోంది.

2025 నాటికి ఆల్ఫాబెట్ మార్కెట్ విలువ సుమారు 1.5 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేరింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,70,000 మందికి పైగా ఉద్యోగులు ఈ సంస్థలో పని చేస్తున్నారు. సంస్థ ద్వారా అందించే సేవలు రోజూ కోట్లాది మందికి ఉపయోగపడుతున్నాయి. గూగుల్ సెర్చ్ లో వచ్చిన మార్పులు, ఏ ఐ ఆధారిత సేవల విస్తరణ, క్లౌడ్ రంగంలో కొత్త ఆవిష్కరణలు, ఆల్ఫాబెట్ సంస్థను టెక్నాలజీ రంగంలో ఒక అగ్రగామిగా నిలిపాయి.



**మెటా :**

ఈరోజు టెక్నాలజీ ప్రపంచంలో అసాధ్యాన్ని సాధ్యం చేయాలంటే దూరదృష్టి, ధైర్యం, నిరంతర పరిశోధన అవసరం. అలాంటి లక్షణాలతో ముందుకు సాగుతున్న కంపెనీల్లో మెటా అనేది ఒక అద్భుత ప్రయాణాన్ని సాగిస్తోంది. సామాన్యంగా ఫేస్‌బుక్‌గా మొదలైన ఈ సంస్థ, నేడు ప్రపంచంలోని ఆరో అతిపెద్ద టెక్ దిగ్గజంగా మారింది. ఇది మామూలు మార్పు కాదు %-% ఇది ఒక సంచలనాత్మక పునర్నిర్మాణం. 2025 నాటికి మేటా కంపెనీ సుమారు ₹151.744 ట్రిలియన్ మార్కెట్ క్యాప్ తో ఆరో స్థానం ఆక్రమించడం వెనుక ఒక పటిష్ట నాయకత్వం, అప్రతిహత దూరదృష్టి, అలాగే అంతరించి పోకుండా సమయానుగుణంగా మారే చాతుర్యం దాగి ఉంది.

మార్క్ జుకర్‌బర్గ్ అత్యంత శక్తివంతమైన కృత్రిమ మేధ క్లస్టర్లు నిర్మించేందుకు గట్టి ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. వేలాది నూన్యతమైన జిపియు లు కలిగిన ఏఐ డేటాసెంటర్లను మేటా అభివృద్ధి చేస్తోంది. ఇవి సూపర్ కంప్యూటింగ్ స్థాయిలో ఎల్ ఎల్ ఎం ను ట్రైన్ చేయగలవు.

2024 నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం, మేటాను ఓపెన్ ఏ ఐ , గూగుల్ డీప్ మైండ్ లాంటి సంస్థలతో పోటీ చేయగల స్థాయికి తీసుకువెళుతోంది. చాట్ జిపిటి, డీప్ సీక్ లకు ఎన్నో వందల రెట్లు సామర్థ్యంతో పని చేసే కృత్రిమ మేధా వేదికలను రూపొందించబోతున్నారు.

ఈ అన్ని కంపెనీల లక్ష్యం ఒకటే, ప్రపంచాన్ని స్మార్ట్‌గా మార్చడం, సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, మరియు ప్రజల జీవితాలను మరింత సులభంగా, వేగంగా, ఆవిష్కారంగా మార్చడం. మరో పదేళ్లలో మనం చూస్తే, మానవుల పనిని సాంకేతికత పంచుకుంటుంది. శారీరక శ్రమ తక్కువవుతుంది. వైద్య, విద్య, వ్యవసాయ, రవాణా వంటి రంగాలలోనూ టెక్నాలజీ విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుంది.

ఇటువంటి మార్పులో భారతదేశం కూడా ప్రముఖ పాత్ర పోషించనుంది. మన యువత శక్తి, స్టార్టప్ సంస్కృతి, డిజిటల్ మిషన్లు ఇవన్నీ కలిసి మన దేశాన్ని ప్రపంచ టెక్నాలజీ మ్యాప్‌లో ముందున్న స్థానానికి తీసుకువెళ్తాయి. మొత్తంగా చెప్పాలంటే, టెక్నాలజీ అనేది ఒక సాధనం మాత్రమే కాదు, అది మన సమాజాన్ని, ఆర్థిక వ్యవస్థను, జీవన విధానాన్ని మారుస్తున్న ఒక శక్తివంతమైన శక్తి. ఈ మార్పును అంగీకరించి, సమర్థవంతంగా ఉపయోగించుకోవడమే మన బాధ్యత. టెక్నాలజీతో పాటు మన మానవతను కూడా ముందుకు తీసుకెళ్లగలిగితే అదే నిజమైన విజయం.

# కార్పొరేట్ల కోసం.. మైనార్టీల జీవితాలతో చెలగాటం

- ఫిరోజ్ ఖాన్
9640466464



కార్పొరేట్ల కోసం అస్సాంలోని బీజేపీ ప్రభుత్వం పేద ముస్లింల జీవితాలను పణంగా పెట్టింది. అదానీ థర్మల్ ప్లాంట్ కోసం ఇటీవల సుమారు రెండు వేల ఇండ్లను బుల్డోజర్లతో నేలమట్టం చేసింది. దీంతో వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పుడు వారంతా బ్రహ్మపుత్ర నది ఒడ్డున ఉన్న చార్ ప్రాంతంలో బంధువుల వద్ద తాత్కాలిక ఆశ్రయం పొందుతున్నారు. వరదలతో కోతకు గురయ్యే ఈ ప్రాంతంలో బిక్కుబిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నారు. తమ ఇండ్లను కోల్పోయిన తర్వాత నిరాశ్రయులైన పేద ముస్లింలు తమ సామాన్లను పడవల ద్వారా తీసుకెళ్తున్న దృశ్యాలు చూసిన వారికి కన్నీళ్లు తెప్పించాయి.

థర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో..

అస్సాంలోని ధుబ్రీ జిల్లా బిలాసీపారాలో అదానీ గ్రూప్, అస్సాం పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీడీసీఎల్) 3400 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ను సంయుక్తంగా నిర్మించాలని నిర్ణయించాయి. దీంతో చారువాబఖ్రా జంగల్ బ్లాక్, చిరకుటా పార్ట్-1, పార్ట్-2, సంతోష్‌పూర్ గ్రామాల్లో 3,500 బీగాల భూమిని ఖాళీ చేయాలని జులై 6న ప్రభుత్వం అక్కడ నివసిస్తున్న రెండు వేల మియా ముస్లింల కుటుంబాలకు నోటీసులు జారీచేసింది. దీన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. హైకోర్టును సైతం ఆశ్రయించారు. అయినా ప్రభుత్వం దాన్ని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ అస్సాం ల్యాండ్ అండ్ రెవెన్యూ రెగ్యులేషన్ పేరుతో జులై 8న మూడువేల మంది పోలీసుల పహారాలో, వందకు పైగా బుల్డోజర్లతో రెండువేల ఇండ్లను కూల్చివేశారు. తమ ఇండ్లను కాపాడుకోవడానికి అధికార యంత్రాంగంతో జరిగిన ఘర్షణలో అనేక మంది పేదలు గాయపడ్డారు. ఈ చర్యలు వేలాది పేద మైనార్టీ కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీశాయి. అక్కడ థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే.. పర్యావరణంపైనా తీవ్ర ప్రభావం పడే ప్రమాదముంది. ఈ చర్యలు చూస్తుంటే అస్సాం ప్రభుత్వం సామాన్య ప్రజలను పక్కనపెట్టి.. కార్పోరేట్లకు ఎంత ప్రాధాన్యతనిస్తున్నదో అర్థమవుతున్నది.

ఆశ్రయం, జీవనోపాధిపై ప్రభావం

ఇది బీజేపీ కమ్యూనల్ ఎజెండా అని, ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకునే ఈ కూల్చివేతలు చేపట్టారని ఎమ్మెల్యే అఖిల్ గోగోయ్ ఇప్పటికే ఆరోపించారు. ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభిస్తూ.. మైనారిటీలను లక్ష్యంగా చేసుకుంటున్నదని సీపీఎం నాయకుడు సుప్రకాశ్ తాలుక్దార్ విమర్శించారు. కాగా, నిరాశ్రయులైన కుటుంబాలకు బోయ్జర్ ఆల్గా గ్రామంలో పునరావాసం కల్పిస్తామని అక్కడి ప్రభుత్వం హామీ ఇచ్చింది. రూ. 50వేల పరిహారాన్ని సైతం ప్రకటించింది. అయితే బోయ్జర్ ఆల్గా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలు లేవని, ప్రభుత్వం ఇచ్చే రూ. 50 వేల పరిహారం తమ జీవనోపాధి పునరుద్ధరణకు ఎటు సరిపోదని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా.. పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో తమ ఇండ్లనుక ల్పోయిన బాధితులు.. ఇప్పుడు ఉపాధి అవకాశాలు లేక ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇల్లు అనేది పేద కుటుంబాలకు కేవలం ఆశ్రయం మాత్రమే కాదు.. అది వారి ఆర్థిక స్థిరత్వం, సామాజిక గుర్తింపు, భద్రతకు పునాది. తగిన ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్య సదుపాయాలు లేని ప్రాంతంలో వారికి ఇండ్లు కేటాయించినా.. అది వారి జీవన ప్రమాణాలను మరింత దిగజార్చవచ్చు.

పర్యావరణంపైనా ఎఫెక్ట్

అదానీ గ్రూప్ భారతదేశంలో అతిపెద్ద పునరుత్పాదక ఇంధన సంస్థల్లో ఒకటి. గుజరాత్‌లోని ఖవ్డా వద్ద ప్రపంచంలోనే అతిపెద్ద రెన్యూవబుల్ ఎనర్జీ పార్క్ ను ఇది నిర్మిస్తున్నది. ధుబ్రా లోని థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ వారి ఫాసిల్ ఇంధన ఆధారిత కార్యకలాపాల్లో భాగమని తెలుస్తున్నది. అయితే థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణంతో పర్యావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుంది. గతంలో ఉడుపీలో అదానీ గ్రూప్.. తమ కోల్-బేస్డ్ పవర్ ప్లాంట్ వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగించినట్లు స్పష్టమైంది. ఈ ఉడుపి ప్లాంట్ కోల్ డస్ట్, ఫ్లై యాష్, వేస్ట్ వాటర్ ద్వారా స్థానిక పొలాలు, గ్రామాలను కాలుష్యకోరల్లోకి నెట్టిందని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిర్ధారించింది. దీనికి గాను 2022లో ఎన్జీటీ ఉడుపీ ప్లాంట్‌పై రూ. 52 కోట్ల జరిమానా సైతం విధించింది. ధుబ్రీలో ప్రతిపాదించిన థర్మల్ ప్లాంట్ తో కూడా పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ ప్రాంతంలోని బ్రహ్మపుత్ర నది తీరంలోని చార్ ప్రాంతాలు పర్యావరణపరంగా సున్నితమైనవి, దీంతో ఇక్కడ థర్మల్ ప్లాంట్ నిర్మాణం స్థానిక జీవవైవిధ్యంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. ఈ ప్లాంట్ కోసం జరిపే భూ సేకరణ రైతుల జీవనోపాధిని సైతం దెబ్బతీయొచ్చు.

# బిజినెస్

## భారత్‌లో విడుదలైన కొత్త బిఎండబ్ల్యూ 2 గ్రాన్ కూపే




బిఎండబ్ల్యూ ఇండియా తన కొత్త తరం బిఎండబ్ల్యూ 2 గ్రాన్ కూపే సిరీస్ ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. చెన్నైలోని బిఎండబ్ల్యూ ప్లాంట్‌లో ఉత్పత్తి చేసిన ఈ కారు పటిష్ఠమైన పెట్రోల్ వేరియంట్లో మాత్రమే లభిస్తుంది. దీని స్పోర్టీ డిజైన్, "షార్క్ నోస్" ముందు భాగం, ఐకానిక్ గ్లో కిడ్నీ గ్రిల్ మరియు అడాప్టివ్ ఎల్ఈడీ హెడ్‌లైట్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. ఈ కారు కొత్తతరపు డ్రైవింగ్ అనుభవాన్ని అందించేందుకు అత్యాధునిక డిజిటల్ ఫీచర్లు, బిఎండబ్ల్యూ కర్వ్‌డ్ డిస్‌ప్లే, డిజిటల్ కీ ప్లస్ వంటి సౌకర్యాలతో వస్తోంది.వాహనంలో విలాసవంతమైన ఇంటీరియర్, లెదర్-ఫ్రీ వేగాంజా అప్‌హొల్స్టరీ, మోడరన్ సెంటర్ కన్సోల్, 205 వాట్స్ హార్మాన్ కార్డన్ సౌండ్ సిస్టమ్, మరియు పెరిగిన అంతర్గత స్పేస్‌ను కలిగి ఉంది. ఇందులో 18 అంగుళాల - అలాయ్ వీల్స్, స్పోర్ట్స్ సీట్స్, ప్యానొరామిక్ సన్‌రూఫ్ వంటి ఫీచర్లు అందించబడ్డాయి. అదనంగా, బిఎండబ్ల్యూ డ్రైవింగ్ అసిస్టెంట్, పార్క్ అసిస్టెంట్ ప్లస్, రివర్స్ అసిస్టెంట్ వంటి డ్రైవింగ్ సేఫ్టీ టెక్నాలజీ ద్వారా వాహన నియంత్రణ మరింత సురక్షితంగా ఉంటుంది.

పెట్రోల్ వేరియంట్‌లో వచ్చే ఈ కారు 1.5 లీటర్ టర్బోచార్జ్ ఇంజిన్‌తో 156 హెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. ఇది 0-100 కిలోమీటర్ల వేగాన్ని కేవలం 8.6 సెకన్లలో చేరగలదు. బిఎండబ్ల్యూ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ద్వారా వినియోగదారులకు ఆకర్షణీయమైన ఫైనాన్స్ ప్యాకేజీలను అందిస్తోంది. నెలకు ₹35,000 ఈఎంఐతో బిఎండబ్ల్యూ 360ళీ ప్లాన్ ద్వారా కొనుగోలు చేయవచ్చు. వేగాంజా మోకా మరియు వైట్ కలర్ ఇంటీరియర్ వేరియంట్లలో, బ్రూక్లిన్ గ్రే, పోర్టిమావో బ్లూ, బ్లాక్ సఫైర్ మరియు ఆల్పైన్ వైట్ కలర్ వేరియంట్లలో ఇది లభించనుంది.

## శస్త్రచికిత్సతో కదలిక తిరిగి పొందిన నాయుడు



హైదరాబాద్‌కు చెందిన 57 ఏళ్ల వ్యాపారవేత్త నాయుడు రెండు మోకాల నొప్పితో బాధపడుతూ, సాధారణ కార్యకలాపాలూ చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఆర్థరైటిస్, రూపభంగం కారణంగా ఆయన జీవన నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో, అరెటె ఆసుపత్రిలో డాక్టర్ ప్రభాత్ లక్ష్మిరెడ్డి నాయకత్వంలో శస్త్రచికిత్సకు ముందు తగిన పరీక్షలు నిర్వహించి, మోకాలి పూర్తిస్థాయి మార్పిడి అవసరమని తేలింది.డాక్టర్ లక్ష్మిరెడ్డి , నాయుడు కోలుకునే అవకాశాలను మెరుగుపరచడానికి, ఎవల్యూషన్ మీడియల్-పివాట్ నీ అనే అత్యాధునిక ఇంప్లాంట్‌ను ఉపయోగించారు. ఇది సహజ మోకాలి కదలికల్ని అనుకరించేలా డిజైన్ చేయబడినదిగా, స్థిరత్వం, సహజమైన కదలిక, మినిమమ్ వేర్ లక్షణాలతో తయారైంది.ఈ ఇంప్లాంట్‌ను అభివృద్ధి చేసిన మైక్రోపోర్ట్ ఆర్థోపెడిక్స్ సంస్థ, ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 70 దేశాల్లో 10 లక్షలకుపైగా కేసుల్లో విజయవంతంగా ఉపయోగించిందని, దీని ద్వారా 98.8% జీవనశాతం మరియు 95% రోగుల సంతృప్తి రేటు నమోదైందని తెలిపింది.శస్త్రచికిత్స అనంతరం నాయుడు గారు వేగంగా కోలుకొని, తిరిగి రోజువారీ జీవితాన్ని సులభంగా కొనసాగిస్తున్నారు. ఉదయం నడక వంటి తనకు ప్రియమైన అలవాట్లను తిరిగి ప్రారంభించడం ఆయనకు మానసిక ఉల్లాసం కలిగించింది. ఈ విజయం, ఎవల్యూషన్ ఇంప్లాంట్ సమర్థతకు నిదర్శనంగా నిలుస్తోంది.

## విప్రో క్యూ1 ఫలితాలు: లాభాలు పెరిగినా ఆదాయం తగ్గింది

విప్రో 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికానికి ₹33,300 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది, ఇది ఏటా ప్రాతిపదికన 10.9% పెరిగినదే. అయితే రెవెన్యూ కాంటెంట్ కరెన్సీ టెర్మ్స్‌లో 2.3% తగ్గింది. క్యూ1 ఆర్థిక సంవత్సరం 26లో ఆపరేటింగ్ మార్జిన్ 17.3%గా ఉండగా, ఈపీఎస్ 10.8% సంవత్సరం పెరిగింది. కంపెనీ ₹5 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది.

ఈ త్రైమాసికంలో మొత్తం డీల్ బుకింగ్‌లు $5 బిలియన్లుగా ఉండగా, పెద్ద డీల్స్ %వి%2.7 బిలియన్లకు చేరాయి - ఇది 131% వార్షిక వృద్ధి. 16 పెద్ద డీల్స్ ఇందులో భాగమవగా, 2 మెగా డీల్స్ కూడా ఉన్నాయి. కంపెనీ మొత్తం 24.1% క్వాలిటీ మరియు 50.7% సంవత్సరం వృద్ధిని కనబరిచింది.

ఏఐ ఆధారిత పరిష్కారాలు కంపెనీ వ్యూహానికి కేంద్రబిందువుగా మారుతున్నాయని సిఇఒ శ్రీనీ పల్లియా తెలిపారు. ఆరోగ్య, రిటైల్, టెక్నాలజీ, ఆటోమోటివ్, ఫైనాన్స్, ఫ్యాషన్ రిటైల్ వంటి రంగాల్లో విప్రో ఎన్నో వ్యూహాత్మక ఒప్పందాలను గెలుచుకుంది.ఏజెంట్ ఏఐ, జనరేటివ్ఏఐ వంటి పరిజ్ఞానాలతో విప్రో డిజిటల్ మార్పు ను వేగవంతం చేస్తోంది.

అభిప్రాయాల ప్రకారం, ఈ త్రైమాసికం ఆటు తిప్పిన ఆర్థిక పరిస్థితుల్లోనూ విప్రో మరింత సామర్థ్యాన్ని ప్రదర్శించింది. తదుపరి త్రైమాసికానికి కంపెనీ ఆదాయం $2.56 బిలియన్ నుండి $2.612 బిలియన్ మధ్యగా ఉండొచ్చని అంచనా వేసింది. బలమైన డీల్ పైప్‌లైన్, ఏఐ వినియోగం ద్వారా రెండోర్థం కోసం కంపెనీ సిద్ధంగా ఉంది.

## థామ్సన్ మినీ ఎల్ఈడి టీవీలు మార్కెట్లోకి వచ్చాయి

ఫ్రాన్స్‌కు చెందిన ప్రఖ్యాత బ్రాండ్ థామ్సన్, భారతదేశంలో స్మార్ట్ లివింగ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు 65" మరియు 75" మినీ ఎల్ఈడి టీవీలను విడుదల చేసింది. డాల్బీ విజన్, హెచ్ డిఆర్10, హెచ్ఎల్జివంటి అధునాతన డిస్‌ప్లే టెక్నాలజీతో పాటు, రెండు ఇన్-బిల్ట్ సబ్ వూఫర్లతో కూడిన దేశంలోని మొట్టమొదటి టీవీగా నిలుస్తోంది. ఈ టీవీలు రూ. 61,999 మరియు రూ. 95,999 ధరలకు జూలై 18, 2025న ఫ్లిప్‌కార్ట్‌లో ప్రత్యేకంగా అందుబాటులోకి వస్తాయి.

థామ్సన్‌కు భారత మార్కెట్‌లో తిరుగులేని ఆదరణ లభిస్తోందని, ఫ్లిప్‌కార్ట్ మద్దతుతో ఈ బ్రాండ్ భారతీయ వినియోగదారులకు తక్కువ ధరలో ప్రీమియం టెక్నాలజీని అందిస్తున్నదని ఎస్ పిపిఎల్ సీఈఓ అవనీత్ సింగ్ మార్వా తెలిపారు. 6 స్పీకర్లు, 108 వాట్ల డాల్బీ అట్మాస్ సౌండ్‌తో ఈ టీవీ, వినియోగదారుల లివింగ్ రూమ్ అనుభవాన్ని పూర్తిగా మార్చేదిగా ఉంది.

## ఎలక్ట్రానిక్ ఇండియా 2025కు రోహిత్ శర్మ బ్రాండ్ అంబాసిడర్



భారతదేశ ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రగతికి దారితీయాలనే లక్ష్యంతో, మెస్సే ముయెన్చెన్ ఇండియా వారు 2025 సెప్టెంబర్‌లో బెంగళూరులో మరియు 2026 ఏప్రిల్‌లో ఢిల్లీ-ఎన్‌సిఆర్ లో ఎలక్ట్రానిక్ ఇండియా %ఒ% ప్రొడక్ట్రోనికా ఇండియా ప్రదర్శనలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 800కి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొననున్న ఈ ప్రదర్శన, భారతీయ ఎలక్ట్రానిక్ తయారీ రంగానికి దిశానిర్దేశకంగా నిలవనుంది. టెక్నాలజీ, పెట్టుబడులు మరియు భాగస్వామ్య అవకాశాలకు ఇది ప్రధాన వేదికగా మారనుంది.

ఈ ప్రదర్శనలకు క్రికెట్ స్టార్ రోహిత్ శర్మను 2025, 2026 సీజన్ల కోసం బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడమేకాక, దేశంలోని రంగాల మధ్య విస్తృత అనుసంధానానికి ఇది మార్గం వేసింది. డిక్సన్ టెక్నాలజీస్, ఫిక్కి, ఎల్సినా తదితర పరిశ్రమల ప్రతినిధులు ఈ వేదిక ప్రాముఖ్యతను వివరించారు. ఐఎంఈఏ అధ్యక్షుడు భూపిందర్ సింగ్ మాట్లాడుతూ, "భారత ఎలక్ట్రానిక్స్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పుడు, మేము కూడా అదే దిశలో అభివృద్ధి చెందుతున్నాం" అని పేర్కొన్నారు.

## జనరేటివ్ ఏఐపై మేథ్-సిగై సదస్సు ప్రారంభం



కెఎల్‌హెచ్ బాచుపల్లిలో జరుగు తున్న మ్యాథ్-సిగై 2025 సదస్సు, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్ మరియు జనరేటివ్ ఏఐ రంగాల్లోని తాజా అభివృద్ధులపై రెండు రోజుల అంతర్జాతీయ చర్చలకు వేదికగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత నిపుణులు, శాస్త్రవేత్తలు ఈ సమావేశానికి హాజరై ఆరోగ్య సంరక్షణ, మెడికల్ ఇమేజ్ జనరేషన్, డేటా గోప్యత వంటి అనేక అంశాలపై ప్రదర్శనలు ఇస్తున్నారు.ఇటలీ, దక్షిణ కొరియా, చైనా వంటి దేశాల నుండి ప్రముఖ మేధావులు పాల్గొంటుండగా, ఈ సదస్సు కెఎల్‌హెచ్ విశ్వవిద్యాలయానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురానుంది. వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ ఈ కార్యక్రమాన్ని ఇంటర్‌డిసిప్లినరీ ఆవిష్కరణలకు దారి చూపే వేదికగా పేర్కొన్నారు. ఇహెల్త్‌కేర్, డేటా సైన్స్, డెసిషన్ మేకింగ్ వంటి అంశాలపై దృష్టి సారించిన ఈ సదస్సు రేపటి పరిశోధనలకోసం బలమైన పునాదిని వేస్తోంది.

## నష్టాల్లో ముగిసిన సూచీలు..



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మళ్లీ నష్టాల బాట పట్టాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరికి నష్టాల్లో ముగిశాయి. భారత్- అమెరికా మధ్య ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం, నిరాశజనక త్రైమాసిక ఫలితాలు ఇందుకు కారణంగా నిలిచాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి.

సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. టాటా స్టీల్, ట్రెంట్, టైటాన్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.62 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,332.10 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

సెన్సెక్స్ ఉదయం 82,753.53 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,634.48) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 82,219.27 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 375.24 పాయింట్ల నష్టంతో 82,259.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 100.60 పాయింట్ల నష్టంతో 25,111 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.07గా ఉంది.

## ఘనంగా విజయవాడ ఎన్ఎస్ఎం పూర్వ విద్యార్థులబ్యాడ్మింటన్ లీగ్

విజయవాడ, - చేనుపాటి రామకోటయ్య మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన తొలి ఎన్ఎస్ఎం పూర్వ విద్యార్థుల బ్యాడ్మింటన్ లీగ్ (ఎన్ఏబిఎల్) విజయవంతంగా ముగిసింది. ఈ వేడుకలో 12 జట్లకు చెందిన 168 మంది పూర్వ విద్యార్థులు పాల్గొని క్రీడా ఆనందాన్ని పంచుకున్నారు. ఈ లీగ్ కేవలం ఒక పోటీ మాత్రమే కాకుండా, పాత జ్ఞాపకాలను తలపెట్టే వేదికగా, కొత్త బంధాలను ఏర్పరచే సందర్భంగా మారింది. ఎన్ఎస్ఎం యొక్క గౌరవనీయ వారసత్వాన్ని, క్రీడా సాంప్రదాయాన్ని ఎన్ఏబిఎల్ ఘనంగా ఆవిష్కరించింది.

ఈ లీగ్ కు బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ టైటిల్ స్పాన్సర్గా మద్దతు ఇవ్వడం, వారి సమాజం పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా తెలియజేసింది. ఈ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడానికి పీబీవీ ప్రసాద్, ఎం. ప్రణవ్ తేజ, మరియు గోపిచంద్ చేసిన కృషి ప్రశంసనీయం.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ అతిథులు ఎన్ఎస్ఎం కుటుంబంలో ఉన్న బలమైన అనుబంధాలను చాటిచెప్పారు: ప్రధాన అతిథిగా డా ||కొండవీటి సంతోష్ కృష్ణ, వ్యవస్థాపకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్, బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్. ప్రత్యేక ఆహ్వానితులుగా వెన్న కల్యాణ్ చక్రవర్తి, సీబీఐలో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్. గౌరవ అతిథులుగా బ్ర.రాయప్ప రెడ్డి, ప్రిన్సిపల్,



ఎన్ఎస్ఎం పాఠశాల మరియు చీఫ్ ప్యాట్రన్ - ఎన్ఎస్ఎం ఓఎస్ఏబీ నల్లూరి వెంకట్ జగదీష్, అధ్యక్షులు - ఎన్ఎస్ఎం పూర్వ విద్యార్థుల సంఘం (ఓఎస్ఏ)

ఎన్ఎస్ఎం పూర్వ విద్యార్థుల సంఘం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, స్పాన్సర్లు, క్రీడాకారులు, మరియు ఎన్ఎస్ఎం కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతోంది. వారి అప్రతిహత మద్దతు మరియు ఉత్సాహభరితమైన భాగస్వామ్యం ఎన్ఏబిఎల్ మొదటి సీజన్ను ఘనవిజయంగా మార్చాయి. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎం పూర్వ విద్యార్థుల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని మరియు ఆరోగ్యకరమైన పోటీ భావనను ప్రతిబింబించింది. పోటీ విజయవంతంగా ముగిసింది - సూర్య స్ట్రైకర్స్ విజేతలుగా అవతరించగా, షట్ల స్నిపర్స్ బలమైన పోరాటం చేసి రన్నర్‌అప్ స్థానం సాధించారు.

## టాటా పంచ్ - ఎస్‌యూవీ విభాగంలో భారతీయ విజయగాథ

టాటా మోటార్స్ రూపొందించిన పంచ్ కాంపాక్ట్ ఎస్‌యూవీ, భారతదేశపు వేగవంతమైన ఎస్‌యూవీగా తన స్థానాన్ని నిలబెట్టుకొని, ప్రారంభమైన నాలుగేళ్ళలోనే 6 లక్షల విక్రయ మైలురాయిని అధిగమించింది. "ఇండియా కి ఎస్‌యూవీ" అనే ప్రచారంతో టాటా మోటార్స్ ఈ ఘనతను జరుపుకుంటోంది. మొదటిసారి కారును కొనుగోలు చేసే వారికి, యువతకు, పెరుగుతున్న కుటుంబాలకు ఇది ఒక ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచింది.

పంచ్ విజయ గాథ దాని ప్రజాదరణలో స్పష్టంగా కనబడుతుంది. దాదాపు 70% ఐస్ యజమానులు తమ జీవితంలో తొలి కారుగా పంచ్‌ను ఎంచుకున్నారు. అద్భుతమైన గ్రౌండ్ క్లియరెన్స్, కమాండింగ్ రోడ్ వ్యూ కలిగిన ఈ ఎస్‌యూవీ, మహిళా డ్రైవర్ల మధ్య




కూడా ప్రత్యేక ఆదరణ పొందింది. పంచ్.ఇవి యజమానుల్లో 25% మంది మహిళలే కావడం, వారి స్వాతంత్ర్యం మరియు అభివృద్ధిని సూచిస్తుంది.

పంచ్ విజయానికి కేంద్ర బిందువైన అంశం %-% దేశవ్యాప్తంగా విభిన్న జీవనశైలులకు అనుగుణంగా ఉండడం. టైర్ 1 నగరాల నుంచి గ్రామీణ భారతం వరకు అందరికీ అనుకూలంగా మారింది. 2024లో అత్యధికంగా అమ్ముడైన కారు గా నిలిచిన పంచ్, సబ్-కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో 38% మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో ఉంది. పెట్రోల్, సిఎన్‌జి మరియు ఎలక్ట్రిక్ వేరియంట్లలో లభ్యమవుతూ, సురక్షితమైన మరియు నమ్మదగిన ఎస్‌యూవీగా ఎదిగింది. ఈ 6 లక్షల కార్ల మైలురాయి, గణాంకాల కంటే ఎక్కువ %-% ఇది లక్షలాది వినియోగదారుల విశ్వాసానికి గుర్తు. టాటా మోటార్స్ "ఇండియా కి ఎస్‌యూవీ" ప్రచారంతో భారత వినియోగదారులతో తన ముడిపడిన బంధాన్ని మరింత బలపరుస్తోంది. భద్రత, శైలీ, సామర్థ్యం కలిపిన ఈ పంచ్, నేటి భారత్ స్వరూపానికి ప్రతిబింబంగా మారింది %-% ధైర్యంగా, కలలతో, ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్న దేశానికి ఒక ప్రత్యక్ష నమూనా.

## నిఫ్టీ లక్ష్యం 26,889: పిఎల్ క్యాపిటల్ అంచనా

పిఎల్ క్యాపిటల్ తాజా నివేదిక ప్రకారం, 2025 డిసెంబర్ నాటికి నిఫ్టీ సూచిక 26,889 స్థాయిని చేరవచ్చని అంచనా. వినియోగ ధోరణుల మెరుగుదల, ద్రవ్యోల్బణ తగ్గుదల, పన్ను ఉపశమనం, మరియు కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల పెరుగుదల వంటి అంశాలు దేశీయ వృద్ధికి ప్రధాన బలాలుగా పేర్కొన్నాయి. గ్రామీణ మరియు పట్టణ వినియోగం మెరుగవుతుండగా, ప్రైవేట్ క్యాపెక్స్ తిరిగి ఊపు పుంజుకుంటోంది. ఆర్ బిఐరెపో రేటు 100 బేసిస్ పాయింట్లు తగ్గించడం, సిఆర్ఆర్ తగ్గింపుతో సమష్టిగా లిక్విడిటీ పెరుగుతోంది.

ఆహార ధరల గణనీయ తగ్గుదలతో సిపిఐ ద్రవ్యోల్బణం జూన్ 2025 నాటికి 2.1%కి పడిపోవడం, గ్రామీణ స్థిరీకరణకు దోహదపడుతోంది. తయారీ రంగం 2025 నాటికి ప్రైవేట్ క్యాపెక్స్‌లో 43.8% వాటా ఆక్రమించనున్నదిగా అంచనా. ఐటి, సిమెంట్, లోహాలు, చమురు రంగాలకంటే బ్యాంకులు, హెల్త్‌కేర్, టెలికాం, కన్స్యూమర్ రంగాలకు పిఎల్ క్యాపిటల్ ప్రాధాన్యత ఇస్తోంది. పండుగ సీజన్‌లో వినియోగం బలపడే అవకాశముందని, ₹3.3 లక్షల కోట్ల అదనపు ఖర్చు వ్యయం జరిగే అవకాశముందని నివేదిక పేర్కొంది.

పిఎల్ క్యాపిటల్ అభిప్రాయం ప్రకారం, దేశీయ మార్కెట్ వృద్ధికి వచ్చే దశలో స్థానిక రంగాల ప్రాధాన్యత పెరుగనుంది. బ్యాంకింగ్, కన్స్యూమర్, హెల్త్‌కేర్, టెలికాం, మరియు క్యాపిటల్ గూడ్స్ వంటి రంగాలు మంచి పనితీరు చూపే అవకాశముందని, ఐటీ సేవలు, లోహాలు, సిమెంట్, చమురు %ఒ% వాయువు రంగాలకు తక్కువ ప్రాధాన్యతనిస్తామని తెలిపింది. పెద్ద కంపెనీల విభాగంలో ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, ఐటీసీ వంటి స్టాక్స్‌పై దృఢమైన దృక్పథం ఉండగా, మిడ్-స్మాల్ క్యాప్స్‌లో కెఇఐ ఇండస్ట్రీస్, ఐఆర్‌సిటిసి తదితర సంస్థలు కీలక ఎంపికలుగా పేర్కొన్నాయి.

ద్రవ్యోల్బణ తగ్గుదలతో పాటు రైతుల ఆదాయ స్థిరీకరణ, బలమైన రబీ దిగుబడులు, మరియు బఫర్ స్టాక్ విడుదలలు ప్రధానంగా ఆహార ధరల నియంత్రణకు కారణమయ్యాయి. వినియోగదారుల విశ్వాసం పునరుద్ధరించేందుకు ఆర్థిక సంవత్సరం 26 బడ్జెట్‌లో ప్రకటించిన ₹1 లక్ష కోట్ల పన్ను ఉపశమనం, మధ్యతరగతి ఆదాయవర్గాల ఖర్చులను పెంచే అవకాశముంది. దీనివల్ల ప్రయాణం, జీవనశైలి, గృహోపయోగ వస్తువులపై ఖర్చు పెరగనుందని అంచనా. ఈ మొత్తం వృద్ధి దశకు ప్రభుత్వ పెట్టుబడులు, వినియోగ మద్దతు, ప్రైవేట్ క్యాపెక్స్ కలసి దోహదపడతాయని పిఎల్ క్యాపిటల్ విశ్లేషిస్తోంది.

ఆర్థిక సంవత్సరం 26 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ₹1 లక్ష కోట్ల ఆదాయపు పన్ను ఉపశమనం ₹8-24 లక్షల మధ్య వార్షిక ఆదాయం కలిగిన 5.65 కోట్లకు పైగా మధ్య తరగతి పన్ను చెల్లింపుదారుల ఆదాయాన్ని పెంచుతుందని పిఎల్ క్యాపిటల్ విశ్లేషిస్తోంది. 26లో అదనంగా ₹3.3 లక్షల కోట్ల వినియోగ వ్యయం పెరగవచ్చు.

## ఎన్ఐఆర్ఎం, సిబీ మైనింగ్ మధ్య ఎంఓయూ

హైదరాబాద్,: మైనింగ్, మౌలిక సదుపాయాల రంగంలో కంట్రోల్డ్ బ్లాస్టింగ్ టెక్నాలజీని ఉపయోగించేందుకు ఓ ముందడుగు పడింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన గనుల మంత్రిత్వశాఖ కింద పనిచేసే స్వతంత్ర పరిశోధన సంస్థ అయిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఎన్ఐఆర్ఎం), సిబీ మైనింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి దేశవ్యాప్తంగా ప్రాజెక్టులలో సహకరించుకోవడానికి ఒక ఎంఓయూ కుదుర్చుకున్నాయి.

ఈ ఎంఓయూ మీద సిబీ సంస్థ వ్యవస్థాపకుడు, ఎండీ సిబీ లూకోస్, ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ (అదనపు ఛార్జి) డాక్టర్ శ్రీపాద్ ఆర్ నాయక్ బుధవారం సంతకాలు చేశారు. ఈ రెండు సంస్థలకు ఉన్న సాంకేతిక నైపుణ్యంతో దేశవ్యాప్తంగా కీలకమైన ప్రాజెక్టులలో సురక్షితంగా, కచ్చితంగా, సరికొత్త సృజనాత్మక పద్ధతుల్లో బ్లాస్టింగ్ పరిష్కారాలకు దారి చూపుతాయి. ఈ




వనరులను సమర్థంగా వెలికితీయడానికి అత్యాధునిక బ్లాస్టింగ్ పద్ధతులు ఉపయోగపడతాయి. ఈ పనుల కోసం కోల్ ఇండియా లిమిటెడ్ వారి పలు అనుబంధ సంస్థలతో సిబీ మైనింగ్ ఇప్పటికే చర్చిస్తోంది" అని చెప్పారు. ఎన్ఐఆర్ఎం డైరెక్టర్ డాక్టర్ శ్రీపాద్ ఆర్.నాయక్ మాట్లాడుతూ, " కంట్రోల్డ్ బ్లాస్టింగ్‌లో సిబీ మైనింగ్ అగ్రగామి. ల్యాబ్ పరీక్షలు, పరిశోధన, రాక్ మెకానిక్స్, రాక్ ఇంజినీరింగ్ రంగాల్లోని ప్రతి విషయంలో వచ్చే సంక్లిష్ట సమస్యలను ఎదు-ర్కోవడంలో తగిన సాంకేతిక నైపుణ్యం ఎన్ఐఆర్ఎంకు ఉంది. ఈ రెండు సంస్థల అనుబంధంతో క్షేత్రస్థాయిలో వచ్చే అత్యంత సంక్లిష్టమైన సమస్యలను కూడా ఎదుర్కొనేందుకు అత్యుత్తమ బృందాలను సిద్ధం చేయగలం " అని తెలిపారు.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లా పెద్దకోటలో మెసర్స్ అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థ వారి 500 మెగావాట్ల చిత్రావతి పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులో ఈ రెండు సంస్థలు కలిసి పనిచేస్తున్నాయి. ఇంతకుముందు రాజస్థాన్‌లోని రావత్‌భాటాలో ఎన్‌పీసీఐఎల్ వారి అణు విద్యుత్ ప్లాంటు పనులకు రెండూ సహకరించుకున్నాయి.

భారతీయ మైనింగ్, మౌలిక సదుపాయాల రంగంలో ఉత్పాదకత, భద్రత, సుస్థిరతలను పెంచడంలో ఈ అనుబంధం గణనీయమైన పాత్ర పోషిస్తుందని సిబీ మైనింగ్, ఎన్ఐఆర్ఎం రెండూ నమ్ముతున్నాయి. జాతీయాభివృద్ధి లక్ష్యాలకు ఈ భాగస్వామ్యం గణనీయమైన సేవలు అందిస్తుంది.

## కొత్త శ్రేణితో 'సిగ్' రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్




గురుగ్రామ్ : యూనివర్సల్ మ్యూజిక్ గ్రూప్ తో కలిసి బ్రాండ్ యొక్క ఫ్లాగ్ షిప్ మ్యూజిక్ ఐసపిన రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్, రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఒరిజినల్స్ కింద కొత్త శ్రేణితో మళ్లీ వస్తోంది-ఇది మెలోడీ మరియు హిప్ - హాప్ ను కలిపే ఒక ప్రత్యేకమైన రూపం. పెహలే జైసీ బాత్ నహీ, హుడీ, మొహబ్బత్, మరియు ఇంతిహాన్ వంటి ట్రాక్స్ విజయవంతమైన తరువాత, ప్లాట్ ఫాం ఇప్పుడు ఈ సీజన్ లో తమ మొదటి ఒరిజినల్ సిగ్ - ను విడుదల చేసింది- నిఖిత గాంధీ మరియు డైనో జేమ్స్ నటించిన శక్తివంతమైన సహకారం.

ఈ సహకారం గురించినిఖిత గాంధీ మాట్లాడుతూ, , "డైనో సిగ్ పై పని చేయడం ఉత్తేజభరితమైన అనుభవం - మీ సౌకర్యవంతమైన జోన్ మరియు అనుభవం నుండి బయటకు అడుగు పెట్టడం ఎల్లప్పుడూ పునరుత్తేజం కలిగిస్తుంది. కళాకారులు వాస్తవంగా తమను తాము వ్యక్తం చేసుకునే స్వేచ్ఛను రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ఇవ్వడం నాకు ఎంతో నచ్చింది- ఫిల్టర్స్ ఉండవు, కేవలం ఒక స్వచ్ఛమైన సౌండ్ మరియు కథ చెప్పడం. సాహసోపేతమైన, కొత్త మరియు పూర్తిగా మీ సొంతమైన దాని గురించి సృష్టించడానికి ఇది పరిపూర్ణమైన చోటు." అన్నారు.

డైనో జేమ్స్ మాట్లాడుతూ, , "మనం సాధించాలని కోరుకున్న ప్రతిది ఈ ట్రాక్ కలిగి ఉంది. ఇది సాహసవంతమైనది, ప్రామాణికమైనది మరియు అనుకూలమైన నిజాయితీ గలది. నిఖితతో పని చేయడం పూర్తి కూర్పును పెంచింది, పాట ఉత్సాహాన్ని పరిపూర్ణంగా ప్రశంశించే తాజా కోణాలను తెచ్చింది. ఇదే కళాకారుల కోసం రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ ను అలాంటి ఆకర్షణీయమైన ప్లాట్ ఫాంగా చేసింది. ఇది సృజనాత్మకమైన హద్దులను అధిగమించి కొత్త అంశాలను అన్వేషించడానికి మమ్మల్ని ప్రోత్సహించింది." అన్నారు

## టాఫే జెఫార్మ్ తో ఇక్రిశాట్ భాగస్వామ్యం




హైదరాబాద్: ప్రపంచంలో అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారులలో ఒకటి, భారతదేశంలో రెండవ అతిపెద్ద ట్రాక్టర్ తయారీ సంస్థగా ఉన్నట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్మెంట్ లిమిటెడ్ (టఫె), 2025 జూలై 11న హైదరాబాదులోని పటాంచెరులో ఐసీఆర్ఐ ఎస్టీ క్యాంపస్‌లో కొత్త అడాప్టివ్ అగ్రికల్చర్ రీసెర్చ్ %ఒ% ఎక్స్టెన్షన్ సెంటర్‌ను స్థాపించేందుకు ముందడుగు వేసింది. దీనికోసం ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది సెమీ-అరిడ్ ట్రాపిక్స్ (ఐసీఆర్ఐ ఎస్ఏటీ)తో కలిసి అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది.రైతులకు శిక్షణ మరియు పరిశోధన ఆధారిత పరిష్కారాల ద్వారా సాధికారత కల్పించాలనే లక్ష్యంతో, ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్మెంట్ లిమిటెడ్ (టాఫే) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత చొరవగా 1964లో జెఫార్మ్‌ను ప్రారంభించింది. 2016లో భవానిమండిలో విస్తరించిన ఈ కార్యక్రమం, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాల ద్వారా మరింత బలపడింది. టాఫే, 2019లో తెలంగాణలోని పీజేటీఎస్ఏయూ తో కలిసి 'జెఫార్మ్ అండ్ ప్రొడక్ట్ ట్రైనింగ్ సెంటర్'ను, 2023లో మహారాష్ట్రలోని వీఎన్ఎంకేవీ తో 'జెఫార్మ్ అండ్ మెకనైజేషన్ సెంటర్'ను స్థాపించింది. ఈ దృష్టిని అంతర్జాతీయ స్థాయికి విస్తరించేందుకు, టాఫే ఇప్పుడు గ్లోబల్ సౌత్ అంతటా వ్యవసాయ అభివృద్ధిని నడిపించేందుకు, ఇక్రిశాట్‌తో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ సౌత్-సౌత్ కోఆపరేషన్ ఇన్ అగ్రికల్చర్ (' క్రింద భాగస్వామ్యం కుదుర్చుకుంది.

## ఎస్.ఎం.సి. స్వాధీనం - హెక్సావేర్ జిసిసి సేవల విస్తరణ

హెక్సావేర్ టెక్నాలజీస్, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు (జిసిసి) స్థాపనలో ప్రముఖ సంస్థ అయిన ఎస్.ఎం.సి స్క్వార్డ్‌ను జూలై 17, 2025న స్వాధీనం చేసుకుంది. ఈ కొనుగోలుతో హెక్సావేర్ తన జిసిసి 2.0 సేవా విభాగాన్ని ప్రారంభించింది. ఈ సేవలు ఖర్చు తగ్గింపు కంటే ముందుకు సాగి, మానవ నిపుణతతో పాటు డిజిటల్ ఏజెంట్ ఆధారిత మోడల్‌ను సమ్మిళితంగా వినియోగించి, దీర్ఘకాలిక వ్యాపార విలువను కల్పించడంపై దృష్టి సారిస్తాయి.

ఎస్.ఎం.సి స్క్వార్డ్ హెచ్.ఆర్., ఫైనాన్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాంకేతిక సలహా వంటి విభాగాల్లో నిరూపిత నైపుణ్యం కలిగి ఉండగా, హెక్సావేర్ తన ఐటీ డెలివరీ సామర్థ్యాలను కలిపి, గ్లోబల్ బ్రాండ్లకు వినూత్న %+జజ% పరిష్కారాలను అందించనుంది. లాటిన్ అమెరికా, యూరప్ వంటి ప్రాంతాల్లో సేవా కేంద్రాలను విస్తరించే ద్వారా సంస్థ స్థిరమైన వృద్ధిని సాధించేందుకు అడుగులు వేస్తోంది.

## పీఎన్‌బీ మెట్‌లైఫ్ దీర్ఘకాల సంపద సృష్టి ఫండ్

పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇండియా కొత్తగా పీఎన్‌బీ మెట్‌లైఫ్ వాల్యూ ఫండ్‌ను లాంచ్ చేసింది. ఇది యూనిట్-లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ (యూలిప్)లో భాగంగా యాక్టివ్‌గా నిర్వహించబడే ఈక్విటీ ఫండ్‌గా పనిచేస్తుంది. దీర్ఘకాల సంపద సృష్టి కోసం, అలాగే జీవిత బీమా కవర్‌తో కూడి, ఈ ఫండ్ వాల్యూ ఇన్వెస్టింగ్ వ్యూహాన్ని అనుసరిస్తుంది. జూలై 15 నుండి 18 వరకు ఈ ఫండ్ సబ్‌స్క్రిప్షన్‌కు తెరవబడింది, మొదటి ఎన్ఎవి ₹10గా నిర్ణయించబడింది.

ఈ ఫండ్ పరిశోధన మరియు డైనమిక్ అలొకేషన్ ద్వారా నిర్వహించబడుతూ, డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంటుంది. ఇందులో శక్తి, ఆర్థిక సేవలు, కమాడిటీస్, ఆటోమె-ుబైల్స్, కెమికల్స్ వంటి కీలక రంగాలపై పెట్టుబడులు ఉంటాయి. పీఎన్‌బీ మెట్‌లైఫ్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సంజయ్ కుమార్ చెప్పినట్లుగా, ఈ ఫండ్ పెట్టుబడిదారులకు మార్కెట్ మార్పుల మధ్య నిలకడైన, దీర్ఘకాలిక రాబడులు అందించేందుకు రూపొందించబడింది.

## డ్రీమ్-క్రోమా భాగస్వామ్యంతో ఆఫ్లైన్ విస్తరణ ప్రారంభం




డ్రీమ్ టెక్నాలజీ, గ్లోబల్ స్మార్ట్ హోమ్ పరికరాల బ్రాండ్, భారతదేశంలో తన ఆఫ్లైన్ ఉనికిని విస్తరించడానికి క్రోమా స్టోర్స్‌తో భాగస్వామ్యం ప్రకటించింది. ఈ భాగస్వామ్యంతో, డ్రీమ్ ఉత్పత్తులు 20కి పైగా మెట్రో, టైర్ 1 మరియు టైర్ 2 నగరాల్లో ఎంపిక చేసిన క్రోమా స్టోర్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు "డ్రీమ్ జోన్"ను సందర్శించి రోబోటిక్ వ్యాక్యూమ్‌లు, స్టిక్ వ్యాక్యూమ్‌లు, గ్రూమింగ్ పరికరాలు వంటి ఆధునిక ఉత్పత్తులను ప్రత్యక్షంగా పరిశీలించవచ్చు.ఈ ఆఫ్లైన్ ప్రారంభంతో, డ్రీమ్ భారతీయ వినియోగదారులకు నమ్మకమైన, ప్రతిస్పందనాత్మక అనుభవాన్ని అందించడంపై దృష్టి సారిస్తోంది. దీనికి తోడుగా, ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులతో కొనుగోళ్లపై 10% తగ్గింపు, నో కాస్ట్ ఈఎంఐ, మరియు ప్రారంభ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. క్రోమా స్టోర్లలో ఈ ఉనికి వినియోగదారులకు డిజిటల్ కొనుగోలుకు ముందు ప్రత్యక్ష అనుభవం కల్పించి, డ్రీమ్ బ్రాండ్‌కు మరింత విశ్వసనీయతను కలిగించనుంది.డ్రీమ్ ఈ భాగస్వామ్యంతో తన స్మార్ట్ హోమ్ టెక్నాలజీని భారతీయ వినియోగదారులకు మరింత దగ్గర చేస్తోంది. ఇది వారికి మరింత నమ్మకాన్ని కలిగిస్తుంది.కేవలం అమ్మకాలు మాత్రమే కాదు, కొనుగోలు అనంతర సేవల విషయంలో కూడా డ్రీమ్ ముందుంటోంది. టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్, పికప్-డ్రాప్ సదుపాయం, ఆన్-సైట్ ఇన్‌స్టాలేషన్ మరియు 1%-%2 సంవత్సరాల వారంటీలు వంటి సదుపాయాలు వినియోగదారులకు తేలికపాటు రూపొందించబడ్డాయి.

## మరోసారి పాక్ ఆర్మీపై బలూచ్ రెబల్స్ దాడి

**ప్రాణాలు కోల్పోయిన 29 మంది**

**పాకిస్తాన్ సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపై బీఎల్‌ఏ ఎటాక్**

**జనవరి-జూన్ మధ్య మొత్తం 286 దాడులు చేసిన బీఎల్‌ఏ**

**కలాత్ :** బలూచ్ లిబరేషన్ ఆర్మీ(బీఎల్‌ఏ) పాకిస్తాన్ సైన్యాన్ని వదలడంలేదు. అవకాశం చిక్కినప్పుడల్లా పాక్ ఆర్మీ టార్గెట్‌గా దాడులు చేస్తోంది. తాజాగా రెండు రోజుల్లోనే క్వెట్టా, కలాత్‌లలో పాకిస్తాన్ సైన్యంపై దాడి చేసింది. ఇందులో 29 మంది ప్రాణాలు కోల్పోయారు. బలూచిస్తాన్‌లోని కలాత్ ప్రాంతంలోని నిమ్రాగ్ క్రాస్ వద్ద 48 మందికి పైగా పాకిస్తాన్ సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపై బీఎల్‌ఏ దాడి చేసింది. ఈ దాడి పాకిస్తాన్ భద్రతా దళాలపై జరిగిన ప్రధాన దాడుల్లో ఒకటిగా నిలిచింది.

అంతేకాకుండా ఈ దాడిలో గత ఆరు నెలల్లో అత్యధికంగా ప్రాణనష్టం సంభవించింది. మరో దాడిలో బీఎల్‌ఏ క్వెట్టాలోని హజార్‌గంజ్ ప్రాంతంలో ఐఈడీ పేల్చడం ద్వారా మరో ఇద్దరు సైనికులను హతమార్చారు. ఈ విషయాన్ని బీఎల్‌ఏ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ ఏడాది జనవరి-జూన్ మధ్య బీఎల్‌ఏ మొత్తం 286 దాడులను నిర్వహించింది. ఈ దాడులు బలూచిస్తాన్ వ్యాప్తంగా ఉగ్రవాద కార్యకలాపాల పెరుగుతున్న ధోరణిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ఆపరేషన్లలో పేలుళ్లు, తొమ్మిది ప్రత్యేక ఆపరేషన్లు ఉన్నాయి. వీటిలో మూడు ఫిదాయీన్ తరహా ఆత్మాహుతి దాడులు కూడా చేశామని బీఎల్‌ఏ ప్రకటించింది.

బీఎల్‌ఏ మొత్తం చేసిన 697 మంది ఆర్మీ సిబ్బంది చనిపోయారని, 290 మందిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపింది. అనేక మౌలిక సదుపాయాలను, 133 వాహనాలను ధ్వంసం చేయడమే కాకుండా ఒక రైలును హైజాక్ చేశామని, 17 సైనిక స్థావరాలనం దెబ్బతీసినట్టు వెల్లడించింది. కనీసం 45 వ్యూహాత్మక ప్రదేశాలను పాకిస్తాన్ నియంత్రణ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు బీఎల్‌ఏ స్పష్టం చేసింది. ఇంకా బలూచిస్తాన్‌లో పాకిస్తాన్ కార్యకలాపాల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకు సరఫరా మార్గాలు, కమ్యూనికేషన్, సైనిక లాజిస్టిక్‌లకు అంతరాయం కలిగించడంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నామని బీఎల్‌ఏ ప్రకటించుకుంది.



# నేడు బీహార్ - పశ్చిమ బెంగాల్‌లో ప్రధాని పర్యటన

- బీహార్ ని మోతిహారిలో రూ.7,200 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం
- దర్భంగాలో కొత్త సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిపిఐ) సౌకర్యం
- పాట్నాలో ఎస్‌టిపిఐ అత్యాధునిక ఇంక్యుబేషన్ ఫెసిలిటీని ప్రారంభించనున్న ప్రధానమంత్రి
- నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను ప్రధానమంత్రి జెండా ఊపి జాతికి అంకితం
- పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో రూ.5000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టుల ఆరంభం
- వీటిలో చమురు మరియు గ్యాస్, విద్యుత్, రోడ్డు మరియు రైలు ప్రాజెక్టులు ఉన్నాయి

న్యూఢిల్లీః ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 18న బీహార్ మరియు పశ్చిమ బెంగాల్‌ను సందర్శిస్తారు. ఉదయం 11:30 గంటల ప్రాంతంలో బీహార్‌లోని మోతిహారిలో రూ. 7,200 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు జాతికి అంకితం చేస్తారు. ఆయన ఒక ప్రజా కార్యక్రమంలో కూడా ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఆయన పశ్చిమ బెంగాల్‌ను సందర్శించి, మధ్యాహ్నం 3 గంటలకు దుర్గాపూర్‌లో రూ. 5000 కోట్లకు పైగా విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు జాతికి అంకితం చేస్తారు. ఈ సందర్భంగా ఆయన సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**బీహార్‌లో**

రైలు, రోడ్డు, గ్రామీణాభివృద్ధి, మత్స్య, ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక రంగాలకు సంబంధించిన దేశ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు అంకితం చేస్తారు. కనెక్టివిటీ మరియు మౌలిక సదుపాయాలను పెంచాలనే తన నిబద్ధతకు అనుగుణంగా, ప్రధానమంత్రి బహుళ రైలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. ఈ విభాగంలో సమర్థవంతమైన రైలు కార్యకలాపాలకు వీలు కల్పించే సమస్తిపూర్-బచ్‌వారా రైలు మార్గం మధ్య ఆటోమేటిక్ సిగ్నలింగ్ ఇందులో ఉంది. దర్భాంగా-సమస్తిపూర్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌లో భాగంగా రూ. 580 కోట్లకు పైగా విలువైన దర్భాంగా-తల్వారా మరియు సమస్తిపూర్-రాంభద్రపూర్ రైలు మార్గాన్ని రెట్టింపు చేయడం వల్ల రైలు కార్యకలాపాల సామర్థ్యం పెరుగుతుంది మరియు జాప్యాలు తగ్గుతాయి.

ప్రధానమంత్రి బహుళ రైలు ప్రాజెక్టులకు కూడా పునాది వేస్తారు. పాటలీపుత్రలో వందే భారత్ రైళ్ల నిర్వహణకు మౌలిక సదుపాయాల అభివృద్ధి రైలు ప్రాజెక్టులలో ఉన్నాయి. ఉత్తర బీహార్ మరియు దేశంలోని మిగిలిన ప్రాంతాల మధ్య కనెక్టివిటీని బలోపేతం చేయడానికి దాదాపు రూ.4,080 కోట్ల విలువైన దర్భాంగా-నార్కటియాగంజ్ రైలు లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్ తో పాటు ప్రధానమంత్రి జాతీయ రహదారి -319లోని 4-లేన్ల పరారియా నుండి మోహానియా సెక్షన్‌ను ప్రారంభిస్తారు, దీని విలువ రూ.820 కోట్లకు పైగా ఉంటుంది, సర్వాన్ నుండి చకై వరకు పాదచారుల భుజంతో కూడిన 2-లేన్, ఇది వస్తువులు మరియు ప్రజల కదలికను సులభతరం చేస్తుంది మరియు బీహార్ మరియు జాంండ్ మధ్య కీలక లింక్‌గా పనిచేస్తుంది.



దర్భంగాలో న్యూ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా సౌకర్యాన్ని స్టార్టప్‌లను ప్రోత్సహించడానికి పాట్నాలో ఎస్‌టి పిఐ అత్యాధునిక ఇంక్యుబేషన్ సౌకర్యాన్ని ప్రధాన ంం త్రి ప్రారంభిస్తారు. ఈ సౌకర్యాలు ఐటి సాఫ్ట్‌వేర్ మరియు సేవా ఎగుమతులను పెంచడంలో సహాయ పడతాయి. ఇది వర్ధమాన వ్యవస్థాపకుల కోసం టెక్ స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను పెంపొందిస్తుంది, ఆవిష్కరణ, ఐపిఆర్ మరియు ఉత్పత్తి అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది.

బీహార్‌లో మత్స్య మరియు ఆక్వాకల్చర్ రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ప్రధాన అడుగులో, ప్రధానమంత్రి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద మంజూరు చేయబడిన మత్స్య అభివృద్ధి ప్రాజెక్టుల శ్రేణిని ప్రారంభిస్తారు . ఆక్వాకల్చర్ ప్రాజెక్టులు ఉపాధి అవకాశాలను సృష్టించడంలో, చేపల ఉత్పత్తిని పెంచడంలో, వ్యవస్థాపకతను ప్రోత్సహించడంలో మరియు బీహార్ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడంలో సహాయపడతాయి.

భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రైల్వే నెట్‌వర్క్ అనే తన దార్శనికతకు అనుగుణంగా, ప్రధానమంత్రి రాజేంద్ర నగర్ టెర్మినల్ (పాట్నా) నుండి న్యూఢిల్లీ, బాపుధామ్ మోతిహారి నుండి ఢిల్లీ (ఆనంద్ విహార్ టెర్మినల్), దర్భంగా నుండి లక్నో (గోమతి నగర్) మరియు మాల్డా టౌన్ నుండి లక్నో (గోమతి నగర్) మధ్య భాగల్పూర్ ద్వారా నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభిస్తారు.

**పశ్చిమ బెంగాల్‌లో**

చమురు మరియు గ్యాస్, విద్యుత్, రోడ్డు మరియు రైలు రంగాలకు సంబంధించిన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవం మరియు జాతికి అంకితం చేస్తారు. బంకురా మరియు పురులియా జిల్లాలో దాదాపు రూ. 1,950 కోట్ల విలువైన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు.

ప్రధానమంత్రి ప్రతిష్టాత్మక జగదీష్‌పూర్-హాల్దియా మరియు ప్రధాన మంత్రి ఉర్జా గంగా ప్రాజెక్ట్‌లో భాగంగా వేసిన దుర్గాపూర్-హాల్దియా సహజ వాయువు పైప్‌లైన్ యొక్క దుర్గాపూర్ నుండి కోల్‌కతా విభాగం (132 కి.మీ)ను కూడా ప్రధానమంత్రి జాతికి అంకితం చేస్తారు. రూ. 1,190 కోట్ల విలువైన దుర్గాపూర్ నుండి కోల్‌కతా విభాగం పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్, హుగ్లీ మరియు నాడియా జిల్లాల గుండా వెళుతోంది రూ. 1,457 కోట్ల విలువైన దుర్గాపూర్ స్టీల్ థర్మల్ పవర్ స్టేషన్ మరియు రఘునాథ్‌పూర్ థర్మల్ పవర్ స్టేషన్ యొక్క రూ. 1,457 కోట్ల విలువైన కాలుష్య నియంత్రణ వ్యవస్థ-ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ని కూడా దేశానికి అంకితం చేస్తారు.

ఈ ప్రాంతంలో రైలు మౌలిక సదుపాయాలను పెంచుతూ, ప్రధానమంత్రి రూ. 390 కోట్ల విలువైన పురులియాలోని పురులియా - కోట్షిల రైలు మార్గాన్ని (36 కి.మీ) రెట్టింపు చేయడాన్ని కూడా దేశానికి అంకితం చేస్తారు.

పశ్చిమ బర్ధమాన్‌లోని తోప్సి మరియు పాండబేశ్వర్‌లలో రూ. 380 కోట్లకు పైగా విలువైన సేతు భారతం కార్యక్రమం కింద నిర్మించిన రెండు రోడ్ ఓవర్ బ్రిడ్జిలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. ఇది కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది మరియు రైల్వే లెవల్ క్రాసింగ్‌లలో ప్రమాదాలను నివారించడంలో కూడా సహాయపడుతుంది.

# దాయాది దేశానికి అమెరికా అధ్యక్షుడు

**సెప్టెంబర్‌లో పాక్‌లో పర్యటించనున్న ట్రంప్!**



**వాషింగ్టన్ :** పాకిస్థాన్‌తో అమెరికా సంబంధాలు బలపడుతున్నట్లుగా కనిపిస్తోంది. ఇటీవల పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అమెరికాలో పర్యటించాడు. వైట్‌హౌస్‌లో అసిమ్ మునీర్‌కు ట్రంప్ ప్రత్యేక విందు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి అసిమ్ మునీర్ ప్రమోట్ చేశారు. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని ఆపినందుకు ట్రంప్‌కు మద్దతు ఇస్తున్నట్లు అసిమ్ మునీర్ పేర్కొన్నారు.

రెండు దేశాల మధ్య సంబంధాలు బలపడుతున్నట్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగానే సెప్టెంబర్‌లో ట్రంప్ పాకిస్థాన్‌లో పర్యటించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు రాయిటర్స్, రెండు స్థానిక టెలివిజన్ వార్తా ఛానెళ్లు ప్రసారం చేశాయి. పాకిస్థాన్‌కు చెందిన సమా టీవీ ప్రకారం.. దక్షిణాసియా పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 18న పాకిస్థాన్‌లో ట్రంప్ పర్యటించనున్నట్లు కథనాన్ని ప్రసారం చేసింది.

ఇక దక్షిణాసియా పర్యటనలో భాగంగా సెప్టెంబర్ 18న ట్రంప్ ఇస్లామాబాద్‌లో పర్యటించిన తర్వాత భారత్‌లో పర్యటించే అవకాశం ఉందని రాయిటర్స్‌ను ఉద్దేశించి పాకిస్థాన్ ఛానల్స్ తెలిపాయి. ఇదే నిజమైతే దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అమెరికా అధ్యక్షుడు పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి అవుతుంది. 2006లో జార్జ్ డబ్ల్యూ.బుష్ పాకిస్థాన్‌లో పర్యటించారు. ఆయన తర్వాత ట్రంప్ గనుక పాకిస్థాన్‌లో పర్యటిస్తే మాత్రం ఇదే మొదటి సారి అవుతుంది. ఇదిలా ఉంటే ట్రంప్ పర్యటన గురించి అధికారికంగా తనకు తెలియదని పాకిస్థాన్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి రాయిటర్స్‌తో పేర్కొన్నారు.

ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరిగింది. ఈ దాడిని ప్రపంచ దేశాలు ఖండించాయి. అనంతరం భారత్ ప్రతీకారంగా పాకిస్థాన్‌పై మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అనంతరం ట్రంప్.. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని ప్రకటించారు. తన వల్లే ఇరు దేశాల మధ్య యుద్ధం ఆగిందని వెల్లడించారు. దీన్ని భారత్ ఖండించింది. ఇప్పుడు ట్రంప్ పాకిస్థాన్‌లో పర్యటించడం ఆసక్తి రేపుతోంది.

# ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాపై చార్జిషీట్

**న్యూఢిల్లీః** మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రాసిక్యూషన్ ఫిర్యాదు (చార్జిషీట్) దాఖలు చేసింది. 56 ఏళ్ల రాబర్ట్ వాద్రాపై ఒక క్రిమినల్ కేసులో ఒక దర్యాప్తు సంస్థ ప్రాసిక్యూషన్ ఫిర్యాదు చేయడం ఇదే తొలిసారి. హర్యానాలోని మనేసర్-షికోపూర్ (ప్రస్తుతం సెక్టార్ 83)లో వివాదాస్పద భూ దందా కేసుకు సంబంధించిన ఈ చార్జిషీట్ లో పలువురు వ్యక్తులు, సంస్థల పేర్లు కూడా ఉన్నాయి.

**స్కైలైట్ హాస్పిటాలిటీ సంస్థపై కూడా..**

మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల కింద రాబర్ట్ వాద్రాతో పాటు మరికొందరిపై స్థానిక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ వార్తా సంస్థ తెలిపింది. రాబర్ట్ వాద్రా, ఆయన కంపెనీ స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన రూ. 37.6 కోట్ల విలువైన 43 ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. ఈ కేసులో ఏప్రిల్ 8న వాద్రాకు ఈడీ తొలిసారి సమన్లు జారీ చేసింది. అయితే, ఆ సమయంలో విచారణకు హాజరు కాలేనని పేర్కొంటూ మరో తేదీని కోరారు. ఏప్రిల్ 15న వాద్రా విచారణకు హాజరయ్యారు.

**రాజకీయ కక్ష సాధింపు**

తనను, తన బావమరిది, కాంగ్రెస్ నేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అణగదొక్కేందుకు ఉద్దేశించిన రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఈ చర్య తీసుకున్నట్లు వాద్రా ఆరోపించారు. ఇది 'పొలిటికల్ కక్ష సాధింపు' అన్నారు. హర్యానా కేడర్ ఐఏఎస్ అధికారి అశోక్ ఖేమ్కా



2012 అక్టోబర్లో ఆస్తి బదలాయింపు ప్రక్రియ అయిన మ్యుటేషన్ ను రద్దు చేయడంతో ఈ కేసు వెలుగులోకి వచ్చింది. 57 సార్లు బదిలీ అయిన ఐఏఎస్ అధికారి ఖేమ్కా 34 ఏళ్ల కెరీర్ తర్వాత 2026 ఏప్రిల్ 30న పదవీ విరమణ చేయనున్నారు.

## వ్లాదిమిర్ జెలెన్స్కీ కీలక నిర్ణయం..

**ఉక్రెయిన్‌కు తొలి మహిళా ప్రధానమంత్రిగా స్విరిడెన్‌కో నియామకం..!**

**ఉక్రెయిన్ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ దేశ రాజకీయాల్లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఆర్థిక మంత్రిగా ఉన్న యూలియా స్విరిడెన్‌కోను ఉక్రెయిన్ కొత్త ప్రధానమంత్రిగా గురువారంన నియమించారు. 2022లో రష్యాతో జరిగిన యుద్ధం తర్వాత ఈ పదవిలోకి వచ్చిన తొలి వ్యక్తిగా ఆమె చరిత్ర సృష్టించారు. ఈ నియామకం ఉక్రెయిన్ ప్రభుత్వంలోని కీలక మార్పులలో ఓ భాగం. యుద్ధంతో అలసిపోయిన దేశ ప్రజల్లో నూతన ఉత్సాహం నింపేందుకు, స్థానికంగా ఆయుధ ఉత్పత్తిని పెంచేందుకు, ఇంకా క్యాబినెట్ మారుస్తునట్లు జెలెన్స్కీ ప్రకటించారు. అయితే దేశీయంగా ఈ మార్పులు పెద్దగా కొత్త దిశగా మారాయని భావించబడటం లేదు. ఎందుకంటే, అధ్యక్షుడు జెలెన్స్కీ ఇప్పటికీ యుద్ధంలో తన నమ్మకాన్ని నిలబెట్టుకున్న వ్యక్తులను మాత్రమే బాధ్యతలకు నియమిస్తున్నారు. ఇప్పటి వరకూ ప్రధానమంత్రిగా ఉన్న డెనిస్ ష్మైహాల్ తన రాజీనామాను మంగళవారం ప్రకటించారు. ఆయన ఉక్రెయిన్ చరిత్రలోనే అత్యధిక కాలం పాటు పదవిలో ఉన్న ప్రధానమంత్రిగా గుర్తింపు పొందారు. 2020 మార్చి 4న పదవిలోకి వచ్చారు. ఇప్పుడు ఆయన్ను రక్షణ మంత్రిగా నియమించనున్నారు. దీని ద్వారా ఆయన పూర్తిగా పాలన నుండి తప్పుకోకుండా, యుద్ధం నేపథ్యంలో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతను చేపడుతున్నారు. స్విరిడెన్‌కో గతంలో అమెరికా, ఉక్రెయిన్ మధ్య ఖనిజ ఒప్పందం సమయంలో



కీలకంగా వ్యవహరించారు. అమెరికా ప్రతినిధులతో మాట్లాడి ఉక్రెయిన్‌కు అనుకూలమైన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయించారు. ఆమె పశ్చిమ దేశాలతో అధికస్థాయి చర్చల్లో ఉక్రెయిన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఆర్థిక పునరుద్ధరణ, రక్షణ సహకారం, పునర్నిర్మాణం అంశాల్లో కీలకంగా నిలిచారు. ఆమెను పార్లమెంట్ సభ్యులు, ప్రభుత్వ సహచరులు ప్రమాణబద్ధత, కృషి, అధ్యక్ష పట్ల నిబద్ధత ఉన్న నాయకురాలిగా అభివర్ణించారు. జెలెన్స్కీ ఇటీవల స్విరిడెన్‌కో, ఇంకా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ మంత్రితో కలిసి తీసిన ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# బీజేపీ 'ఎన్నికల చోర్' బ్రాంచ్‌గా ఈసీ

**ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ఓటర్ జాబితాతో ఓట్ల దొంగతనం**

**విపక్షాలకు చెందిన ఓట్లు తొలగింపుకు బరితెగింపు-విరుచుకు పడ్డ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**



**న్యూఢిల్లీ :** కేంద ఎన్నికల సంఘంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఎన్నికల సంఘం బీజేపీకి పక్షపాతంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. బిహార్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరిట ఓట్లను తొలగిస్తున్నట్లు ఆరోపించారు. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈసీ ఎలక్షన్ కమిషన్లా కాకుండా పూర్తిగా బీజేపీ ఎలక్షన్ చోరీ బ్రాంచ్గా మారిపోయిందని విమర్శించారు. అజిత్ అంజుమ్ అనే యూట్యూబర్ బిహార్ ఓటర్ జాబితాపై నిర్వహిస్తున్న సిరీస్ను పోస్ట్ చేశారు. ఓటర్లకు సంబంధించిన వివరాలు తెలుసుకోకుండానే సంతకం చేసి జాబితా నుంచి తొలగిస్తున్న అధికారుల దృశ్యాలను అందులో షేర్ చేశారు.

**6.85శాతం మాత్రమే బ్యాలెన్స్- ఈసీ వెల్లడి**

కాగా కేవలం 6.85శాతం ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాలను నింపేవారు మిగిలి ఉన్నారని ఎన్నికల సంఘం బుధవారం వెల్లడించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేసి, ఎన్యూమరేషన్ పత్రాలను ఎన్నికల సంఘానికి సమర్పించేందుకు ఇంకా 9 రోజుల సమయం ఉందని చెప్పింది. బిహార్‌లోని మొత్తం 7.89 కోట్ల మంది ఓటర్లలో 6.99 కోట్లకు పైగా ఓటర్లు పత్రాలను సమర్పించినట్లు వెల్లడించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ 9 రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో ఈ ప్రకటన విడుదల చేసింది. ఇప్పటి వరకు 88.65 శాతం ఓటర్ల వివరాలను సేకరించినట్లు చెప్పింది. వీరితోపాటు మొత్తం ఓటర్లలో 1.59 శాతం మంది ఓటర్లు మృతి చెందగా, 2.2 శాతం మంది రాష్ట్రం నుంచి శాశ్వతంగా వెళ్లిపోయినట్లుగా గుర్తించింది. మరో 0.73 శాతం మందికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నట్లు ఈసీ తెలిపింది. ఒకవేళ తాత్కాలికంగా రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన వారుంటే, పేపర్‌లో వచ్చిన ప్రకటనల ఆధారంగా నేరుగా పత్రాలను ఎన్నికల సంఘానికి సమర్పించి ఓటరు జాబితాలో చేరవచ్చని తెలిపింది. ముసాయిదా ఓటర్ జాబితాను 2025 ఆగస్టు 1న ప్రకటిస్తామని వెల్లడించింది. ఈ ప్రక్రియలో పాల్గొన్న ఓటర్లకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ధన్యావాదాలు తెలిపారు.

**ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయ తీవ్ర దుమారం**

అయితే, బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం (ఈసీ) ప్రారంభించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ వ్యవహారం ఇప్పటికే సుప్రీం కోర్టుకు చేరింది. కానీ, 22 సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ ప్రత్యేక సవరణ ద్వారా అనర్హుల ఓటర్లను తొలగిస్తామని ఈసీ చెబుతోంది. నకిలీ ఎంట్రీలను తొలగించి చట్టం ప్రకారం ఓటు వేయడానికి అర్హులైన వారిని చేర్చుతామని ఈసీ ఇప్పటికే వాదించింది. మరోవైపు బిహార్ తరహాలోనే వచ్చే నెల నుంచి దేశవ్యాప్తంగా ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించేందుకు ఈసీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. విదేశీ అక్రమ వలసదారులను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు ఎస్ఐఆర్‌ను నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు చెప్పారు.

# బంగ్లాదేశ్‌లో పాక్ తాలిబన్ల నియామకాలు..!



**ఢాకా :** పాకిస్థాన్‌లో ఉగ్రదాడులకు పాల్పడుతున్న తెహ్రీకే ఈ తాలిబన్ పాకిస్థాన్ ఇప్పుడు తన కార్యకలాపాలను బంగ్లాదేశ్‌కు విస్తరించింది. ఈ విషయం భారత్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. మరోవైపు ఢాకా పాలకులు మాత్రం ఈ విషయాన్ని ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఇటీవల కాలంలో ఇద్దరు బంగ్లాదేశీలు పాక్ మీదుగా అఫ్గానిస్థాన్‌కు చేరుకొన్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. వీరిలో ఒకరు వజీరిస్థాన్‌లో పాక్ సైన్యంతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడు. మరోవైపు అదే సమయంలో మిలిటెంట్ నెట్‌వర్క్‌లతో సంబంధాలున్న 36 మంది బంగ్లాదేశీయులను మలేసియాలో అరెస్టు చేశారు.

హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత స్థానిక జిహాదీ గ్రూపులు బలపడుతున్న వేళ.. టీటీపీ ఇక్కడ చేరింది. జులైలో.. బంగ్లాదేశ్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ షమిన్ మహఫుజ్, ఎండీ ఫైసల్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసింది. వీరికి టీటీపీతో సంబంధాలున్నాయని డెయిలీ స్టార్ పత్రిక పేర్కొంది. ఇప్పటి వరకు కనీసం 8 మంది బంగ్లాదేశ్ వాసులు టీటీపీలో చురుగ్గా ఉన్నట్లు ఆ దేశ ఇంటెలిజెన్స్ గణాంకాలు చెబుతున్నాయి. గతంలో కూడా బంగ్లాదేశ్ వాసులు విదేశీ ఉగ్రసంస్థలతో సంబంధాలు పెట్టుకొన్నారు. 2016లో ఢాకాలో జరిగిన పేలుడులో 22 మంది చనిపోయారు.

**అతడి చరిత్ర మొత్తం నేరమయం**

జులై 14వ తేదీన బంగ్లా యాంటీ టెర్రర్ యూనిట్ షమాని మహఫుజ్‌ను నారాయణ్ గంజ్‌లో అరెస్టు చేసింది. అతడికి టీటీపీతో సంబంధాలు ఉన్నట్లుపేర్కొంది. గతంలో అతడు జమాత్‌ఉల్ ముజాహిద్దీన్ బంగ్లాదేశ్‌లో వ్యవస్థాపకుడు. ఆ తర్వాత జమాత్ ఉల్ అన్సారీ ఫిల్ హిందల్ షరాకియా అనే సంస్థను స్థాపించాడు. 2014లో ఉగ్ర నియామకాలు చేపట్టినందుకు, 2023లో పేలుడు పదార్థాలు ఉన్నందుకు అతడిని అరెస్టు చేశారు.

అతడిని 2024 అక్టోబర్‌లో బెయిల్‌పై విడుదల చేశారు. అతడికి కుకీ-చాన్ నేషనల్ ఫ్రంట్ నేత నాథన్ బోమ్‌తో సంబంధాలున్నాయి. దీనికి చిట్టగాంగ్ హిల్ ప్రాంతంలో ట్రైనింగ్ క్యాంప్‌లు ఉన్నాయి. ఇక తాజాగా అరెస్టు అయిన ఎండీ ఫైసల్ అఫ్గానిస్థాన్‌కు వెళ్లి వచ్చాడు. ఇతడితోపాటు అహ్మద్ జుబైర్ అనే వ్యక్తి ఉన్నా.. అతడు పాక్ ఆర్మీ వజీరిస్థాన్‌లో చేపట్టిన ఆపరేషన్‌లో చనిపోయాడు. వీరిని అఫ్గానిస్థాన్‌లోని ఏరోనాటికల్ ఇంజినీర్ ఇమ్రాన్ హైదర్ టీటీపీలో చేర్చుకొన్నాడు. బంగ్లాదేశ్ నుంచి వచ్చేవారిని జిహాద్‌కు సిద్ధం చేయడంలో అతడిదే కీలక పాత్ర.

# నేరాలకు పాల్పడితే కఠిన ఆంక్షలు

**విదేశీయులకు అమెరికా ఎంబసీ వార్నింగ్**



**వాషింగ్టన్ :** భారత సంతతికి చెందిన ఒక మహిళ అమెరికా స్టోర్‌లో దొంగతనానికి పాల్పడింది. ఏడు గంటల పాటు స్టోర్‌లో తిరిగి రూ.లక్షకు పైగా వస్తువులను దొంగిలించింది. డబ్బులు చెల్లించకుండా బయటకు వెళ్లిపోతుండగా పట్టుబడింది. ఈ నేపథ్యంలో అమెరికా ఎంబసీ.. విదేశీయులకు వార్నింగ్ ఇచ్చింది. యూఎస్ వీసాలకు దరఖాస్తు చేసుకునే వారికి ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం తాజా హెచ్చరికలు జారీ చేసింది. అమెరికాలో నేరాలకు పాల్పడేవారు అమెరికాకు రాకుండా శాశ్వత ఆంక్షలకు గురవుతారని హెచ్చరించింది. అగ్ర రాజ్యంలో భారతీయ మహిళ దొంగతనం చేస్తూ దొరికిపోయిన నేపథ్యంలో అమెరికా ఎంబసీ ఈ హెచ్చరిక జారీ చేసింది. భారతీయ పౌరురాలు ఇల్లినాయిస్ టూరిస్ట్ వీసాపై అమెరికాకు వెళ్లింది. అక్కడ టార్గెట్ రిటైల్ స్టోర్‌కు వెళ్లింది. మామూలుగా అయితే స్టోర్‌లో ఒక గంట.. రెండు గంటల్లో పని పూర్తవుతుంది. కానీ ఇల్లినాయిస్ ఏకంగా ఏడు గంటల పాటు స్టోరీలోనే ఉంది. ట్రాలీలో రూ.లక్షకు పైగా వస్తువులను వేసుకుని బయటకు జారుకుంటోంది. సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమె దానికి బిల్లు చెల్లించింది. అయితే దొంగతనంపై స్టోర్ యాజమాన్యం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగే పోలీసులు కూడా అరెస్ట్‌పై అధికారికంగా ఏం వెల్లడించలేదు. అయితే ఇందుకు సంబంధించిన దృశ్యాలు మాత్రం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలోనే నేరాలకు పాల్పడితే న్యాయపరమైన సమస్యలే కాదు.. దానివల్ల మీ వీసా రద్దయ్యే ప్రమాదం ఉందని అమెరికా ఎంబసీ హెచ్చరించింది. భవిష్యత్తులో అమెరికా వీసాలకు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతారని వార్నింగ్ ఇచ్చింది. శాంతిభద్రతలకు అమెరికా అత్యంత విలువనిస్తుందని విదేశీయులు కూడా అమెరికా చట్టాలను తప్పనిసరిగా పాటించాలని ఎంబసీ కోరింది.



### స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి

## వారిని దర్శించుకున్న కర్ణాటక హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి...

ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారిని గురువారం కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దర్శించుకున్నారు. కాణిపాక వినాయక స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కామేశ్వరరావు కు ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ కార్యనిర్వహణాధికారి పెంచల కిషోర్ స్వామివారి దర్శనం ఏర్పాటు గావించి స్వామి వారి తీర్థప్రసాదాలను, ప్రత్యేక ఆశీర్వాదాలు, స్వామి వారి విశేష వస్త్రాలను అందించారు అలాగే స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. అనంతరం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలయ ప్రాంగణంలోని శ్రీ వీరాంజనేయ స్వామి వారిని కళ్యాణ గణపతిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెంట్ కోదండపాణి, సీ.ఐ శ్రీధర్ నాయుడు, ఐరాల డిటి మహేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మందుల నాణ్యతపై నిఘా పెంచాలి

- తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలని ఆదేశించిన మంత్రి సత్య కుమార్ యాదవ్
- ఈ రెండు విభాగాలకు రెగ్యులర్ హెచ్వోడీలను నియమించాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కల్తీతో కూడిన ఆహార పదార్థాలు, నాణ్యత లోపించిన మందుల సరఫరా పరిణామాల దృష్ట్యా ఈ రెండు విషయాల్లో నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. ఆహార పదార్థాల్లో కల్తీని అరికట్టే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపిఎం) మరియు కల్తీ మందుల సరఫరాను నియంత్రించే డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఎ) విభాగాల్లో వివిధ శ్రేణుల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని మంత్రి సూచించారు.
మంత్రిత్వ శాఖలోని పలు విభాగాల పనితీరును ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు తో గురువారంనాడు వెలగపూడిలోని ఏపి సచివాలయంలో మంత్రి యాదవ్ సమీక్షించారు. కల్తీ ఆహార పదార్థాలు, మందుల సరఫరాకు పాల్పడే వారిలో భయాన్ని కలిగించేలా తరచూ తనిఖీలు చేపట్టడానికి నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని, ఈ దిశగా కార్యాచరణ ప్రణాళికను చేపట్టాలని మంత్రి ఆదేశించారు.
ఎన్ఫోర్స్మెంట్ విషయంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపిఎం, డిసిఏ విభాగాలకు దీర్ఘకాలంగా రెగ్యులర్ విభాగాధిపతులు లేకపోవడంతో ఈ శాఖల పనితీరు ఆశించిన స్థాయిలో లేదని మంత్రి అన్నారు. డిజిపి స్థాయి పోలీసు అధికారి ఆధ్వర్యంలో డిసిఏ పనిచేయాల్సి ఉన్నందున, ఉన్నతాధికారుల కొరత ఉన్న నేపథ్యంలో ఐజిపి స్థాయి అధికారిని డైరెక్టర్ జనరల్ డిసిఏగా నియమించేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఐపిఎంకు డైరెక్టర్ పోస్టు ఇప్పటివరకు మంజూరు కానందున, ఈ విభాగానికి మంజూరై ఖాళీగా ఉన్న కొన్ని స్థానాల్ని సరెండర్ చేసి డైరెక్టర్ పోస్టును సృష్టించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత మెరుగుపరచడానికి వివిధ స్థాయిల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి సమగ్ర నియామక ప్రణాళికను రూపొందించి నియామకాలు చేపట్టాలని మంత్రి సూచించారు.రాష్ట్రంలో హైబ్రిడ్ పద్ధతిలో యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ పథకం, పిపిపి విధానంలో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణ, ప్రతి అసెంబ్లీ



నియోజకవర్గంలో 100 పడకల స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణాలకు సంబంధించి చేపట్టాల్సిన చర్యల్ని శీఘ్రతరం చేయాలని మంత్రి ఆదేశించారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు కృత్రిమ మేధ(ఏఐ) మరియు మెషీన్ లెర్నింగ్ వంటి అత్యాధునిక సాంకేతిక ఆధారంగా డిజిటల్ వైద్య సేవల్ని విస్తృత పరిచేందుకు అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు పటిష్టమైన చర్యల్ని చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సేకరించబడుతున్న సమాచార నాణ్యత, విశ్వసనీయతలను క్షుణ్ణంగా మదింపు చేసి వాటిని పెంచడానికి తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి అన్నారు.




పల్నాడు:రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం నడికుడిలో గురువారం జరిగిన కిసాన్ మేళా మహోత్సవ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయరంగంలో వినియోగించే ఆధునిక పరికరాలతో పాటు ఆధునాతన డ్రోన్లు, సాగు యంత్రాలు, పనిముట్లను మంత్రి పరిశీలించారు. వాటి పనితీరును అధికారులు మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు సంక్షేమానికి చర్యలు చేపట్టామన్నారు. ఇంధన శాఖ మంత్రిగా బాధ్యతలు

# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లమీదే మొదటి సంతకం

- రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం
- ఆధునిక పద్ధతులను అన్నదాతలు అందిపుచ్చుకోవాలి
- వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయరంగం నిర్వీర్యం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

స్వీకరించిన రోజే 45 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేస్తూ తొలి సంతకం చేసినట్లు గుర్తు చేశారు. అనంతరం మరో 25 వేల వ్యవసాయ కనెక్షన్లను మంజూరు చేశామని తెలిపారు. ఒక్కో వ్యవసాయ కనెక్షన్ కు రూ.2.40 లక్షలను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. వ్యవసాయానికి 9 గంటల ఉచిత కరెంట్ ను అందిస్తున్నామన్నారు. కిసాన్ మేళా వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉంటే రైతులు ఆధునిక పద్ధతులను అందిపుచ్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.
పొగాకు కొనుగోళ్లకు కంపెనీలు వెనకడుగు వేసినా....
అత్యధిక దిగుబడితో నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయడానికి కంపెనీలు ముందుకు రాకపోవడంతో పొగాకు కొనుగోళ్లను ప్రభుత్వమే చేస్తోందని మంత్రి గొట్టిపాటి చెప్పారు. పొగాకు రైతుల ఇబ్బందులు సీఎం దృష్టికి తీసుకెళ్లగానే కొనుగోళ్లకు రూ.270 కోట్లు కేటాయించారని స్పష్టం చేశారు. పొగాకుతో పాటు కోకో, మామిడి పంటల రైతులకు అదనపు మద్దతు ధరతో ప్రభుత్వం ఆదుకుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే పంటలను పండించే పద్ధతులు అనుసరించాలని రైతులకు సూచించారు. ఆధునిక వ్యవసాయ పరికరాలు, యంత్రాలు, పనిముట్లు కొనుగోళ్లకు సంబంధించి అందుబాటులో ఉండే సబ్సిడీ రుణాలను రైతులు వినియోగించుకోవాలని ఆయన స్పష్టం చేశారు.
రైతులకు జరిగే మంచిని ఓర్వలేక జగన్ దుష్ప్రచారం...రైతులకు సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి... కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మండిపడ్డారు. మామిడి కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదురైతే కేజీకి రూ.4 మద్దతు ధరను కూటమి ప్రకటించిందన్నారు. మామిడి పంట కొనుగోళ్లు 90 శాతం పూర్తైన తరువాత రోడ్లపైకి వచ్చి జగన్ డ్రామాలాడారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు నమ్మి ఐదేళ్లు అధికారం ఇస్తే.. వ్యవస్థల్ని సర్వనాశనం చేశారని ఆరోపించారు. జగన్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల విష ప్రచారాన్ని నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. కూటమి ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం జరుగుతుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కలెక్టర్ అరుణ్ కుమార్, అధికారులు, స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు తిరుపతి ప్రజలకు అంకితం

### మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ మౌర్య



తిరుపతి బ్యూరో: భారత ప్రభుత్వం ప్రతి ఏటా నగర పాలక సంస్థలకు ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డు "స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు" ను తిరుపతి నగర ప్రజల తరఫున అందుకునే అరుదైన గౌరవం దక్కినందుకు గర్వంగా ఉందని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష ఒక ప్రకటన లో తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయిన నేపథ్యంలో న్యూఢిల్లీలోని విద్యా భవన్ లో భారత రాష్ట్రపతి గారి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య గార్ల తో కలిసి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డా శిరీష అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ తన స్పందన తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని ఈ అవార్డును తిరుపతి నగర ప్రజలకు అంకితం ఇస్తున్నామని తెలిపారు. నాతోటి కార్పొరేటర్లు , కమిషనర్ గారి నాయకత్వంలో అధికారులు సిబ్బంది అవిరాళ కృషి ఫలితమే ఈ అవార్డు అని మేయర్ తెలుపుతూ ఈ ప్రయత్నంలో తిరుపతి నగర ప్రజలు అందించిన సహకారం మరువలేను అన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ఒక సాధారణ కుటుంబం కు చెందిన నేను ఈ రోజు దేశ రాష్ట్రపతి గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇలాంటి అరుదైన గౌరవం పొందగలిగాను అంటే మహిళలకు బలహీన వర్గాల వారు కి రాజకీయాలలో ఇచ్చిన ప్రాధాన్యత మాజీ శాసన సభ్యులు నన్ను మేయర్ గా చేయడంతోనే సాధ్యం అయిందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత.. అలాంటి కృషి మేము చేస్తున్నాం కాబట్టే 2020 - 24 కు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక అయినదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ప్రోత్సాహంతో మరింత పట్టుదలతో తిరుపతి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజల ఆరోగ్యం శ్రీవారి భక్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు రాజకీయాలకు అతీతంగా నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం. 2020 నుంచి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా నేడు ఈ అవార్డుకు తిరుపతి నగరం ఎంపిక కావడం జరిగిందని 24 లో రాష్ట్ర ప్రభుత్వం మారినా రాజకీయ ప్రభావం నగరపాలక సంస్థ మీద పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని నగర పరిశుభ్రతను , అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నామని అదే తరహాలో రాబోవు రోజుల్లో కూడా వివాదాలకు అతీతంగా నగరపాలక సంస్థ ను నడిపి ప్రయత్నం మేయర్ గా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు.. నగర అభివృద్ధికి ఎప్పటి లాగే నగర పాలక సంస్థ కు టిటిడి, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం గారి,ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారి సలహాలు, సహాయం తీసుకుని తిరుపతి నగర అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళతామని ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు.

# జీవీఎంసీకి జాతీయ స్థాయి స్వచ్ఛ పురస్కారం

- సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరిలో జీవీఎంసీకి ప్రథమ స్థానం
- ఢిల్లీలో కేంద్రమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న విశాఖ నగర మేయర్

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : స్వచ్ఛభారత్ మిషన్ 2.0 కార్యక్రమాల్లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2024 గాను జాతీయ స్థాయి స్వచ్ఛ పురస్కారాన్ని జీవీఎంసీ దక్కించుకుందని , ఈ పురస్కారం సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరిలో ప్రథమ స్థానంగా జీవీఎంసీకి అవార్డు దక్కిందని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఢిల్లీ నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన స్వచ్ఛ సర్వేక్షన్ 2024 అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ చేతుల మీదుగా రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ తో కలిసి సఫాయి మిత్ర సురక్షిత షెహర్ క్యాటగిరిలో ప్రథమ స్థానం అవార్డును అందుకున్నారు.
ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024 కు సంబంధించి సఫాయిమిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక క్యాటగిరిలో ప్రథమ స్థానం గా జాతీయ స్థాయి అవార్డు దక్కడం విశాఖ నగరానికి ఎంతో గౌరవం అని, ఈ పురస్కారాన్ని జీవీఎంసీ దక్కించుకోవడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ ఘనత ముఖ్యంగా సఫాయి కార్మికులకు , సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లకు, స్వచ్ఛ విశాఖ అంబాసిడర్లకు, నివాసిత సంక్షేమ సంఘాలకు ,స్వచ్ఛంద సంస్థలకు,జీవీఎంసీ యంత్రాంగ అధికారులకు, ఉద్యోగులకు ఈ గౌరవం దక్కుతుందన్నారు. ఈ అవార్డు సాధనకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అవార్డు సాధనకు కృషిచేసిన జీవీఎంసీ యంత్రాంగం తరపున జీవీఎంసీ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ ,జరుగనున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2025 లో కూడా విశాఖ నగరం ఉత్తమ పరిశుభ్ర నగర ఖ్యాతిని దక్కించుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ కు సూచించడమైనదని మేయర్ తెలిపారు.అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ పరిశుభ్ర నగరాల పోటీలలో విశాఖ నగరం ఎప్పుడు దేశంలోనే పరిశుభ్ర నగర ఖ్యాతిని దక్కించుకుంటుందని ,స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో కూడా జాతీయస్థాయిలో సఫాయి మిత్ర సురక్షిత్ షెహర్ ప్రత్యేక కేటగిరిలో ప్రథమ స్థానం గా జీవీఎంసీ అవార్డును దక్కించుకోవడం ఆనందంగా ఉందని, ఇది ప్రజా సహకారంతో,



జీవీఎంసీ యంత్రాంగ కృషితో, ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఈ పురస్కారం జివిఎంసి దక్కించుకుందని, జాతీయస్థాయి లో ఈ అవార్డు పొందడం ఎంతో సంతోషదాయకమని, అందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కమిషనర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 లో కూడా ఉత్తమ పరిశుభ్ర నగర ఖ్యాతిని జీవీఎంసీ దక్కించుకుంటుందని, అందుకు జీవీఎంసీ యంత్రాంగం సిద్ధంగా ఉందని కమిషనర్ ఈ సందర్భంగా పత్రికా ప్రకటన ద్వారా ఢిల్లీ నుండి తెలిపారు. ఈ అవార్డు స్వీకరణ కార్యక్రమం లో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, ప్రధాన ఇంజనీర్ పల్లమరాజు పాల్గొన్నారు.

## చట్టసభలలో ఓబీసీల రిజర్వేషన్లకు సిఫారసు చేయండి

### రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు డిమాండ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో: జాతీయస్థాయిలో జరుగు జనగణనతో పాటే సమగ్ర కులగణన జరుపుటకు సంబంధించిన విధి విధానాలతో పాటు,చట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల కై కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు తెలియజేశారు. గురువారం ఆయన పలువురు బీసీ నాయకులతో కలిసి, బిజెపి రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సమక్షంలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్ రాజ్ గంగారాం అహిర్ కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. అనాదిగా సామాజిక అన్యాయానికి-ఆర్థిక దోపిడీకి గురైన ఓబీసీల సాధికారితకు పలు డిమాండ్ల అమలుకై కేంద్రానికి సిఫారసు చేయాల్సిందిగా అందులో కోరారు. బీసీ మహిళకు సబ్ కోటానిస్తూ, మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి అమలు చేయాలని కోరారు. ప్రపంచీకరణ- ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రభుత్వ రంగం కంటే ప్రైవేటు రంగమే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న క్రమంలో, ఓబీసీలకు ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లను అమలు జరపాలని కోరారు. ఇంకా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఓబిసి సబ్ ప్లాన్ రూపొందించి,ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారు కోరారు.ఇంకా వారు క్రిమిలేయర్ ఎత్తేయాలని,ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కేటాయించాలని,ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని,మండల సిఫారసులన్నింటినీ సక్రమంగా అమలు పరచాలని కోరారు. ఈ డిమాండ్లన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ఆమోదించి,అమలు జరిపేలా ఒప్పించుటకు తమ పరపతిని వినియోగించాలని శంకరరావు కమిషన్ చైర్మన్ గంగా రామ్ కు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమార క్రాంతి కుమార్, రాష్ట్ర నాయకులు కేసన కోటేశ్వరరావు, విష్ణు, పలువురు బీసీ నాయకులు పాల్గొని చైర్మన్ హంసరాజ్ గంగారామ్ ను ఘనంగా సత్కరించారు.

# మోసం వంచనకు మారుపేరు చంద్రబాబు

- చిలకలూరిపేటలో వైసీపీ బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం
- మాజీ మంత్రి విడుదల రజని ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగిన కార్యక్రమం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: మోసం, వంచనకు మారుపేరు చంద్రబాబునాయుడు అని వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు మోసాలను ఇంటింటికీ వివరించాల్సిన బాధ్యత వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ, రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం చిలకలూరిపేట పట్టణంలోని మాజీ మంత్రి విడదల రజిని నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రాంగణంలో గురువారం నిర్వహించారు. ముందుగా వేదికపై ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ పరిశీలకుడు పూనూరు గౌతంరెడ్డి, పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి విడదల రజిని, వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన వైఎస్ జగన్ మోహన్రెడ్డి పాలనను, నేటి చంద్రబాబు పాలనను బేరీజు వేసి చూసుకొనేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట,నాదెండ్ల, యడ్లపాడు మండలాల పార్టీ అధ్యక్షులు దేవినేని శంకరరావు, మంగు ఏడుకొండలు, వడ్డేపల్లి నరసింహరావు, జిల్లా నాయకులు కంజుల వీరారెడ్డి, వలేటి వెంకటేశ్వరరావు, కందుల శ్రీకాంత్, సింగారెడ్డి కోటిరెడ్డి, మద్దూరి భాస్కరరెడ్డి, గుత్తా యాములయ్య, తాళ్ల అంజిరెడ్డి, కొప్పురావూరి పటేల్, మద్దూరి కోటిరెడ్డి, ఉడుతా వెంకటేశ్వరరావు, కొచ్చెర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

**అడగని హామీలు అమలు చేసిన జగన్: పూనూరు గౌతంరెడ్డి**

పార్లమెంటు పరిశీలకుడు పూనూరు గౌతంరెడ్డి మాట్లాడుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలు అడగని హామీలను అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి తన పరిపాలన కాలంలో ఉచిత విద్య, వైద్యం, సాగు రంగాలకు తోడ్పాటు అందించారని చెప్పారు. ఆయన తనయుడిగా వైఎస్ జగన్ సచివాలయాల ద్వారా ఇంటింటికీ ప్రభుత్వ సేవలు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు వంటి విప్లవాత్మక సంస్కరణలతో పాటు ఇంటింటికీ డాక్టర్లను పంపి వైద్య సేవలు అందించారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో పాటు లక్షా 35వేల మందికి ఉద్యోగాలు కల్పించారని చెప్పారు. అదే చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తే 20లక్షల ఉద్యోగాలు ఇస్తానని, రూ. 3వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తానని అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు.

**కార్యకర్తలకే అధికార పగ్గాలు: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే అధికార పగ్గాలు అప్పజెబుతామని వెల్లడించారు. కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తామని పార్టీఅధినేత వైఎస్ జగన్ నిర్ణయం తీసుకోనున్నారని వెల్లడించారు. చంద్రబాబునాయుడు అబద్దాలు చెప్పడంలో మాస్టర్ అని, అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనం గా పేరుమార్చి ఈ పథకం తన తనయుడు లోకేష్ మనసులో నుంచి పుట్టిందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ సీపీ పాలనలో 80 లక్షల మందికి అమ్మ ఒడి పథకం అమలు చేస్తే, ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లివందనం అమలు చేస్తామని కేవలం 50 లక్షల మందికి ఇచ్చి, 30లక్షల మందికి చెల్లించటం లేదని విమర్శించారు.

**జగనన్నను తిరిగి సీఎం చేసుకుందాం: విడదల రజిని**

మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని కోరారు. రెడ్ బుక్ రాజ్యాంగం పాలనకు చరమగీతం పాడేందుకు, అన్ని వర్గాలకు మేలు చేసే పాలన అందించేందుకు వైఎస్ జగన్ తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసిన ఘనత వైఎస్ జగన్కు దక్కుతుందని, అన్ని హామీలను తుంగలో తొక్కిన ఘనత చంద్రబాబుదని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే అవినీతి ఘనాపాటి ప్రత్తిపాటి పుల్లారావు, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకుంటున్నారని విమర్శించారు.
సభ నిర్వహించేందుకు ఫ్లెక్సీలు ప్రింటింగ్కు ఇస్తే ప్రింటింగ్ యూనిట్ల యజమానులకు వైఎస్సార్ సీపీ ఫ్లెక్సీలు ముద్రించవద్దని పోలీసులు, మున్సిపల్ సిబ్బంది బెదిరింపులకు దిగారని పేర్కొన్నారు. ఇంటి వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు తొలగించాలని పోలీసులు, మున్సిపల్ సిబ్బంది హంగామా సృష్టించటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.




**వెనకడుగు పాలన: బొల్లా బ్రహ్మనాయుడు**

వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ ఇటీవల కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో ముందడుగు కార్యక్రమం నిర్వహిస్తోందని, అది ముందడుగు కాదని, వెనకడుగు అని ఎద్దేవా చేశారు. చంద్రబాబును నమ్మితే మోసం గ్యారెంటీ అని ప్రజలు గుర్తించాలన్నారు. అవినీతికి మారుపేరైన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఆడబిడ్డ గురించి మాట్లాడేటప్పుడు విజ్ఞత ఉండాలన్న విషయం మరిచి మాజీ మంత్రి విడదల రజిని పట్ల వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్తిపాటి దారుణాలను పుస్తకంలో రాసిపెట్టాలని,భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్పేందుకు అది పనికి వస్తుందని పేర్కొన్నారు.

**ఇంటింటికీ తెలియజెప్పాలి: యనమల నాగార్జున యాదవ్**

వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు మోసాలను వివరించాలని సూచించారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలనలో జరిగిన మేలు, చంద్రబాబు పాలనలో జరిగిన మోసం గురించి వెల్లడించాలన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయించాలని తెలిపారు. నిరుద్యోగభృతి, ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు.

## లింక్ ప్రాజెక్టుపై బాబుకు ప్రేమెందుకు ?




స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: బనకచర్ల ప్రాజెక్టు అంశంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అందరూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో ప్రజలకు అర్థం కావట్లేదంటూ సోషల్ మీడియాలో స్పందించారు. ఆ ప్రతిపాదన పనికిరాదని రాయలసీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు... కాంట్రాక్టర్ కు తప్ప ఏపీకి ఏమాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికి వదిలేసిన చంద్రబాబు, ఢిల్లీ చుట్టూ అంత ఆత్రంగా ఎందుకు తిరుగుతున్నట్టు అని షర్మిల ప్రశ్నించారు."బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా చంద్రబాబు గారికి ఎందుకు అర్థం కావడం లేదు? మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి?2014 నాటికి మహానేత వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు 39కి పైనే. ఈ 10 ఏళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు తట్టెడు మట్టి కూడా తియ్యలేదనేది కళ్ళకు కట్టిన వాస్తవం. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిసినా... ఇప్పటి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం. పోలవరంతో సహా జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బనకచర్ల అవసరం లేదని తెలిసి చంద్రబాబు గారు అనుమతుల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారంటే ఇది అవినీతికి వ్యూహం కాకపోతే మరేమిటి? షర్మిల స్పష్టం చేశారు.

## అక్రమ అరెస్టులకు పాల్పడింది జగన్: శాప్ చైర్మన్ రవినాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:మూడుసార్లు సీఎంగా పని చేసిన చంద్రబాబు ను అరెస్ట్ చేయించింది తమరు కాదా జగన్అని శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రశ్నించారు. తమ పార్టీ శ్రేణులపై అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్న జగన్ వ్యాఖ్యలకు ఆయన స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. టీడీపీ నేతలు అచ్చెన్నాయుడు కొల్లు రవీంద్ర లను అక్రమంగా అరెస్టు చేయించి ఎంత ఇబ్బంది పెట్టావో గుర్తు లేదా అని నిలదీశారు. కాలేజ్, స్కూల్ యాజమాన్యాలను బెదిరించింది, అమరరాజా కంపెనీలను మూయించింది తమరు కాదా అని ప్రశ్నించారు. "మీకు మతిమరుపు జబ్బు ఉందా. ఇవన్నీ మరిచిపోయారా. డాక్టర్ సుధాకర్ ఎవరి వల్ల చనిపోయారో ప్రజలకు తెలియదనుకుంటున్నారా. స్పోర్ట్స్ అథారిటీ రూ.68కోట్లతో విజయవాడ వన్టౌన్లో సీఎం చంద్రబాబునాయుడు వేసిన శంకుస్థాపన రాయిని తీయించి ఆ స్థలాన్ని వెనక్కి తీసుకుంది మీరు కాదా?. నారా లోకేశ్యువగళం పాదయాత్రను జీవో నెంబర్ 1ను తీసుకొచ్చి అడ్డుకున్న ఎవరు.?. నీతి, నిజాయితీ పాలన, సమర్థమైన పాలన అని చెప్పుకోవడానికి సిగ్గు లేదా?. అధికారం లేక సైకోలుగా మారిన వైసీపీ నేతలకు మంచి వైద్యం ఇప్పించాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్కి విజ్ఞప్తి చేస్తున్నా. పేర్ని నానినోరు హద్దులో పెట్టుకోవాలి. లేకపోతే ఇంటికొచ్చి కొట్టడం పెద్ద కష్టం కాదు." అని రవినాయుడు హెచ్చరించారు.

# వాళ్లిద్దరు మోసం చేస్తున్నారు

### ఎమ్మెల్సీ బొత్స ఆరోపణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:రాష్ట్ర ప్రజలను సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మోసం చేస్తున్నారంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించిన ఆయన.. వైసీపీ నేతలను ఉద్దేశించి చంద్రబాబు, పవన్ చేసిన హెచ్చరికలపై స్పందించారు. తాట తీస్తామని, తోలు తీస్తామని, మక్కెలు ఇరగగొడతామంటే ఇక్కడ ఎవరూ ఖాళీగా లేరని, చేతకాని వాళ్లం కూడా కాదని, తమకేం రాదని అనుకోవద్దన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్మేవాళ్లమని, చట్టంపై గౌరవం ఉందని, అందుకే ఆగుతున్నామని చెప్పారు.
కానీ చట్టాలతో మోసం చేయాలనే చూస్తే తిరగబడతామని బొత్స హెచ్చరించారు.

# సకల శుభాల శ్రావణ మాసం వచ్చేసింది



మాసాలన్నింటిలో శ్రావణమాసం ప్రత్యేకతను... ప్రాధాన్యతను కలిగివుంది. శ్రావణ మాసం శుభాన్ని సూచిస్తుందనీ ... శుభకార్యాలకు ద్వారాలు తెరుస్తూ ఆనందాన్ని ఇస్తుందని పురాణాలు చెబుతున్నాయి. శ్రవణానక్షత్రంతో పౌర్ణమి చంద్రుడు కూడిన మాసమే 'శ్రావణ మాసం'గా భావించబడుతోంది. ఈ చాలా విశేషమైన మాసము. విష్ణుమూర్తికి చాలా ప్రీతికరము. అలాగే వరలక్ష్మీ, గౌరీ, సంతోషీమాత, హయగ్రీవ, సదాశివ, సుబ్రహ్మణ్య, శ్రీకృష్ణ, రాఘవేంద్ర, వృషభాది దేవతలకు కూడా ప్రీతికర మగుమాసమిది. అంటే సకలదేవతా మాసము అని కూడా అనవచ్చును.ఈ మాసానికి చాలా ప్రత్యేత ఉంది.ఆది దేవుళ్ళను కొలువై కోరిన వరాలు అందించే మాసం కాబట్టి, ఈ మాసం మొత్తం పండుగ పర్వదినాలతో నిండి ఉంది. ఈ మాసం లో వచ్చే పండుగలు, వాటిని వల్ల పొందే ఫలితాలేంటో తెలుసుకుందాం..

శ్రవణా నక్షత్రం పూర్ణిమనాడు వచ్చే మాసాన్ని శ్రావణ మాసం అంటారు. ఈ మాసం స్త్రీలకు, పురుషులకు, పెద్దలకు, పిల్లలకు అందరికీ పవిత్రమెన మాసం. శ్రావణమాసం జూలై 21వ తేదీన 2020 నుంచి ప్రారంభం అవుతుంది. శ్రావణమాసం అంటే శుభాల మాసం. ఈ మాసంలోనే వచ్చే సోమవారాలు, మంగళవారాలు, శుక్రవారాలు, శనివారాలు అన్నీ పవిత్రమెన వారాలే.ఈ మాసం అంతా పవిత్రమెన మాసంగానే భావిస్తారు. స్త్రీలు దోసిట్లో సెనగల మూట, కాళ్ళకు పసువు రాసుకోవడం, తలలో పూలు ధరించడం, చేతులకు తోరణాలు, కొత్త చీరలు, పట్టుచీరలతో ప్రకృ్ాఎతి అంతా శోభాయ మానంగా కనబడుతుంది. కొత్త కొత్త బంగారు నగలు, గాజులు ధరిస్తారు. ఏ ఇంట చూసినా పండుగ వాతావరణమే కనబడుతుంది. ఏ నోట విన్నా మంచి మాటలే వినబడతాయి. ప్రతీ ఇల్లు కళకళలాడుతూ ఉంటుంది. ఇక పండుగల గురించి చూస్తే

## శ్రీ రమా సహిత సత్యనారాయణ వ్రతం

శ్రవణా నక్షత్రం విష్ణుమూర్తుల వారి జన్మ నక్షత్రం. కనుక, శ్రావణ మాసంలో వచ్చే శ్రవణ నక్షత్రం రోజున శ్రీ సత్యనారాయణ వ్రతం చాలా మంచి ఫలితాన్ని ఇస్తుంది.





## శ్రీ రుద్రభిషేకం

ఉత్తరాదిన ఈ మాసంలో శివ ఆరాధ నలు కూడా ఎక్కువగా జరుగుతూ వుంటాయి. సంవత్సరం మొత్తంలో శ్రావణ మాసంలో కాశీ క్షేత్రం భక్తుల తో చాలా కోలాహలంగా వుంటుంది. ఈ మాసంలో వచ్చే మాస శివరాత్రి రోజు న రుద్రభిషేకం విశేషము. ఈ మాసం లో వచ్చే సోమవారాలలో శివ భక్తులు ఉపవాసాలుంటారు. దీక్ష తో ఉపవాసం ఉండి, శివుడికి అన్ని రకాల అభిషేకాలు నిర్వహిస్తారు.

## శ్రీ మంగళ గౌరీ వ్రతం



కొత్తగా పెళ్లి అయిన మహిళలు శ్రావణ మాసంలో వచ్చే ప్రతి మంగళ వారం మంగళ గౌరీ వ్రతాన్ని చేసుకోవాలి. ఈ వ్రతాన్ని ఆచరించటం వలన సుమంగళీ దేవి అనుగ్రహం కలుగుతుంది.

ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్యకరమైన ఐదవతనం కలకాలం నిలుస్తుందని ప్రతీతి. ఈ వ్రతాన్నిగురించి స్వయంగా శ్రీ కృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి. వివాహమైన మొదటి సంవత్సరం పుట్టినింటి లోనూ, ఆ తరువాతి నాలుగు సంవత్సరాలు అత్తవారింటిలోనూ ఈ వ్రతాన్ని ఆచరించుకుంటారు.



## శ్రీ నాగుల చవితి

పూర్ణిమకు ముందు వచ్చే చతుర్థి, అనగా శుద్ధ చతుర్థి రోజున సుబ్రహ్మణ్య లేక నాగ దేవత అభిషేకములు విశేషము. ఈ రోజున నాగ అభిషేకం చేసినవారికి సంతాన సంబంధ దోషములు కొంతవరకు నివృత్తి అవుతాయి.

## శ్రీ పుత్రదా ఏకాదశీ వ్రతం

పూర్ణిమకు ముందు వచ్చే ఏకాదశి, అనగా శుద్ధ ఏకాదశికి పుత్రదా ఏకాదశి అని పేరు. ఈ రోజుని లలితా ఏకాదశీ అని కూడా అంటారు. పుత్ర సంతానం కలగటానికి ఈ రోజున పుత్రదా ఏకాదశీ వ్రతాన్ని ఆచరిస్తే మంచిది.

## శ్రీ సంతోషీమాతా వ్రతం – రక్షా బంధనం



శ్రావణ పూర్ణిమ శ్రీ సంతోషీ మాతా జయంతి. ఈ రోజున శ్రీ సంతోషీ మాతా వ్రతము చాలా విశేషము. శ్రావణ పూర్ణిమని రాఖీ పూర్ణిమ అని కూడా అంటారు. స్త్రీలు అన్నదమ్ము లకు, సోదర సమానులకు రక్షను (రాఖీని) కట్టటం వలన శుభ ఫలితములు చేకూరు తాయి. అలాగే ఈ శ్రావణ పూర్ణిమని జంధ్యాల పూర్ణిమ అని కూడా అంటారు. నూతనం గా ఉపనయనం అయిన వటువు ఈ రోజున కృా ఎష్ణాజిన విసర్జన చేసి యజ్ఞోపవీతము మార్చుకోవాలి. అట్లాగే విధిగా ఉపనయన సంస్కారం అయిన వారందరూ యజ్ఞోపవీతాన్ని (జంధ్యాన్ని) మార్చుకొని గాయత్రీ జపం చేసుకోవాలి. ఇది ఆరోగ్యానికి చాలా మంచి చేస్తుందని పండితుల ఉవాచ. మీరూ చేయంఇ

## శ్రీ వరలక్ష్మీ వ్రతం

ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తారు. వరలక్ష్మి దేవిని షోడశోపచారాలతో పూజలు చేస్తే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, ఐదోవతనం, సంతానాభివృాఎద్ధి కలకాలం ఉంటాయని శాస్త్రం చెప్తోంది. లక్ష్మి దేవి భక్త శులభురాలు. ధనం, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, బలం ఈ అష్ట శక్తులని అష్టలక్ష్ములు గా ఆరాదిస్తాము. శ్రీ మహావిష్ణువు లోకాలన్నింటిని రక్షించేవాడు, ఈ శక్తులన్నీ ఈయన ద్వారా ప్రసరించేవే. అతీత విషయాలని సామాన్య మానవులు గ్రహించలేరు. ఈ శక్తులన్నీ సక్రమంగా ఉంటేనే మనకి ఆయురారోగ్య, ఐశ్వర్య, సంతోషాలు కలుగుతాయి. లక్ష్మి దేవికి అత్యంతప్రీతికరమైన శుక్రవారం నాడు పూజిస్తే ఇవన్నిచేకూరుస్తుందని శ్రీ సూక్తం వివరిస్తుంది. అష్టలక్ష్ములలో వరలక్ష్మి దేవికి ఓ ప్రత్యకత ఉంది. మిగిలిన లక్ష్మి పూజలకంటే వరలక్ష్మి పూజ శ్రేష్ఠమని శాస్త్రవచనం. శ్రీహరి జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో వరలక్ష్మి వ్రతాన్ని ఆచరిస్తే విశేష ఫలితాలు లభిస్తాయి. ఈ వ్రతాన్ని వివిధ ప్రాంతాలలో వివిధ సంప్రదాయాలలో ఆచరిస్తారు. ఎవరు ఏ రీతి లో ఆచరించిన సకల శుభకరమైన, మంగళప్రదమైన ఈ వరలక్ష్మి దేవి పూజ జగదానందకరమైనదని భక్తుల విశ్వాసం. పెళ్ళైన స్త్రీలు పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం శ్రీ వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించాలి. ఈ వ్రతాన్ని ఆచరించటం వలన సకల సౌభాగ్యాలు చేకురుతాయి.

## హయగ్రీవ జయంతి

వేదములను కాపాడటానికి శ్రీ మహా విష్ణుమూర్తుల వారు శ్రావణ పూర్ణిమ రోజున శ్రీ హయగ్రీవుల వారిగా జన్మించటం జరిగింది. అందువలన, ప్రత్యేకముగా ఈ మాసంలో వేద ప్రచారము, వేద రక్షణ, వేద పారాయణ చేయటము మంచిది. అదే విధంగా, వేద గ్రంథముల ముద్రణకు సహకరిస్తూ, వేద రక్షణ చేయటం చాలా మంచిది. తద్వారా శ్రీ మహావిష్ణు కటాక్షం కలుగుతుంది.శ్రీ లలితా సహస్రనామ పారాయణ శ్రావణ పూర్ణిమ రోజున హయగ్రీవ జయంతి అని పురాణ వచనము. ఈ రోజు విష్ణు ప్రీతిగా చేసే అర్చన, ఆరాధన, వ్రతములు విశేష ఫలితాన్ని ఇస్తాయి. అట్లాగే, ఈ రోజున హయగ్రీవుల వారి ద్వారా ఉపదేశించబడిన శ్రీ లలిత సహస్రనామ స్తోత్రం పారాయణ చేసి గుగ్గిళ్ళు నైవేద్యం పెట్టటం మంచిది. తద్వారా మనుషులలో వుండే ఆహాకారం తొలగిపోయి అందరితో సమ భావన కలిగి వుంటారు.

## శ్రీ గురు రాఘవేంద్రజయంతి

పూర్ణిమ తర్వాత వచ్చే విదియ, అనగా బహుళ విదియ రోజున శ్రీ గురు రాఘవేన్ద్రల వారు సజీవంగా సమాధిలోకి వెళ్ళిన రోజు. ఈ రోజున శ్రీ రాఘవేంద్ర అర్చన, అభిషేకములు మంచి ఫలితాన్ని చేకూరుస్తాయి. గురునాధ పొంగళ్ళు వున్నవారు ఈ రోజున శ్రీ రాఘవేంద్ర అర్చన ఖచ్చితంగా చేసుకోవాలి.



## శ్రీ సంకట హరణ చతుర్థి

బహుళ చతుర్థి రోజున శ్రీ గణపతుల వారికి అభిషేక, అర్చన, వ్రతాదులు చేయటం వలన అన్ని కష్టములు తొలగి మంచి ఫలితములు కలుగుతాయి.



## శ్రీ కృష్ణాష్టమి

బహుళ అష్టమి రోజున శ్రీ కృష్ణ జయంతి కనుక, ఆ రోజున పిల్లలతో శ్రీ కృష్ణ పూజ చేయించి వెన్న, అటుకులు నైవేద్యం పెట్టించటం మంచిది. తద్వారా ఆ పిల్లలకి అన్ని విధాల కష్టాలను తేలికగా ఎదుర్కొనే సామర్ధ్యం కలుగుతుంది. ఈ రోజునే జన్మాష్టమి అని కూడా అంటారు.

## శ్రీ ఏకాదశీ వ్రతం

బహుళ ఏకాదశి రోజున ఏకాదశీ వ్రతాన్ని ఆచరించటం వల్ల మనస్సులో వుండే కోరికలు శీఘ్రంగా నెరవేరతాయి. ఈ రోజున వెన్న నైవేద్యం పెట్టటము మంచిది.

## శ్రీ వృషభ అమావాస్య

శ్రావణ అమావాస్య రోజున వృషభ పూజా చాలా విశేషము. ఈ రోజున వృషభ పూజ చేయటం వలన అకాల మృత్యువు తొలగి పోయి దీర్ఘ ఆయుస్సు చేకూరుతుంది.

– డా॥ఈడ్పుగంటి పద్మజారాణి
91 9849250852,

సూర్య స్పోర్ట్స్
సూర్య
విజయవాడ
శుక్రవారం
18 జూలై 2025


# ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టులో అర్ష్‌దీప్ అనుమానమే?



లార్డ్స్ టెస్టులో హార్ట్ బ్రేకింగ్ ఓటమి తర్వాత ఆతిథ్య ఇంగ్లండ్‌తో మరో రసవత్తర పోరుకు టీమిండియా సిద్ధమైంది. మాంచెస్టర్ వేదికగా భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జూలై 23 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా తమ సన్నాహకాలను ప్రారంభించింది. గురువారం ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియం నెట్స్‌లో భారత ఆటగాళ్లు చెమటోడ్చారు.అర్ష్‌దీప్‌కు గాయం..!

అయితే ఈ మ్యాచ్‌కు ముందు భారత జట్టుకు ఎదురు దెబ్బ తగిలింది. నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చేతి వేలికి గాయమైనట్లు టైమ్స్ ఆఫ్ ఇండియా తమ రిపోర్ట్‌లో పేర్కొంది. బంతి చేతి వేలికి తాకడంతో రక్తం కూడా వచ్చినట్లు తెలుస్తోంది.ఇంగ్లండ్ టూర్‌కు ఎంపికైనప్పటికి తొలి మూడు టెస్టులకు బెంచ్‌కే పరిమితమయ్యాడు దీంతో అతడి చేతి వేలికి ఫిజియో టేప్ వేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్‌డెష్కాట్ కూడా ధ్రువీకరించినట్లు వార్తలు వస్తున్నాయి. కాగా వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేసిన అర్ష్‌దీప్.. టెస్టుల్లో మాత్రం ఇంకా భారత్ తరపున ఆడలేదు.

ఇంగ్లండ్ టూర్‌కు ఎంపికైనప్పటికి తొలి మూడు టెస్టులకు బెంచ్‌కే పరిమితమయ్యాడు. ఒకవేళ నాలుగో టెస్టుకు జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇస్తే.. అర్ష్‌దీప్‌కు తుది జట్టులోకి చోటు దక్కే అవకాశముంది. కానీ ఇంతలోనే అర్ష్‌దీప్ గాయపడడం టీమ్‌మెనెజ్‌మెంట్‌ను కలవరపెడుతోంది. మరోవైపు లార్డ్స్ టెస్టులో గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఫిట్‌నెస్‌పై ఇంకా క్లారిటీ లేదు.

# కరుణ్ నాయర్‌కు ఇంకెన్ని ఛాన్స్‌లు?

ఇంటర్నెట్ డెస్క్: దేశవాళీ క్రికెట్‌లో రాణించి ఎనిమిదేళ్ల తర్వాత టెస్టు జట్టులోకి పునరాగమనం చేసిన కరుణ్ నాయర్ ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో అదరగొడతాడని భారత క్రికెట్ అభిమానులతోపాటు టీమ్‌మేనేజ్‌మెంట్ ఆశించింది. కానీ, కరుణ్ వరుస మ్యాచ్‌ల్లో విఫలమవుతూ నిరాశపరుస్తున్నాడు. ఇప్పటివరకు అతను మూడు మ్యాచ్‌ల్లో 131 పరుగులే చేయగా.. అత్యధిక స్కోరు 40. ప్రస్తుతం సిరీస్‌లో భారత్ 1-2తో వెనకబడి ఉంది. ఇలాంటి సమయంలో కరుణ్ నాయర్‌ను తుది జట్టులో కొనసాగించొద్దనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో టెస్టులో కరుణ్ నాయర్‌ను పక్కనపెట్టి యువ ఆటగాడు సాయి సుదర్శన్ కు ఛాన్స్ ఇవ్వాలని భారత మాజీ వికెట్‌కీపర్, వ్యాఖ్యాత దీప్‌దాస్ గుప్తా అభిప్రాయపడ్డాడు. సుదర్శన్ లీడ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆడాడు. తర్వాత జరిగిన రెండు మ్యాచ్‌ల్లో అవకాశం ఇవ్వలేదు.'మూడో స్థానంలో ఎవరిని ఆడిస్తారా అని చూస్తున్నా. కరుణ్ నాయర్ ఇంకా కొనసాగుతాడా లేదా లీడ్స్‌లో జరిగిన తొలి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో కంఫర్టబుల్‌గా కనిపించిన సాయి సుదర్శన్ లాంటి యువ ఆటగాడిపై అవకాశం ఇవ్వాలనుకుంటున్నారా? సుదర్శన్ యువ ఆటగాడు. అతనికి ఛాన్స్‌లు ఇవ్వాలి. కరుణ్ నాయర్‌కు ఇప్పటికే చాలా అవకాశాలు వచ్చాయి. ఇక్కడ చర్చ ఎవరికి ఛాన్స్ ఇవ్వాలనే దాని గురించి కాదు. కరుణ్ సౌకర్యవంతంగా కనిపించాడు. కానీ, కొన్ని ప్రశ్నలకు ఇప్పటికీ సమాధానం లేదు. అదే నన్ను వేరే విధంగా ఆలోచించేలా చేస్తోంది. ఇక, సిరీస్‌లో భారత్ పుంజుకునేందుకు ఇంకా అవకాశాలున్నాయి. ఎందుకంటే లార్డ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో గెలుపు అంచులవరకు వచ్చి ఓడింది' అని దీప్‌దాస్ .




# అంతర్జాతీయ హాకీ అవార్డు విజేత దీపిక



న్యూఢిల్లీ: భారత జట్టు ఫార్వర్డ్ దీపిక 'పాలీగ్రాస్ మ్యాజిక్ స్కిల్' అంతర్జాతీయ హాకీ అవార్డును సొంతం చేసుకుంది. మైదానంలో అసాధారణ నైపుణ్యంతో ప్రత్యర్థి డిఫెండర్లను, గోల్‌కీపర్‌ను బోల్తా కొట్టించి చేసే గోల్‌కు గుర్తింపుగా దీపిక చేసిన ఫీల్డ్ గోల్‌ను ఎఫ్‌ఐహెచ్ జ్యూరీ, అభిమానులు ఓటింగ్‌లో 'బెస్ట్ గోల్'గా ఎంపిక చేశారు.'ఈ అవార్డు దక్కడం గౌరవంగా భావిస్తున్నా. నెదర్లాండ్స్ లాంటి జట్టుపై ఆ గోల్ చేయడం ప్రత్యేక క్షణం. దానికి ఈ విధంగా గుర్తింపు దక్కడం చాలా ఆనందంగా ఉంది. ఈ అవార్డును యేటా అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్‌ఐహెచ్) ఇస్తుంది. 2024-25 ప్రొ లీగ్ సీజన్ సందర్భంగా ప్రపంచ నంబర్‌వన్ నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఎంతో నేర్పుగా దీపిక చేసిన ఫీల్డ్ గోల్‌ను ఎఫ్‌ఐహెచ్ జ్యూరీ, అభిమానులు ఓటింగ్‌లో 'బెస్ట్ గోల్'గా ఎంపిక చేశారు.'ఈ అవార్డు దక్కడం గౌరవంగా భావిస్తున్నా. ఎప్పటికప్పుడు స్ఫూర్తి నింపుతున్న సహచరులు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ధన్యవాదాలు. ఈ పురస్కారం నా ఒక్కదానిది కాదు.నెదర్లాండ్స్ లాంటి జట్టుపై ఆ గోల్ చేయడం ప్రత్యేక క్షణం. దానికి ఈ విధంగా గుర్తింపు దక్కడం చాలా ఆనందంగా ఉంది. ఎప్పటికప్పుడు స్ఫూర్తి నింపుతున్న సహచరులు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ధన్యవాదాలు. ఈ పురస్కారం నా ఒక్కదానిది కాదు. ఇది మొత్తం భారత జట్టుది' అని దీపిక వెల్లడించింది.

## లార్డ్స్‌లో టర్నింగ్ పాయింట్ అదే.. మరో బౌలర్ ఉంటే విజయం భారత్దే: రహానే

మాంచెస్టర్ వేదికగా భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జూలై 23 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని ఆతిథ్య ఇంగ్లండ్ భావిస్తుంటే.. టీమిండియా మాత్రం ప్రత్యర్థిని మట్టికర్పించి సిరీస్‌ను సమం చేయాలని కసితో ఉండి.లార్డ్స్ టెస్టులో అనూహ్యంగా 22 పరుగుల తేడాతో ఓటమి పాలైన గిల్ సేన, నాలుగో టెస్టులో తమ తప్పిదాలను సరిదిద్దుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో టీమిండియా మెనెజ్‌మెంట్‌కు మాజీ కెప్టెన్ అజింక్య రహానే కీలక సూచన చేశాడు.మాంచెస్టర్ టెస్టులో భారత జట్టు అదనపు ఫాస్ట్ బౌలర్‌తో బరిలోకి దిగాలని రహానే అభిప్రాయపడ్డాడు. లార్డ్స్ టెస్టులో టీమిండియా ముగ్గురు ఫాస్ట్ బౌలర్లు, ఇద్దరు స్పిన్నర్లతో ఆడింది. నితీశ్ కుమార్ పేస్ సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా ఉన్నాడు."లార్డ్స్ టెస్టులో టీమిండియా ఓడిపోవడం నన్ను తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే తొలి ఇన్నింగ్స్‌లో మాత్రం భారీ స్కోర్‌ను సాధించే అవకాశాన్ని భారత్ కోల్పోయింది.

రాబోయే మ్యాచ్‌లో భారత్ అదనంగా ఓ ఫాస్ట్ బౌలర్‌ను ఆడిస్తే బాగుంటుంది. ఎందుకంటే ఓ టెస్టు మ్యాచ్‌ను గెలవాలంటే ప్రత్యర్థి జట్టులోని 20 వికెట్లను పడగొట్టాలి. ప్రస్తుతం భారత బ్యాటింగ్ యూనిట్ మెరుగ్గానే రాణిస్తున్నారు. కాబట్టి ఎక్స్‌ట్రా ఓ బౌలర్ జట్టులో ఉండాలన్నది నా అభిప్రాయం. మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కూడా 40 పరుగులకు ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి పటిష్ట స్థితిలో కన్పించింది. కానీ ఆ సమయంలో కరుణ్ నాయర్ ఎల్బీ రూప్‌లో ఔట్ కావడంతో మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. ఆ వికెట్‌తో మ్యాచ్‌పై ఇంగ్లండ్ పట్టుబిగించింది. ప్రత్యర్థి బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేసి భారత బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టారు. ఎలాగైనా గెలవాలన్న కసి వారిలో కన్పించింది. ఫీల్డింగ్‌లో కూడా వందకు వంద శాతం ఎఫర్ట్ పెట్టారు" అని రహానే తన యూట్యూబ్ ఛానలో పేర్కొన్నారు.




# టోక్యోలో నిరాశ పరిచిన సింధు



టోక్యో: ఈ ఏడాది భారత బ్యాడ్మింటన్ స్టార్, ప్రపంచ మాజీ చాంపియన్ పీవీ సింధు నిరాశాజనక ప్రదర్శన కొనసాగుతోంది. జపాన్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 టోర్నీ నుంచి ప్రపంచ 16వ ర్యాంకర్ సింధు తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. ప్రపంచ 14వ ర్యాంకర్ సిమ్ యు జిన్ (దక్షిణ కొరియా)తో బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో 30 ఏళ్ల సింధు 15-21, 14-21తో ఓడిపోయింది. గతంలో సిమ్ యు జిన్‌తో ఆడిన మూడుసార్లూ గెలిచిన సింధు నాలుగో ప్రయత్నంలో తొలిసారి ఓటమి చవిచూసింది. 38 నిమిషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో సింధు తొలి గేమ్‌లో ఒకదశలో 3-9తో వెనుకబడింది. ఆ తర్వాత తేరుకొని ఆధిక్యాన్ని 12-13కు తగ్గించింది. అయితే కీలకదశలో కొరియా ప్లేయర్ పైచేయి సాధించి సింధుకు అవకాశం ఇవ్వలేదు. ఇక రెండో గేమ్‌లో మూడుసార్లు ఇద్దరి స్కోరు సమమయ్యాయి. స్కోరు 11-11వద్ద ఉన్నపుడు సిమ్ యు జిన్ వరుసగా నాలుగు పాయింట్లు నెగ్గి 15-11తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత ఈ ఆధిక్యాన్ని నిలబెట్టుకొని సింధుపై ఆమె తొలిసారి విజయాన్ని అందుకుంది. ఈ ఏడాది సింధు ఇండోనేసియా మాస్టర్స్, ఆల్ ఇంగ్లండ్ ఓపెన్, స్విస్ ఓపెన్, మలేసియా మాస్టర్స్ టోర్నీల్లోనూ తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. తదుపరి సింధు వచ్చే మంగళవారం మొదలయ్యే చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నీలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. మరోవైపు భారత్‌కే చెందిన ఉన్నతి హుడా 8-21, 12-21తో చోచువోంగ్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడిపోగా... అనుపమ 21-15, 18-21, 21-18తో సహచరిణి రక్షిత శ్రీపై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్ చేరింది. సాత్విక్-చిరాగ్ జోడీ శుభారంభం పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. తొలి రౌండ్‌లో సాత్విక్%-%చిరాగ్ ద్వయం 21-18, 21-10తో కాంగ్ మిన్ హైయుక్-కి డాంగ్ జు (దక్షిణ కొరియా) జోడీని ఓడించింది. రూబన్ కుమార్-హరిహరన్ (భారత్) ద్వయం 15-21, 9-21తో కిమ్ వన్ హో-సియో సెయుంగ్ జే (దక్షిణ కొరియా) జోడీ చేతిలో ఓటమి పాలైంది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో లక్ష్య సేన్ (భారత్) 21-11, 21-18తో వాంగ్ జెంగ్ జింగ్ (చైనా)పై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు.

# బార్సిలోనా డైరెక్టర్ డెకోకు మద్దతు




ఎఫ్ సి బార్సిలోనా జూలై 14, సోమవారం అధికారికంగా వారి ప్రీ-సీజన్ తయారీని ప్రారంభించింది మరియు కేవలం మూడు రోజుల తరువాత, కొత్త మేనేజర్ హన్సీ ఫ్లిక్ 2025-26 సీజన్ యొక్క మొదటి ఓపెన్ శిక్షణా సెషన్‌లో జర్నలిస్టులను స్వాగతించారు.ఆటగాళ్ళు మైదానంలో వేడెక్కుతున్నప్పుడు, జర్మన్ మేనేజర్ మీడియాతో క్లుప్తంగా మాట్లాడటానికి సమయం తీసుకున్నాడు, జట్టు మరియు రాబోయే సవాళ్లపై తన ఆలోచనలను పంచుకున్నాడు.ముండో డిపోర్టివో ప్రకారం, ఫ్లిక్ తన వద్ద ఉన్న సమూహంతో చాలా సంతోషంగా ఉన్నాడు.వాస్తవానికి, లా మాసియా ద్వారా వస్తున్న యువ ప్రతిభావంతుల పట్ల కోచ్ తన సంతృప్తిని హైలైట్ చేశాడు, అయినప్పటికీ వారిలో కొందరు ఆసియాకు ప్రీ-సీజన్ పర్యటనలో భాగం కాదని కూడా అతను అంగీకరించాడు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న 35 మంది ఆటగాళ్లలో, ఫ్లిక్ 26 మంది పర్యటన కోసం ప్రయాణించాలని ఆశిస్తున్నాడు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ నమ్మకంగా ఉందిఫ్లిక్ మీడియా చాట్‌లో ఒక ముఖ్యమైన పేరు కొత్త సంతకం జోన్ గార్సియా అని చెప్పబడింది, ఈ క్రీడాకారిణిని కోచ్ క్లబ్‌కు ప్రస్తుత మరియు భవిష్యత్తు పెట్టుబడిగా భావిస్తాడు.యువ ప్రతిభను నియమించుకునే విషయంలో క్రీడా విభాగంలో విస్తృత ఏకాభిప్రాయం ఉందని ఫ్లిక్ వెల్లడించాడు, క్లబ్ అతని సామర్థ్యంపై విశ్వాసాన్ని నొక్కి చెప్పాడు. బార్సిలోనా ఆర్థికంగా కఠిన పరిస్థితుల్లో పనిచేస్తున్నప్పటికీ, డెకో మరియు క్రీడా నాయకత్వాన్ని తాను పూర్తిగా విశ్వసిస్తానని కూడా అతను స్పష్టం చేశాడు.నిర్దిష్ట ఆటగాళ్ల గురించి అడిగినప్పుడు, అతను మార్క్-ఆంద్రీ టెర్ స్టీగెన్ గురించి ప్రస్తావించాడు, జర్మన్ గోల్ కీపర్ పరిస్థితి కూడా క్లబ్ యొక్క ఆర్థిక ఇబ్బందులతో ముడిపడి ఉందని సూక్ష్మంగా ఎత్తి చూపాడు.లోతుతో సంతోషంగా ఉంది బార్సిలోనా మిడ్‌ఫీల్డ్ ఎంపికల నాణ్యత మరియు లోతు గురించి కోచ్ ప్రత్యేకంగా ఉత్సాహంగా ఉన్నాడు, ఏదైనా కొత్త ఒప్పందాలు జట్టులోని ఇతర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని నొక్కి చెప్పాడు.ప్రస్తుతానికి, ఫ్లిక్ పోటీతత్వ జట్టును నిర్మించడంపై దృష్టి సారించాడు, క్లబ్ యొక్క స్థిరపడిన స్టార్‌లను అకాడమీ నుండి ఉద్భవిస్తున్న ఆశాజనక యువకులతో కలపడంపై దృష్టి పెట్టాడు.కొత్త సీజన్ సమీపిస్తున్న తరుణంలో, బార్సిలోనా కోచ్‌గా ఫ్లిక్ మొదటిసారి బహిరంగంగా కనిపించడం క్లబ్ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ, ప్రశాంతమైన ఆశావాదం మరియు విశ్వాసాన్ని చూపించింది.

## జపాన్ సూపర్ 750 టోర్నమెంట్ నుంచి అవుట్

ఇంటర్నెట్ డెస్క్: టోక్యోలో గురువారం జరిగిన జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ రెండో రౌండ్లో చైనాకు చెందిన లియాంగ్ వీ కెంగ్, వాంగ్ చాంగ్ చేతిలో భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ మెన్స్ డబుల్స్ జోడీ.. సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి చిరాగ్ శెట్టి ఓడిపోయారు.

దీంతో వీరు జపాన్ సూపర్ 750 టోర్నమెంట్ నుంచి నిష్క్రమించారు.అయిదో సీడ్ చైనా జంటపై 44 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో భారత జోడీ 22-24, 14-21 తేడాతో ఓడిపోయింది. ఈ ఫలితంతో, పారిస్ ఒలింపిక్స్ రజత పతకం విజేతలు వీ కెంగ్, వాంగ్ చాంగ్ భారత జట్టుపై తమ హెడ్-టు-హెడ్ రికార్డును 7-2కి పెంచుకున్నారు.

సూర్య
విజయవాడ
శుక్రవారం
18 జూలై 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'పరదా' కంటెంట్ చాలా యూనిక్ గా ఉంది




సినిమా బండి ఫేమ్ దర్శకుడు ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. రాజ్ ఇటీవల 'శుభం' సినిమాతో సమంతతో కలిసి బ్లాక్‌బస్టర్‌ను అందించారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాగ్ మయూర్ కూడా ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సినిమా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్ యత్ర నార్యస్తు అనే పాటను కూడా లాంచ్ చేశారు. 'పరధ' సినిమా ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుపమ పరమేశ్వరన్ సాంప్రదాయ చీరలో కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో దేవత విగ్రహం ఆధ్యాత్మిక, ఎమోషనల్ కోర్ ని యాడ్ చేసింది. గోపి సుందర్ అద్భుతంగా స్వరపరిచిన యత్ర నార్యస్తు మహిళల బలం, దైవత్వాన్ని సెలబ్రేట్ చేసుకునే ట్రాక్. మహిళల శక్తిని, పవిత్రతను స్ఫూర్తిదాయకంగా చూపిస్తూ.. దైవత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. వినిపించే ప్రతి లైన్ వెనక ఓ బలమైన భావం వుంది. వనమాలి రాసిన అర్ధవంతమైన పదాలు, అనురాగ్ కులకర్ణి వోకల్స్.. పాటను భావోద్వేగాలతో నింపేస్తాయి. పాటలో కనిపించే సన్నివేశాలు ఎంతో మనసుని కదిలించేలా వున్నాయి. తెలుపు చీర కట్టుకున్న అనుపమ పాత్రపై గ్రామస్తులు ఓ బాధాకరమైన సంప్రదాయాన్ని అమలు చేస్తారు. ఆమె కుటుంబం బాధతో కనిపిస్తుంది. ఈ సీన్ మహిళలు ఎదుర్కొంటున్న సమాజపు సమస్యల్ని స్పష్టంగా చూపిస్తూ, సినిమాకి భావోద్వేగతతో కూడిన టోన్‌ను ప్రజెంట్ చేస్తోంది. హీరో సత్యదేవ్ మాట్లాడుతూ..ఆగస్టు 22న ఈ సినిమా వస్తుంది. చాలా అద్భుతమైన డేట్ అది. కచ్చితంగా సినిమా మంచి విజయాన్ని సాధిస్తుంది. సురేష్ బాబు మంచి సినిమాని ఎప్పుడు సపోర్ట్ చేస్తారు. ఈ సినిమా నిర్మాతలతో నేను ఇంతకుముందు ఒక సినిమా చేశాను. చాలా పాషన్ అన్న ప్రొడ్యూసర్స్. ఈ సినిమా మీద చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నారు డైరెక్టర్ ప్రవీణ్‌కి ఈ సినిమా మరెన్నో అద్భుతమైన అవకాశాల్ని తీసుకొస్తుంది. అనుపమ డిఫరెంట్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఈ సాంగ్ నాకు చాలా నచ్చింది.

## "మై బేబి" లాంటి గొప్ప సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నాం

నిమిషా సాజయాన్ హీరో హీరోయిన్లు గా నెల్సన్ వెంకటేశన్ దర్శకత్వంలో నటించిన తమిళ సూపర్ హిట్ మూవీ "డీఎన్ఏ"ను "మై బేబి" పేరుతో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సురేష్ కొండేటి. ఆయన యష్ ఫిలిం ఫ్యాక్టరీ బ్యానర్‌తో కలిసి తన ఎస్ కే పిక్చర్స్ పై "మై బేబి" చిత్రాన్ని ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాకు సురేష్ కొండేటి నిర్మాతగా, దుప్పాడిగట్టు సారిక రెడ్డి, పి.సాయిచరణ్ తేజ కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈ




చిత్ర ట్రైలర్‌ను ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా హైదరాబాద్ రామానా యుడు స్టూడియోలో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సురేష్ కొండేటి మాట్లాడుతూ – "మై బేబి" సినిమా తమిళ వెర్షన్ డీఎన్ఏ చూశాక ఈ సినిమాను ఎలాగైనా తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలి అనిపించింది. వాళ్లు చాలా ఎక్కువ రేట్ చెప్పారు. నేను గతంలో చేసిన సినిమాల గురించి వాటి సక్సెస్ గురించి చెప్పాను.

# 'జూనియర్' ఫస్ట్ డే చూడాలన్న ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది- ఎస్ఎస్ రాజమౌళి



ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటిరెడ్డి, రాధాకృష్ణ దర్శకత్వం వహించిన యూత్ ఎంటర్‌టైనర్ 'జూనియర్'తో హీరోగా అరంగేట్రం చేస్తున్నాడు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. జెనీలియా కీలక పాత్ర పోషిస్తున్నారు. వారాహి చలన చిత్రం బ్యానర్‌పై రజని కొర్రపాటి నిర్మిస్తున్నారు. ఈ సినిమా పాటలు చార్ట్‌బస్టర్ హిట్ అయ్యాయి. టీజర్, ట్రైలర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. సినిమా జూలై 18న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్‌గా జరిగింది. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సాయి ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు మంచి కథతో ఒక చిన్న సినిమా చేస్తున్నారని అనుకున్నాను. కానీ శ్రీలీల, జెనీలియా, రవిచంద్రన్, దేవి శ్రీ ప్రసాద్, సెంథిల్, పీటర్, ఇలా ఒక్కొక్క ఎడిషన్ చూస్తుంటే ఒక పెద్ద సినిమాకి ఎలా అయితే నటీనటులు టెక్నీషియన్స్ ఉంటారు అలా పెట్టుకుంటూ తీసుకెళ్లారు. చాలా పెద్ద సినిమా చేశారు. సినిమా 1000 ం ప్లస్ స్క్రీన్స్ లో రిలీజ్ అవుతుందంటే దానికి కారణం ఆడియన్స్‌లో ఉన్న ఇంట్రెస్ట్. ఆడియన్స్ కి ఈ సినిమాని ఫస్ట్ డే చూడాలనే ఆసక్తి క్రియేట్ అయ్యింది. సినిమాని ఈ లెవెల్‌కి తీసుకొచ్చిన సాయిగారిని అభినందిస్తున్నాను. జెనీలియా అప్పుడు ఎలా వుందో ఇప్పుడూ అలాగే ఉంది. సెంథిల్ ఈ సినిమాలో కొత్త జెనీలియాని చూపిస్తారని నమ్మకం ఉంది. దేవి ఎప్పుడు కూడా తన మ్యూజిక్ తో సినిమాని ఎలివేట్ చేస్తాడు. వైరల్ వయ్యారి ఎంత వైరల్ అయిందో మళ్లీ దాని గురించి స్పెషల్‌గా చెప్పక్కర్లేదు. ఈ సినిమా ఈ సినిమాని ఫస్ట్ డే చూడాలనే ఇంట్రెస్ట్‌ని క్రియేట్ చేయించిన సాంగ్ అది. సెంథిల్ గురించి చెప్పాలంటే సొంత ఇంట్లో మనిషి గురించి చెప్పినట్టే ఉంటుంది. తను అద్భుతమైన టెక్నీషియన్. ఎక్కడ కాంప్రమైజ్ అవ్వడు. డైరెక్టర్ని కూడా కాంప్రమైజ్ అవ్వనివ్వడు. ఈ సినిమాకి తను బిగ్ ఎసెట్. పీటర్ క్రేజీ మ్యాన్. ఇంకా ఏదో బెటర్‌గా చేయాలనే తపన తనలో ఉంటుంది. విపరీతంగా కష్టపడతాడు. పీటర్, సెంథిల్ ఇద్దరు కలిసి ఒక అబ్బాయి బాగా చేస్తున్నాడని చెప్పుతున్నారంటే.. కిరీటీకి అంతకంటే పెద్ద సర్టిఫికెట్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండదు. వాళ్ళ బాగా పొగుడుతున్నారంటే ఇది నిజంగా బెస్ట్ కాంప్లిమెంట్స్. ఈ సినిమా కిరీటీని తప్పకుండా పెద్ద స్థాయికి వెళుతుంది. శ్రీలీల అద్భుతమైన డాన్సర్. తను ఇంకా పెద్దస్థాయికి వెళుతుంది. రాధాకృష్ణ మూడు సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టు మీద ఉన్నారు. ఈ సినిమా కోసమే కష్టపడ్డారు. ఇంత అద్భుతమైన ప్రాజెక్టుని బయటకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమా మంచి ఫలితాన్ని ఇచ్చి తనకు మంచి పేరు తీసుకొస్తుంది. జూలై 18న సినిమా రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరూ థియేటర్స్ లో చూడండి. పైసా వసూల్ మూవీ ఇది. అందరికీ థాంక్యు'అన్నారు.

# 'హరి హర వీరమల్లు'లో నటించడం నా అదృష్టం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడిన యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్‌రావు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. కథానాయిక నిధి అగర్వాల్.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

హరి హర వీరమల్లు అనేది ఒక భారీ చిత్రం. ఇందులో నటించే అవకాశం రావడమే గొప్ప విషయం. అలాంటిది నాకు పంచమి అనే శక్తివంతమైన పాత్ర లభించింది. ఈ పాత్రలో ఎన్నో కోణాలున్నాయి. పవన్ కళ్యాణ్‌కి, నాకు మధ్య సన్నివేశాలు బాగుంటాయి. అలాగే నా పాత్ర కనిపించే పాటల్లో కూడా వైవిధ్యం ఉంటుంది. పంచమి పాత్రకు తగ్గట్టుగా స్టైలిస్ట్ ఐశ్వర్య దుస్తులను, ఆభరణాలను అద్భుతంగా రూపొందించారు.

**పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించడం ఎలా ఉంది?**

పవన్ కళ్యాణ్‌తో కలిసి నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. పవన్ కళ్యాణ్ కి ఎంతో స్టార్డం ఉంది, ఎంతో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఆయన సినిమా అంటే ఖచ్చితంగా ఎక్కువమంది ప్రేక్షకులకు చేరువ అవుతుంది. వేరే వంద సినిమాలు చేసినా ఒకటే.. పవన్ కళ్యాణ్‌తో ఒక్క సినిమా చేసినా ఒకటే. పవన్ కళ్యాణ్ నుంచి ఎంతో నేర్చుకున్నాను. ఆయనకు సాహిత్యం అంటే ఎంతో ఇష్టం. ముఖ్యంగా తెలుగు సాహిత్యం ఎక్కువ చదువుతారు. ఆయనకు ఎంతో నాలెడ్జ్ ఉంది.

**ఇద్దరు దర్శకులు క్రిష్, జ్యోతికృష్ణతో పని చేయడం ఎలా అనిపించింది?**

క్రిష్ నన్ను పంచమి పాత్రకు ఎంపిక చేశారు. అలాగే జ్యోతి కృష్ణ సరైన సమయానికి దర్శకత్వ బాధ్యతలు తీసుకొని సినిమాని పూర్తి చేశారు. ఇద్దరూ నాకు స్పెషల్. జ్యోతి కృష్ణ సాంకేతికంగా గొప్పగా ఆలోచిస్తారు. సాంకేతికతను వేగంగా అందిపుచ్చుకొని.. ఈ తరానికి తగ్గట్టుగా పని చేస్తారు.

**ఎ.ఎం. రత్నం గురించి?**

ఎ.ఎం. రత్నం గొప్ప నిర్మాత. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. సినిమాని నమ్మి ఇన్నేళ్లు బలంగా నిలబడ్డారు. చిత్రాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రత్నంలా అందరూ ఉండలేరు. ఐదేళ్ల పాటు ఈ సినిమాని తన భుజాలపై మోశారు.

## ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్'



ఆగస్టు 8న తెలుగు సినీ ప్రియులకు 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ విందుభోజనం రెడీ అవుతోంది. ఈ సినిమా చూసిన వాళ్లకు ఓ మంచి విందు భోజనం ఆరగించిన ఫీల్ కలగబోతుందని చెబు తోంది చిత్ర టీమ్. తన నటనతో, డైలాగ్ డెలివరితో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాందించుకున్న క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్', ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్‌ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రలో యాక్ట్ చేస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రాన్ని ఎస్‌జే మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్ధన్ ఆచారి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

## రాష్ట్రపతి భవన్‌లో 'కన్నప్ప' ప్రత్యేక ప్రదర్శన

విష్ణు మంచు ప్రధాన పాత్రలో డా. ఎం. మోహన్ బాబు నిర్మించిన చారిత్రక ఇతిహాసం 'కన్నప్ప'ను ఇటీవల న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ప్రదర్శించారు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు హాజరయ్యారు. శివ భక్తుడైన భక్త కన్నప్ప చరిత్రను మరోసారి చూసి వారంతా మురిసిపోయారు.

ఈ చిత్రానికి ప్రముఖుల నుండి అద్భుతమైన సానుకూల స్పందన వచ్చింది. 'కన్నప్ప' చిత్రంలోని భావోద్వేగాలు, విజువల్స్, ఆధ్యాత్మిక భావనల్ని ప్రశంసించారు. 'కన్నప్ప'లోని చివరి 40 నిమిషాలు అద్భుతంగా ఉండటంతో పాటుగా ఇది ప్రేక్షకులపై శాశ్వత ముద్ర వేస్తున్న సంగతి తెలిసిందే. విష్ణు మంచు నటన అందరికీ గుర్తుండి పోతుంది. అతని నటన, స్క్రీన్ ప్రజెన్స్ మీద దేశ వ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. ఈ చిత్రాన్ని చూసిన ప్రతి ఒక్కరూ విష్ణు నటన గురించి ప్రశంసలు కురిపించారు. ప్రేక్షకులు, విమర్శకులు, తోటీ ఆర్టిస్టులు, సినీ ప్రముఖులు ఇలా అందరూ విష్ణు గురించి మాట్లాడుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రపతి భవన్‌లో ఈ ప్రత్యేక ప్రదర్శన తెలుగు సినిమాకు గర్వకారణమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రత్యేక ప్రదర్శనతో వారసత్వం, భక్తి, సినిమాటిక్ ఎక్సలెన్స్‌ను మిళితం చేసిన ఈ చిత్రానికి జాతీయ గుర్తింపు లభించినట్టు అయింది.









PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-